అతి త్వరలో
రచయిత ఎవరో ఊహించండి!
మీకోసం ప్రత్యేక సీరియల్
ఆంధ్రపత్రిక లో
భారత మహాకావ్యం

ఆంధ్ర పత్రిక

వ్యవస్థాపకులు : దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు

ANDHRA PATRIKA — Simultaneously Published From VIJAYAWADA & HYDERABAD — Regd. H/VJ No. 49

వినోదానికి కథలు, సీరియల్స్
విజ్ఞానానికి వివిధ శీర్షికలతో
రంగుల బొమ్మలతో పిల్లలను, పెద్దలను
రంజింప చేసే
తెలుగు కామిక్స్ మాస పత్రిక
నవచిత్రకథ

సంపుటం : 77, సంచిక : 106 ఉదయం *** విజయవాడ మంగళవారం 17-7-90 పుటలు : 8, వెల : రు. 1.30పైసలు

వి.పి. రాజీనామాబూటకం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 16 : ప్రధాని శ్రీ వి. పి. సింగ్ రాజీనామా చేయదల్చుకుంటే, తన రాజీనామా లేఖను నేరుగా రాష్ట్రపతికే పంపక జనతాదల్ అధ్యక్షుడికి ఎందుకు పంపినట్లని మాజీ ప్రధాని శ్రీ రాజీవ్ గాంధి ప్రశ్నించారు.

రాష్ట్రంలో తుఫాను దెబ్బతిన్న ప్రాంతాల్లో మూడు రోజుల పర్యటన కుగాను సోమవారం ఇక్కడకు వచ్చిన శ్రీ రాజీవ్ విమానాశ్రయంలో విలేఖరులతో మాట్లాడుతూ ఈవిధంగా పేర్కొన్నారు.

నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వంలో ఏర్పడిన సంక్షోభం గురించి విలేఖరులు ప్రస్తావించగా, "ఆ విషయాలు మాకెందుకు వారే చూసుకుంటారు. జనతాదల్, నేషనల్ ఫ్రంట్ భాగస్వామ్య పక్షాలకు సంబంధించిన విషయం" అని శ్రీ గాంధి వ్యాఖ్యానించారు. ఫ్రంట్ ప్రభుత్వం విషయంలో తమ పార్టీ విధానాలను పార్లమెంటులోనే చెప్పామని ఆయన అన్నారు. జాతీయ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వానికి తమ సహకారం, మద్దతు తెలిపామని. చెప్పారు. జనతాదల్ నాయకులు శ్రీ అరుణ్ నెహ్రూ తదితరులు మిమ్మల్ని కలిసినట్లు వార్తలు వచ్చాయని అనగా, అది నిజంకాదని శ్రీ రాజీవ్ ఖండించారు. ఫ్రంట్ ప్రభుత్వం పడిపోతుందా అన్న ప్రశ్నకు ఆయన జవాబిస్తూ 540 స్థానాలున్న లోక్ సభలో జనతాదల్‌కు 140 సీట్లున్నాయని చెప్పారు. దేశ సుస్థిరతకు బి.జె.పి.తో సహా తాముకూడా ఫ్రంట్ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చామని అన్నారు. కేంద్రంలో మీ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందా అన్న ప్రశ్నను ఊహాజనితమైనదంటూ ఆయన కొట్టివేశారు. సమస్యల ప్రాతిపదికగా రాజకీయాలకు ప్రాధాన్యత ఇస్తారా లేక విలువల రాజకీయాలు ముఖ్యమని భావిస్తారా అని అడగ్గా, మాత్రాల ప్రాతిపదికగాగల రాజకీయాలకని ఆయన సమాధానమిచ్చారు.

కాశ్మీర్‌లో వెలకొన్న పరిస్థితుల గురించి మాట్లాడుతూ, అక్కడి పరిస్థితి ప్రమాదకరంగా తయారయిందని శ్రీ రాజీవ్ అన్నారు. ఈ సమస్యకు కేంద్రం పరిష్కారం కనుగొనాలని, పరిస్థితి తీవ్రమయితే రాష్ట్రపతి పాలన విధించాలని ఆయన సూచించారు. కాశ్మీర్ గవర్నర్‌గా శ్రీ జగ్‌మోహన్ వున్నపుడు అక్కడి పరిస్థితి విషమించిందని, ఆ తర్వాత వచ్చిన గవర్నర్ అధ్వాన్నం చేశారని శ్రీ గాంధి విమర్శించారు. శ్రీలంక సమస్య గురించి ప్రస్తావించగా, అక్కడి పరిస్థితులపై వ్యాఖ్యానించడానికి శ్రీ రాజీవ్ గాంధి నిరాకరించారు. "ఇది వారి ఆంతరంగిక వ్యవహారం. వారినే పరిష్కరించుకోనివ్వండి. పరిస్థితి ఇంకా అస్తిరంగా ఉంది" అని ఆయన అన్నారు. ఈ విషయంపై కాంగ్రెస్ (ఐ) వైఖరి సున్నితమని, నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వాన్ని తాము కూలదోయబోమని ఆయన పేర్కొన్నారు.

లోక్‌సభలో కాంగ్రెస్(ఐ),బి.జె.పి., వామపక్షాలకు మంచి బలం ఉందని, అయితే ప్రభుత్వాన్ని కూలద్రోయాలన్న అభిప్రాయం వాటికి లేదని ఆయన చెప్పారు.

ప్రధాని శ్రీ వి. పి. సింగ్ రాజీనామా ఉదంతాన్ని ఆయన విమర్శిస్తూ "ఆయనే కనుక రాజీనామా చేయాలని గట్టిగా అనుకొనివుంటే రాజీనామా లేఖను రాష్ట్రపతికి పంపిఉండాల్సిందని, పార్టీ అధ్యక్షునికి కాదని" అన్నారు.

వచ్చేమార్చిలో కాంగ్రెస్(ఐ) అధ్యక్షుని ఎన్నిక

మార్చి మధ్య కాలానికి కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుని ఎన్నిక జరుగుతుందని శ్రీ రాజీవ్ ప్రకటించారు. జూలై 5 నుంచి వచ్చే మార్చి వరకు కాంగ్రెస్ (ఐ) సభ్యత్వాలు చేర్చించే కార్యక్రమం అమలు జరుగుతుందని ఆయన అన్నారు. ఏది ఏమైనా తాను వచ్చే మార్చిలో కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుని ఎన్నిక నిర్వహించగలనని ఆయన చెప్పారు.

ధరల పెరుగుదల, ఆర్థిక కార్యకలాపాలు, వాణిజ్యం, లౌకికత్వం, విదేశాంగ విధానం, కేంద్రం నుంచి రాష్ట్రాలకు అధికార వికేంద్రీకరణ వంటి ప్రధాన సమస్యలపై చర్చలు జరపవలసిందిగా బ్లాకు స్థాయినుంచి ఎ.ఐ.సి.సి. స్థాయి వరకు

(మిగతా 8వ పేజీలో)

ఫ్రంట్ వ్యవహారం వారి అంతరంగికం

హైదరాబాద్, జూలై 16 : కేంద్రంలో అధికారంలో వున్న నేషనల్ ఫ్రంట్‌లో ప్రస్తుత పరిణామాలన్నీ ఇతరులెవరూ జోక్యం చేసుకోగూడదని ఆయన అన్నారు.

చౌతాలానే మళ్ళీ ఎన్నుకుంటాం

న్యూఢిల్లీ, జూలై 16 : హర్యానా జనతాదల్ శాసనసభ్యులు సోమవారం పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్.ఆర్. బొమ్మయ్‌ను కలుసుకుని తమ నాయకుడుగా శ్రీ చౌతాలాను తిరిగి ఎన్నుకోవడానికి సిద్ధమేనని తెలిపారు. శ్రీ బొమ్మయ్ సమక్షంలో కాని, లేదా ఆయనకు వచ్చిన వ్యక్తి సమక్షంలో శ్రీ చౌతాలాను ఎన్నుకుంటామని చెప్పారు. మొత్తం 49 మంది లెజిస్లేటర్లు ఈ మేరకు దళ్ అధ్యక్షుడికి ఒక మెమొరాండం సమర్పించారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా శ్రీ చౌతాలాను తిరిగి ఎన్నుకోవడం చట్టబద్ధమేనని, రాజ్యాంగపరంగా చెల్లుతుందని వారు పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి శ్రీ బన్వారీదాస్ గుప్తా రాజీనామా చేయడంతో తమ ప్రజాస్వామ్యబద్ధమైన హక్కు నుపయోగించుకుని శ్రీ చౌతాలాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని ఎమ్మెల్యేలు తెలిపారు. తమ ప్రజాస్వామిక హక్కులనుపయోగించుకోవడానికి దళ్ నాయకత్వం అనుమతించి హర్యానా ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలని వారు తమ మెమొరాండంలో కోరారు. పరిస్థితి విషమించినట్లయితే తాము బాధ్యులముకావని అందుకు నాయకులే బాధ్యులని వారు హెచ్చరించారు.

హర్యానా ప్రజలవల్ల, అప్పటి తమ ముఖ్యమంత్రి శ్రీ దేవీలాల్ కృషి వల్ల నేషనల్ ఫ్రంట్ అధికారంలోకి రాగలిగిందని వారు చెప్పుకున్నారు. శ్రీ దేవీలాల్ రాష్ట్రంలో యంత్రాంగానికి కొత్త

(మిగతా 2వ పేజీలో)

'దేవి' మంకుపట్టుతో వీడనిచిక్కుముడి

న్యూఢిల్లీ, జూలై 16 : హర్యానా ముఖ్యమంత్రి పదవి నుండి శ్రీ ఓమ్‌ప్రకాష్‌చౌతాలా దిగిపోవాలన్న డిమాండ్‌పై జనతాదల్‌లో ఏర్పడిన ప్రతిష్టంభన ఇంకా కొనసాగుతూనే వుంది. శ్రీ చౌతాలాను పదవీభ్రష్టుని చేసే చర్యను ఉపప్రధాని శ్రీ దేవీలాల్ వ్యతిరేకిస్తున్నారు. ఈ విషయంలో తన వైఖరిని మార్చుకొనడానికి ఆయన నిరాకరిస్తున్నారు.



జనతాదల్ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఆర్. బొమ్మై పలువురు సీనియర్ నాయకులు నేడు శ్రీ దేవీలాల్‌ను ఆయన నివాసంలో కలుసుకొని చర్చలు జరిపారు. పార్టీ శ్రేయస్సును, జాతీయ ఫ్రంటు ప్రభుత్వం మనుగడను దృష్టిలో వుంచుకొని శ్రీ చౌతాలా రాజీనామా చేసే విధంగా శ్రీ దేవీలాల్ నచ్చజెప్పాలని వారు విజ్ఞప్తి చేశారు. శ్రీ దేవీలాల్‌తో వారు రెండు గంటలకు పైగా చర్చించారు.

సమావేశానంతరం శ్రీ దేవీలాల్ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, బలిపెట్టడానికి మా మెడలు బొమ్మైకి అప్పగించామని, ఇక నిర్ణయం తీసుకోవలసింది ఆయనేనని చెప్పారు.

జనతాదల్ సీనియర్ నాయకులతో జరిగిన చర్చల సరళిని, చర్చల ఫలితాన్ని వివరించడానికి శ్రీ దేవీలాల్ నిరాకరించారు. శ్రీ చౌతాలా హర్యానా ముఖ్యమంత్రిగా తిరిగి గద్దెనెక్కడంపై పార్టీలో ఏర్పడిన సంక్షోభాన్ని పరిష్కరించడానికి ఈరోజు మధ్యాహ్నం సీనియర్ పార్టీ నాయకులు కర్నాటక భవన్‌లో తిరిగి సమావేశమవుతున్నారని శ్రీ బొమ్మై తెలిపారు.

పార్టీ అధ్యక్షుడు శ్రీ బొమ్మై, శ్రీ చంద్రశేఖర్, పరిశ్రమల శాఖమంత్రి శ్రీ అజిత్‌సింగ్, రైల్వేశాఖ ఉప మంత్రి శ్రీ అజయ్‌సింగ్, ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ బిజూపట్నాయక్, గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ చిమన్‌భాయ్‌పటేల్, అస్సాం ముఖ్యమంత్రి శ్రీ ప్రఫుల్ల కుమార్ మహంతా ఈరోజు ఉదయం ఉపప్రధాని శ్రీ దేవీలాల్‌ను కలుసుకున్నారు. శ్రీ దేవీలాల్ తన వైఖరిని మార్చుకొనడానికి ఏ మాత్రం సుముఖంగాలేరని పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది. శ్రీ చౌతాలా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైనందున ఎట్టి పరిస్థితులలోనూ ఆయనను రాజీనామా చేయాలని కోరరాదని శ్రీ దేవీలాల్ స్పష్టం చేసినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

ప్రస్తుతం పార్టీలో ఏర్పడిన ప్రతిష్టంభనను తొలగించడానికి అనుసరించదగిన మార్గాల గురించి సీనియర్ నాయకులు ఉపప్రధాన మంత్రితో చర్చించినట్లు తెలిసింది.

ఇదిలా వుండగా రాజధానిలోనే మకాంవేసి వున్న హర్యానా లెజిస్లేచర్ పార్టీ సభ్యులు తమలో తాము చర్చించుకుంటున్నారు. శ్రీ చౌతాలాను తాము ప్రజాస్వామ్య బద్ధంగానే ఎన్నుకున్నామని అధిష్టానవర్గానికి నచ్చజెప్పాలని వారు అరాటపడుతున్నారు.

చౌతాలా సమస్యను పరిష్కరించడానికి ప్రధాని శ్రీ విశ్వనాథప్రతాప్ సింగ్ వేటి వరకే గడువు యిచ్చారు.

చౌతాలా సమస్య పరిష్కారం : బొమ్మయ్

న్యూఢిల్లీ, జూలై 16 : హర్యానా ముఖ్యమంత్రిగా శ్రీ ఓంప్రకాష్ చౌతాలా తిరిగి అధికారం చేపట్టేవ సేవధ్యంలో జనతాదల్ పార్టీలో వెలకొన్న వంక్షోభానికి పరిష్కారం కనుగొనడంలో తాను చేరువలో ఉన్నట్లు ఆ పార్టీ అధ్యక్షుడు బొమ్మయ్ సోమవారం మధ్యాహ్నం విలేఖరులకు తెలియజేసారు.

పరిష్కారం ఏమిటని ప్రశ్నించగా శ్రీ బొమ్మయ్ సూటిగా సమాధానం చెప్పకుండా పార్టీ రాజకీయ వ్యవహారాల సంఘం సమావేశం అనంతరం పరిష్కారం ఏమిటో తెలియగలదని పేర్కొన్నారు. తాను తీసుకున్న నిర్ణయానికి బద్ధులుగా ఉండగలమని ఉపప్రధాని శ్రీ దేవీలాల్ హర్యానా ముఖ్యమంత్రి శ్రీ చౌతాలా తమకు హామీ ఇచ్చారని శ్రీ బొమ్మయ్ చెప్పారు.

రాజీకుదర్చడం తన ఉద్దేశ్యం కాదని ప్రజలు, పార్టీల అభిప్రాయాలకు అనుగుణంగా ఉండేరీతిలో పరిష్కారం కనుగొనాలని తాను భావిస్తున్నానని ఆయన అన్నారు. "ప్రజలు ఏమికోరుతున్నారో వారి అభిప్రాయాలు ఏమిటో నాకు తెలుసు" అని శ్రీ బొమ్మయ్ వ్యాఖ్యానించారు.

పార్టీలో వరిణామాలను గురించి అధ్యయనం చేసేందుకు తాను అవసరమైతే జనతాదల్ పార్లమెంటరీ పార్టీ సమావేశాన్ని ఏర్పాటు చేయగలనని ఆయన అన్నారు. ఇటువంటి సమావేశం ఏర్పాటు చేయవలసిందిగా తమను మమూరు 40 మంది పార్లమెంటు సభ్యులు కోరారని ఆయన తెలిపారు.

ప్రధాని శ్రీ వి.పి.సింగ్ రాజీనామాకు దారితీసిన సమస్యలకు పరిష్కారాన్ని కనుగొనే బాధ్యతమ పార్టీ తనకు అప్పగించిందని శ్రీ బొమ్మయ్ చెప్పారు. "ఈ దిశగా గత రెండు రోజులుగా నేను తీవ్రమైన ప్రయత్నాలు చేస్తున్నాను. పరిష్కారానికి చేరువలో ఉన్నట్లుగా నేను భావిస్తున్నాను" అని శ్రీ బొమ్మయ్ అన్నారు.

గత రెండు రోజులుగా తాను జనతాదల్ మిత్రపక్షాలకు చెందిన అనేక మంది సీనియర్ నాయకులను కలుసుకున్నట్లు ఆయన చెపుతూ పార్టీ వాడులకు, మిత్రపక్షాల వారికి ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని రాజకీయ వ్యవహారాల సంఘం సమావేశంలో కనుగొనగలమని తాను ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు.

తాను సోమవారం ప్రధాని శ్రీ వి.పి. సింగ్, ఉపప్రధాని శ్రీ దేవీలాల్, శ్రీ చంద్రశేఖర్, శ్రీ బిజూ పట్నాయక్, శ్రీ అజిత్‌సింగ్, శ్రీ జార్జిఫెర్నాండేజ్, శ్రీ చిమన్‌భాయ్ పటేల్ మొదలైన సీనియర్ నాయకులను కలుసుకున్నట్లు శ్రీ బొమ్మయ్ చెప్పారు. పరిష్కారం కనుగొనడంలో తాను సాధించిన పురోగతిని ప్రధానికి వివరించినట్లు ఆయన చెప్పారు.

"బంతి ప్రస్తుతం శ్రీ బొమ్మయ్ కోర్టులోనే ఉంది" అని శ్రీ దేవీలాల్ చేసినట్లుగా చెప్పబడుతున్న వ్యాఖ్యానాలను శ్రీ బొమ్మయ్ దృష్టికి తీసుకురాగా "బంతి పార్టీ కోర్టులో వుంది" అని వ్యాఖ్యానించారు.

రాజీనామా చేసిన మంత్రుల పరిస్థితి గురించి విలేఖరులు ప్రశ్నించగా ఈ విషయం గురించి నిర్ణయం తీసుకోవలసింది ప్రధాని మాత్రమేనని శ్రీ బొమ్మయ్ బదులిచ్చారు.

పరిష్కారం కనుగొనేందుకు ప్రధాని తనకెటువంటి గడువు సూచించలేదని, వీలైనంత త్వరలో పరిష్కారం కనుగొనవలసిందిగా మాత్రమే తనకు సూచించారని ఆయన చెప్పారు.

లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 16 : రాష్ట్రంలో డిగ్రీ కళాశాలల్లో వున్న ప్రిన్సిపాల్స్, లెక్చరర్ పోస్టులను భర్తీ చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, యిమామకాల్లో జాప్యంవల్ల వున్నత విద్యారంగంలో ప్రమాణాలు దెబ్బతింటాయని, వెంటనే లెక్చరర్లం ఎంపిక విషయంలో ప్రభుత్వం శ్రద్ధవహించి ఖాళీలను భర్తీచేసే దిశగా తక్షణమే చర్యలు తీసుకోవాలని ఈ నెల 15వ తేదీన హైదరాబాద్‌లో సమావేశమైన ప్రభుత్వ కళాశాలల ఉపాధ్యాయుల సంఘం కార్యవర్గ సమావేశం డిమాండు చేసింది.

ఈ మేరకు ఉపాధ్యాయ సంఘం ఒక పత్రికా ప్రకటనను విడుదల చేసింది.

కాలేజి సర్వీసు కమీషన్ సమర్థవంతంగా పనిచేయడానికి మరింత పరిపుష్టం చేయాలని, సర్వీసు కమీషన్‌ను రద్దు చేయాలని ప్రభుత్వం యత్నిస్తే, ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళన చేస్తామని ఉపాధ్యాయ సంఘం హెచ్చరించింది.

ప్రభుత్వం తాము సూచించిన కెరీర్ అడ్వాన్స్‌మెంట్ పథకాన్ని ఆమోదించడంపట్ల సంఘం హర్షం వ్యక్తం చేసింది.

చెన్నారెడ్డి నాయకత్వం మారదు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 16 : రాష్ట్ర ముఖ్యమంత్రి పదవి నుంచి డాక్టర్ ఎం. చెన్నారెడ్డిని తొలగించే ప్రశ్నే లేదని కాంగ్రెస్ (ఐ) అధ్యక్షులు శ్రీ రాజీవ్‌గాంధీ నేడిక్కడ స్పష్టం చేశారు.

తుఫాను పీడిత ప్రాంతాల్లో పర్యటన నిమిత్తం న్యూఢిల్లీ నుండి వచ్చిన శ్రీ రాజీవ్‌గాంధీ ఇక్కడ విమానాశ్రయంలో విలేఖరుల ప్రశ్నకు సమాధానమిస్తూ పైవిషయం స్పష్టం చేశారు.

రాష్ట్రంలో అసమ్మతి వాదుల కార్యకలాపాలను గురించి వ్యాఖ్యానించవలసిందిగా విలేఖరులు కోరగా, డాక్టర్ చెన్నారెడ్డిని ముఖ్యమంత్రి పదవినుంచి తప్పించే ప్రశ్నే లేదు. ఇది సుస్పష్టం అని శ్రీ రాజీవ్ పేర్కొన్నారు.

"ఏ ప్రజాస్వామ్య వ్యవస్థలో అయినా కొంత అసమ్మతి ఉండటంలో తప్పులేదు. అయితే అసమ్మతి పొద్దులు దాటితే అధిష్టానవర్గం చర్య తీసుకుంటుంది. రాష్ట్రంలో అసమ్మతిని అధిష్టానవర్గం ఎన్నడూ ప్రోత్సహించలేదు, ఆశీర్వదించలేదు" అని ఆయన అన్నారు.

కాంగ్రెస్ (ఐ) పార్టీలో అసమ్మతివాదులు తమ కార్యకలాపాల వ్యవహారంలో పొద్దుమీరుతున్నారనే విషయాలను పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ హెచ్. కె. ఎల్. భగత్‌కు చెప్పండి, ఆయన చూస్తారు. ఆ తర్వాత అటువంటి కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చర్య తీసుకుంటాం అని శ్రీ రాజీవ్‌గాంధీ అసమ్మతివాదుల విషయంపై విలేఖరులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా తెలిపారు.

కాంగ్రెస్ పార్టీలో అసమ్మతివాదులకు పార్టీ అధిష్టాన వర్గం మద్దతు ఇస్తుందా అని విలేఖరులు అడిగిన ప్రశ్నకు అటువంటి ప్రశ్నే లేదని, అలా అనుకోవటం పూర్తిగా పొరపాటు అని ఆయన సమాధానంగా తెలిపారు.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుని నియామకం విషయాన్ని ముఖ్యమంత్రి డాక్టర్

రాజీవ్ స్పష్టీకరణ

చెన్నారెడ్డి న్యూయార్క్ నుండి వచ్చిన తర్వాతనే ఖరారు చేయటం జరుగుతుందని ఒక ప్రశ్నకు సమాధానంగా శ్రీ రాజీవ్‌గాంధీ తెలిపారు.

న్యూఢిల్లీలో జరుగనున్న అఖిలభారత కాంగ్రెస్ కమిటీ సమావేశాలకు ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి హాజరవుతున్నారు కనుక ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుని నియామకం విషయాన్ని చర్చిస్తామని ఆయన అన్నారు.

ఢిల్లీలో జరుగనున్న ఎ.ఐ.సి.సి. సమావేశాలలో ఏమి చర్చించనున్నారని అడిగిన ప్రశ్నకు జూలై 25 వ తేదీ నుంచి వచ్చే సంవత్సరం మార్చి వరకు పార్టీ నభ్యత్వ కార్యక్రమాన్ని చేపట్టే విషయాన్ని చర్చిస్తామని చెప్పారు.

"విలువలు లేక సమస్య ప్రాతిపదిక" రాజకీయాలకన్నా, "మాత్రాలు, లక్ష్యం ప్రాతిపదిక"గా గల రాజకీయాలకు తాను ప్రాధాన్యం ఇస్తామని శ్రీ రాజీవ్ పేర్కొన్నారు. విలువలకు గట్టి నిర్వచనం లేదు. సమస్యలు తాత్కాలిక స్వరూపం కలవి. అందుచేత మాత్రాలు, సిద్ధంతాల ప్రాతిపదికగా గల రాజకీయాలకు ప్రాధాన్యత ఇస్తాను అని ఆయన వివరించారు.

కొందరు అసమ్మతివాదుల ఎర్గం నాయకులు కూడా శ్రీ రాజీవ్‌గాంధీని కలిశారు. పి.సి.సి. (ఐ) సంయుక్త కార్యదర్శి శ్రీ ఎం. శశిధర రెడ్డి, రెవిన్యూమంత్రి శ్రీ డి.కె.సమరసింహారెడ్డి, లాంజ్‌లో శ్రీ రాజీవ్‌గాంధి ప్రక్కనే కూర్చున్నందున అసమ్మతి వర్గానికి చెందిన వారు ఎక్కువగా ఎవరూ మాట్లాడలేదు.

విమానాశ్రయంవద్దగల షామియానాలో కూర్చున్న కాంగ్రెస్ (ఐ) పార్టీ నాయకులను పార్లమెంటు సభ్యులను, మంత్రులను, మర్యాదపూర్వకంగా శ్రీ రాజీవ్‌గాంధి పలకరించారు. అక్కడ నుండి మంత్రులు, ఎం.ఎల్.ఎ.లు విమానాశ్రయంలోగల లాంజ్‌వద్దకు తరలిరాగా పార్లమెంటు సభ్యులు శ్రీయుతులు వై.ఎస్. రాజశేఖరరెడ్డి, కె.ఎస్.రావు, టి. బాలగౌడ్, పిసి నాయుడు, ఎమ్.పి. శ్రీ కృష్ణ, శ్రీ రాజీవ్‌గాంధితో చర్చలు జరిపారు.

తావూతో చంద్రశేఖర్ భేటి

న్యూఢిల్లీ, జూలై 16: సీనియర్ జనతాదల్ నాయకుడు శ్రీ చంద్రశేఖర్, కేంద్ర పరిశ్రమలమంత్రి శ్రీ అజిత్‌సింగ్, గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ చిమన్‌భాయ్‌పటేల్ నేడు ఉపప్రధాని శ్రీ దేవీలాల్‌ను యిక్కడ కలుసుకొని, హర్యానా ముఖ్యమంత్రిగా శ్రీ చౌతాలా మళ్ళీ పీఠమెక్కిన దరిమిలా ఏర్పడిన ప్రస్తుత వంక్షోభానికి పరిష్కారం కనుగొనే అవకాశాలనుగురించి చర్చించారు.

ఇదిలావుండగా హర్యానాకు చెందిన జనతాదల్ ఎం.ఎల్.ఎ.లు నేడు శ్రీ దేవీలాల్ యింట సమావేశమౌతున్నారు.

వి. పి. కి పలువురు ఎం.పి.ల వినతి

న్యూఢిల్లీ, జూలై 16 : పలువురు పార్లమెంటు సభ్యులు సోమవారం ప్రధాని శ్రీ వి. పి. సింగ్‌ను కలుసుకుని పదవిలో కొనసాగవలసిందిగా కోరారు. చౌతాలా విషయంలో దృఢ వైఖరి అవలంబించవలసిందిగా కూడా వారు ఆయనకు విజ్ఞప్తి చేశారు. పలువురు ఎం.పి.లు ప్రవాహంలాగా వచ్చి శ్రీ సింగ్ నాయకత్వం పట్ల తమ విశ్వాసాన్ని ప్రకటించారు.

వారం-వర్జ్యం

మంగళవారం

శ్రీ ప్రమోదనామ సం. ఆషాఢమాసం బ. దశమి: రా. 10-32, భరణి: ప. 3-09, వర్జ్యం: రా. 2-09 మొదలు 3-37 వరకు

ఒక్కక్షణం

త్వరలోనే సంక్షోభం నివారణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 16 : నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వంలో ఏర్పడిన వంక్షోభం, 15 మంది మంత్రుల రాజీనామా ప్రహసనం రెండు మూడు రోజుల్లో పరిష్కారం కాగలదన్న భరోసాను నేషనల్ ఫ్రంట్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్.టి. రామారావు వ్యక్తం చేశారు.

సోమవారం ఉదయం కొత్తఢిల్లీ నుండి నగరానికి తిరిగి వచ్చిన శ్రీ ఎన్.టి.ఆర్. పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ పైవిధంగా భరోసాను వ్యక్తం చేశారు. మాజీ ప్రధాన మంత్రి శ్రీ రాజీవ్‌గాంధీ, మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి.ఆర్. ఒకే విమానంలో నగరానికి వచ్చారు. ఈ విషయాన్ని శ్రీ ఎన్.టి.ఆర్. వివరిస్తూ - "ఆయనే (రాజీవ్) నన్ను ముందుగా పలకరించారు. 'కైసేహై రామారావుజీ' అంటూ నేను నవ్వుతూ మా రాష్ట్ర

పర్యటనకు వచ్చిన మీకు నేను స్వాగతం చెపుతున్నాను. ఇప్పుడు నేను ముఖ్యమంత్రినీ కాను. మీరు ప్రధానమంత్రీ కారు. మనిద్దరం రాజకీయాలకు అతీతమైన వ్యక్తులం కదా అని చెప్పాను" అని పేర్కొన్నారు.

రాజీనామా నిర్ణయాన్ని శ్రీ వి.పి. సింగ్‌నే ఉపసంహరింపచేయాలన్నదే నేషనల్ ఫ్రంట్ సమావేశాలు ఎజెండా అనీ, ఆమేరకు తాము రూపొందించిన అజెండా పరిష్కారమైనందుకే తాను తిరిగొస్తున్నానని అన్నారు.

ప్రశ్న: ఈ సంక్షోభానికంతా మూలకారకుడైన శ్రీ చౌతాలా విషయం పరిష్కారం కాకుండానే వచ్చేసారే?

ఎన్.టి.ఆర్. : ఆ విషయాన్ని జనతాదల్ నాయకులు చూసుకుంటారు. ఆ పార్టీలో ఉన్న సమర్థులైన నాయకులు పరిష్కరిస్తారు. వారి చెప్పులలో నేను కాళ్ళు దూర్చడమెందుకు?

ప్రశ్న : హర్యానాలోని కొందరు జనతాదల్ నాయకులు ప్రాంతీయ పార్టీని నెలకొల్పుకుంటున్నారు. మీరేమంటారు?

ఎన్టీఆర్ : ఈ విషయంలో నేనేమీ వ్యాఖ్యానించను.

ప్రశ్న : శ్రీ వి.పి. సింగ్‌తో మీరేమి మాట్లాడారు?

ఎన్టీఆర్ : జమ్ము, కాశ్మీర్‌లోని పరిస్థితులు, పంజాబ్‌లో పరిస్థితులు, శ్రీలంకలో చెచ్చరిల్లిన హింసాకాండ విషయాలు, మన సరిహద్దుల్లో పొంచి ఉన్న శత్రువుల తీరుతెన్నులు వివరించారు. ఇలాంటి తరుణంలో ప్రధానమంత్రి పదవికి రాజీనామా చేయవద్దు అని ఆయనతో చెప్పాను. అందరూ కలిసి మిమ్మల్ని ప్రధానమంత్రిని చేశారు. మీరొక్కరే రాజీనామా చేయాలనే నిర్ణయం తీసుకోరాదని కూడా చెప్పాను. నా మాటలు విని సహాధ్యాయులైన శ్రీ వి.పి. సింగ్‌గారు రాజీనామా నిర్ణయాన్ని ఉపసంహరించుకున్నారు. మా అందరి ఏడేళ్ళ శ్రమ ఫలితం నేషనల్ ఫ్రంట్ అవిర్భావం. ప్రజలు కూడా దీనిని ఆమోదించారు. మీకు మద్దతునిచ్చిన ఉభయ కమ్యూనిస్టులు, బి.జె.పి. నాయకులతో కూడా మాట్లాడాలి. వారితో మాట్లాడ వలసిన నిర్ణయం తీసుకోరాదని ఆయనతో చెప్పాను.

సోమవారంనాడు విజయవాడ ఎం.ఆర్.ఓ. కార్యాలయంముందు వచ్చకార్డుల ఏరివేతకు నిరసనగా జనతాపార్టీ ఆధ్వర్యాన మహిళల ధర్నా.

మిలిటరీఇంజనీర్‌సర్వీసెస్

ఈ క్రింది తెల్పిన పనికి టెండర్లు జారీ చేయుటకై సరియైన తరగతిలోని అమోదిత కాంట్రాక్టర్ల నుండి దరఖాస్తులు 21-7-90 నాటికి గారిసన్ ఇంజనీర్, (నావల్ బేస్) గాంధీగ్రామ్ (పోస్టు), విశాఖపట్నం-5 చే కోరబడుచున్నవి.

(1) ఎన్.ఎస్.ఇ విశాఖపట్నం వద్దగల భవనం నం.P-32ను క్యాంటీనుగా మార్పులలో మార్పులు/చేర్పులు చేయుట.

అంచనాఖరీదు రూ.3.60 లక్షలు. ఇతర వివరాలకై 11-7-90 నాటి ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడండి.

davp 683(777)90

భారతప్రభుత్వం
రక్షణమంత్రిత్వశాఖ
నేవల్ సైన్స్ &
టెక్నాలాజికల్
లేబొరేటరీ
విశాఖపట్నం-530027

OPEN TENDER NO.NSTL/301/ST/90-91/CNT/OT/03

ఈ క్రింది వాటికై డిఎస్&డి మిలిటరీ మరియు ప్రభుత్వ సంస్థలతో సమోదుచేయించుకొన్న సంస్థల నుండి సీలువేసిన టెండర్లు భారత రాష్ట్రపతి తరపున డైరెక్టర్, ఎన్.ఎస్.టి.ఎల్. విశాఖపట్నం వారిచే కోరబడుచున్నవి.

"DESIGN,DEVELOMPENT FABRICATION AND SUPPLY OF CONTROL PROCESSOR AS PER SPECIFICATIONS TO BE SUPPLIED BY NSTL ALONG-WITH TENDER DOCUMENTS"

అవసక్తిగల టెండరుదార్లు పూర్తి వివరాలు కలిగిన టెండరు డాక్యుమెంట్లను రూ.50/- లకు డైరెక్టర్, ఎన్ఎస్టిఎల్ వారి పేర్న స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా మవారణేపేట బ్రాంచి, విశాఖపట్నంపైన తేదీవ డిమాండ్ డ్రాఫ్టు రూపంలోపంపి ఈ ప్రచురణ తేది నుండి 20 రోజులలోగా పొందవచ్చును.

davp 681(45)90

భారత ప్రభుత్వం
డిపార్ట్‌మెంట్ ఆఫ్ పోస్ట్స్
పోస్టుమాస్టర్ జనరల్‌వారి కార్యాలయం, ఏ.పి. సదర్న్‌రీజియన్, కర్నూలు-518005

ఆఫీసువసతి కావలెను

మెమోనం.RDK/BR/16-1కర్నూలు-518005 తేది:26-6-90

డైరెక్టర్ ఆఫ్ పోస్టల్ సర్వీసెస్,O/ంది పోస్ట్ మాస్టర్ జనరల్, ఏ.పి. సదర్నరీజియన్, కర్నూలు వారిచే 7000 చదరపు గజముల నుండి 7500 చదరపు అడుగులు వసతి గల్గివున్న యాజమాన్యం నుండి సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

విజంధనల వివరాలతోగల టెండరు ఫారములను రూ.0-25 పైసలు (తిరిగి ఇవ్వబడదు) నగదు రసీదు దాఖలుపర్చి, యీ కార్యాలయంనుండి పొందవచ్చును. టెండరుఫారములు 26-7-90 నాటికి మించకుండా ఏ పనిరోజునైనా పా.5 గంటల వరకు పొందవచ్చును. టెండర్లు 27-7-90 నాడు మ.3 గం.ల వరకు అందుకోబడి, అదే రోజుకు 3-30 గం.లకు తెరువబడును. నిర్ణయించిన తేదీ మరియు సమయం దాటి అందుకొన్న టెండర్లు తిరస్కరించబడును. ఏ కారణం తెలియజేయనవసరంలేకుండా ఏదైనా లేదా అన్ని టెండర్లు తిరస్కరించే అధికారం రిజర్వు చేసికోబడును.

davp 710(184)90

డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్లు

'జాతినిర్మాణానికై పటిష్టవంతమైన ప్రాథమికవసతులుకల్పించుచున్నది.

ఉస్మానియాయూనివర్సిటీ కాంపస్ హైదరాబాద్ వద్ద 8నం.లు టి IIమరియు టి IIIసిబ్బంది క్వార్టర్లు నిర్మించుటకొరకు సీల్డు ఐటం రేటు/ వర్సంటేజి రేటు టెండర్లు భారత రాష్ట్ర పతి తరపున ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, టెలికాం సివిల్ డివిజన్II,హైదరాబాదు వారిచే కోరబడుచున్నవి. సిఎండ్‌టి, సి.పి.డబ్ల్యు.డి., ఎం.యు.ఎస్., రైల్వేస్, స్థానిక రాష్ట్ర పి.డబ్ల్యు.డి. (బి అండ్ ఆర్) శాఖకు చెందిన మరియు స్థానిక రాష్ట్ర పి.డబ్ల్యు.డి. అనుబంధ శాఖలకు చెందిన అర్హతగల, భవన నిర్మాణ పనులకు గుర్తించబడిన జాబితాలోని కంట్రాక్టర్లు టెండర్లు దాఖలు చేసికొన వచ్చును. కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వ సంస్థలకు చెందిన కంట్రాక్టర్లు కూడా అన్వయించుసాధరణ షరతులు, నిబంధనలకు లోబడి టెండరు పెట్టుటకు అర్హులే.

2) సి.అండ్‌టి., సి.పి.డబ్ల్యుడి.లో పనిచేయు పై పనికి టెండరు పెట్టుటకు పుత్పాపాంగల యితర టెండరుదార్లు కేంద్ర ప్రభుత్వ/ రాష్ట్ర ప్రభుత్వ/ప్రభుత్వ యాజమాన్య సంస్థలలో గత 5 సంవత్సరాలలో ఒక్కొక్కటిరు. 10 (పది)లక్షలు అంతకు మించి విలువ కలిగిన మూడు భవన నిర్మాణ పనులను సంతృప్తికరంగా నిర్వహించి వుండవలెను. మరియు గడచిన 3 సంవత్సరాలలో రు. 50 (యాభై) లక్షల టర్నోవరుకు తగ్గకుండా పనులు నిర్వహించి వుండవలెను.

3) టెండరు ఫారములకు ధరఖాస్తు చేయునపుడు కంట్రాక్టర్లు ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికేట్ మరియు కోరిన ప్రమాణంలో తాము పూర్తి చేసిన పనుల జాబితా ప్రస్తుతం నిర్వహిస్తున్న పనుల వివరములతో పాటు ఆయా శాఖలకు చెందిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇన్-చార్జ్ హోదాకు తగ్గని అధికారుల నుంచి పనులనంతృప్తికరంగా నిర్వహించినట్లు ధృవపరుస్తూ యిచ్చిన సర్టిఫికేట్/యోగ్యతా పత్రాలకు ధృవీకరించిన కాపీలను జతపర్చవలెను.

4) టెండర్లను 6-8-90 సా. 3గంటల వరకు స్వీకరించబడును.

టెండరు అంచనా విలువ: రు.13,39,083/- ధరావత్తు డిపాజిట్టు మొత్తం:20,000/-పని పూర్తి చేయుటకు కాలపరిమితి:17(పదిహేడు)మాసాలు.

5) టెండర్లు అదేరోజు సా. 3.30 గంటలకు తెరువబడును. ధరావత్తును గుర్తింపుగల ఏదేని బ్యాంక్‌పై డిమాండ్ డ్రాఫ్టుద్వారా లేదా డిపాజిట్ కాల్ రసీదు ద్వారా అకౌంట్స్ ఆఫీసర్, టెలికామ్ సివిల్ డివిజన్,IIహైదరాబాదు వారి పేర్న తీసుకొని టెండరుతో జతపర్చవలెను. టెండరు కవరుపైన పనిపేరు టెండరుదారుపేరు వ్రాసిన విడికవరులో పంపవలెను. ధరావత్తు సొమ్ము కలిగిన కవరు విడిగా ఉండవలెను. మరియు దీనిని టెండరు కలిగిన కవరులో ఉంచరాదు. ధరావత్తు సొమ్ము మరియు టెండరును కలిగిన రెండు కవర్లకు టెండరు పెట్టెలో వ్రాయవలెను.

6) టెండరు ఫారములు, నిబంధనలు సెట్టు 1కి రు.156 (తిరిగి చెల్లించబడదు) చెల్లించి ధరఖాస్తుపెట్టుకొని అన్ని పనిదినములలో సా. 4గంటల వరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టెలికాం సివిల్ డివిజన్ II, హైదరాబాద్ వారి ఆఫీసు నుండి పొందవచ్చును. టెండరు ఫారములు తేది. 3.8.90 సా. 4 గంటల వరకు స్వీకరించబడును తేది 4.8.90 సా.4 గంటల వరకు టెండరు ఫారములు విక్రయించబడును. టెండరు ఫారం ఖరీదును వగదు రూపంలో గాని లేదా క్రాస్ చేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డర్/మని ఆర్డరు ద్వారా అకౌంట్సు ఆఫీసర్, టెలికాం సివిల్ డివిజన్IIహైదరాబాదు వారి పేర్న చెల్లించాలి.

7) పైన తెలిపిన విధంగా, నిర్ణీత ధరావత్తు సొమ్ము చెల్లించని కాంట్రాక్టర్లు టెండర్లు నిరాకరించబడును.

dap 711(426)90.

జ్యోతిబసు నేడే ఢిల్లీ రాక

న్యూఢిల్లీ, జూలై 16: ప్రధాని శ్రీ వి. పి. సింగ్, ఇతర ఫ్రంట్ నాయకులను కలిసి ప్రస్తుత రాజకీయపరిస్థితులపై చర్చించేందుకు పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ జ్యోతిబసు లండన్‌నుండి మంగళవారంనాడు యిక్కడికి వస్తున్నారు.

శ్రీ బసు ఒకసందేశంలో ఫ్రంట్‌లో ఏర్పడిన సంక్షోభంవల్ల విచారం వ్యక్తం చేశారు. తాను తిరిగివచ్చేంతవరకూ ఏవిధమైన తొందరపాటు చర్య తీసుకోవద్దని శ్రీ బసు ప్రధాని శ్రీ సింగ్‌ను కోరారు.

కాగా ప్రస్తుతం నెలకొన్న రాజకీయ పరిణామాలను సమీక్షించడానికి సి.పి.ఐ, సి.పి.ఐ.(ఎమ్), ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్, రెవెల్యూషనరీ సోషలిస్టుపార్టీలు సమావేశమవుతున్నాయి.

ఏజెంట్లు కావలెను

1991 బొమ్మల క్యాలెండర్లు, కీచెయిన్లు, స్టిక్కర్లకు ఆర్డర్లు సేకరించు ఏజెంట్లు కావలెను. హెచ్చు కమీషన్, బోనస్.
RAJ FINE ARTS
Post Box No. 312,
Sivakasi-626123.

నోటీసు

నా క్లయింటులైన శ్రీ చల్లా వెంకటేశ్వరశాస్త్రి మరియు చల్లా విశ్వనాథశాస్త్రి గుంటూరుజిల్లా కారెంపుడిలోగల తమ ఆస్తుల విషయంలో గతంలో శ్రీ చల్లాసుబ్రమణ్యం వివాహం:1-8-432 చిక్కడపల్లి, హైదరాబాద్‌నకు వెంబర్లు 384/90లోపు 30-4-90 మరియు 497/87 పత్రములద్వారా ఇచ్చివున్న జనరల్ పవర్ ఆఫ్ అటార్నిను ది. 2-7-90 నాడు ఎస్.ఆర్.ఓ, చిక్కడపల్లి వందలి రిజిష్టర్డ్ క్యాన్సిలేషన్ ద్వారా తొలగించివున్నారు.

సం/-
వేంపాటి బాలకోటేశ్వరరావు
అడ్వకేటు&నోటరీ
1-1-336/31, ఏవేకనగర్,
త్యాగరాయగానసభ ఎదుట,
చిక్కడపల్లి,హైదరాబాద్-500020

ఖమ్మం జిల్లాలో విష జ్వరం: 60మంది మృతి

బూర్గంపహాడ్, జూలై 16 [నవవార్త] : ఖమ్మం జిల్లా గిరిజన గ్రామాలలో వారంరోజులుగా ప్రారంభమైన చలి జ్వరాల వ్యాధి ఏజెన్సీ ప్రాంతాన్ని వణికిస్తోంది. ఇప్పటి వరకు అందిన సమాచార ప్రకారం 60 మంది గిరిజనులు మృతి చెందగా 4 వేల మంది అస్వస్థతకు గురయ్యారు.

బూర్గంపహాడ్, కుక్కునూరు, అశ్వారావుపేట, చేరలపాడు, ములకలపల్లి మండలాలలో ప్రారంభమైన ఈ వ్యాధి మూడు రోజుల క్రితం చింతలూరు, కూనవరం మండలాలకు వ్యాపించింది.

బూర్గంపాడ్ మండలంలోని శీతారామనగరం గ్రామంలో వెల్లంకి నారాయణమ్మ (48) అనే మహిళ నడిగూడెం గ్రామంలో ఒకరు మృతి చెందారు. మృతుల సంఖ్య రోజు రోజుకీ పెరుగుతున్నా జిల్లా యంత్రాంగం ఇంతవరకు కదలకపోవడంతో గిరిజనులు ఆందోళన చెందుతున్నారు. ఈ చలి జ్వరాలు వల్ల చేలరుపాడులో 30 మంది, కుక్కునూరు మండలంలో 9 మంది, అశ్వారావుపేట మండలంలో 10 మంది, కూనవరం, చింతూరు మండలాలలో ఒక్కొక్కరు చొప్పున మృతి చెందారు. కొన్ని మారుమూల ప్రాంతాల నుండి ఇప్పటి వరకు సమాచారం అందలేదని, మృతుల సంఖ్య ఇంకా ఎక్కువుగా ఉంటుందని ఈ ప్రాంతం వారు తెలిపారు.

గిరిజనుల ప్రాణాలను బలిగొంటున్న ఈ వ్యాధిని వైద్యులు ఇప్పటి వరకు గుర్తించలేకపోయారు. గత 15 రోజుల నుండి వ్యాధి తీవ్రరూపందాల్చినప్పటికి ఇంతవరకు వైద్య బృందాలను పంపలేదు. రవాణారి సౌకర్యం లేకపోవడం వల్ల మారుమూల గ్రామాల ప్రజలు ఇక్కడి వైద్య కేంద్రాలకు రాలేకపోతున్నారు. చేలరుపాడులో ఉన్న డాక్టర్‌కు కూడా వారం రోజుల క్రితం చలిజ్వరం రావడంతో ఆయన ఖమ్మం వెళ్ళిపోయారు.

వైద్యాధికారి వివరణ

ఈ వ్యాధి గురించి పినపాక మొబైల్ యూనిట్ వైద్యాధికారి డాక్టర్ శివశంకర్‌ను ప్రశ్నించగా ప్రజలు ఆరోగ్య విషయంలో అశ్రద్ధ వహించటం వాతావరణ కాలుష్యం వలన సంబంధిత అధికారులు వద్దకు వెళ్ళి వారికి సోకిన వ్యాధిని వివరించి వైద్య సదుపాయం పొందకపోవటం వలన ఈ విషపు జ్వరాలు వ్యాపిస్తున్నాయని ఆయన అన్నారు.

రాజీవ్ ఎన్టీఆర్ ముచ్చట్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 16 : మాజీ ప్రధాని శ్రీ రాజీవ్‌గాంధీ, మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు సోమవారం ఢిల్లీ నుండి ఒకే విమానంలో బేగంపేట విమానాశ్రయానికి వచ్చారు. విమానం నుంచి ఇద్దరు నాయకులు ఒకేసారి మెట్లమీదుగా దిగారు. మెట్లపై ఇద్దరూ చేతులు ఊపుతూ ఏదో మాట్లాడుకోవడం కనిపించింది.

"శ్రీ ఎన్. టి. ఆర్.తో మీరు కలిసి వచ్చారు కదా ఏమైనా మాట్లాడారా?" అని విలేఖరులు శ్రీ రాజీవ్‌గాంధీని ప్రశ్నించగా "ఇష్టాగోష్టిగా, ఆనందంగా ముచ్చటించుకున్నాం అంతే" అని శ్రీ రాజీవ్ చిరునవ్వుతో అన్నారు.

షామియానాలో త్రొక్కిసలాట

విమానాశ్రయంలోగల షామియానావద్దకు శ్రీ రాజీవ్‌గాంధీ రాగానే యువజన కాంగ్రెస్ (ఐ) కార్యకర్తలు, ఎన్. ఎన్. యు. ఐ. కార్యకర్తలు మూకుమ్మడిగా "రాజీవ్ జిందాబాద్" అంటూ నినాదాలు చేస్తూ త్రోసుకురాగా త్రొక్కిసలాట జరిగింది. శ్రీ రాజీవ్‌గాంధీపై వారంతా పడిపోవడంతో ఒక దశలో శ్రీ రాజీవ్‌గాంధీ వారిని పక్కకు నెట్టివేసారు. రాజీవ్ సెక్యూరిటీ విభాగం, పోలీసులు వారిని బయటకు నెట్టి శ్రీ రాజీవ్ ముందుకు వెళ్లడానికి మార్గం ఏర్పరచారు.

రాజీవ్‌కు అఖండ స్వాగతం

ఢిల్లీనుండి నగరానికి వచ్చిన శ్రీ రాజీవ్‌గాంధీకి బేగంపేట విమానాశ్రయంలో ఘనస్వాగతం లభించింది. ఢిల్లీ నుండి రెగ్యులర్ విమానంలో విమానాశ్రయంలో దిగిన శ్రీ రాజీవ్‌కు అర్థిక మంత్రి శ్రీ కె. రోశయ్య, రెవిన్యూశాఖమంత్రి శ్రీ డి. కె. సమరసింహారెడ్డి, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు శ్రీ కోట వున్నయ్య ప్రభృతులు స్వాగతం పలికారు. శ్రీ రాజీవ్ తెంట పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పొచ్. కె. ఎల్. భగత్ కూడా వచ్చారు.

విమానం దిగగానే శ్రీ రాజీవ్‌గాంధీ షామియానా వద్దకు వచ్చి అక్కడ ఉన్న రాష్ట్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నాయకులు, మాజీ మంత్రులతో ముకుళిత హస్తాలతో నమస్కారం చేస్తూ కరచాలనం చేసారు. అనంతరం విమానాశ్రయంలోగల లాంజ్‌లోకి వెళ్ళి పత్రికా విలేఖరులతో ఇష్టాగోష్టిగా మాట్లాడిన అనంతరం కాంగ్రెస్ (ఐ) నాయకులతో చర్చలు జరిపారు.

రాజీవ్ విశాఖకు ప్రయాణం

ఉదయం 8-55గంటలకు బేగంపేట విమానాశ్రయానికి వచ్చిన శ్రీ రాజీవ్‌గాంధీ 10- 20 గంటలకు తుఫాను ప్రాంతాలలో పర్యటించడానికి విమానంలో విశాఖపట్నంకు బయలుదేరి వెళ్ళారు. ఆయన తెంట అర్థిక మంత్రి శ్రీ రోశయ్య, సహకారశాఖా మంత్రి శ్రీ. జె. పి. దివాకరరెడ్డి ప్రభృతులు వెళ్ళారు.



నాటకంలో అంతర్నాటకం విన్నాము. కాని కాయలో మరోకాయ వినటం ఎరుగం. కాని బందరు గొడుగుపేట వేణుగోపాలస్వామి ఆలయంలో ఒక భక్తుడు తెచ్చిన కొబ్బరికాయను కొట్టగా అందులో మరో కొబ్బరికాయ వుండటంతో ఈలాంటి వింత ఎరుగనని ఆలయ పూజారి శ్రీ హనుమంతాచారి అన్నారు.

OIL & NATURAL GAS COMMISSION
Work together to do better

Krishna-Godavari Project,
RAJAHMUNDRY
No. CE/184/Advt/90-91, dt. 16-7-1990

టెండరు నోటీసు

ఈ దిగువ తెలిపిన పనులు నిర్వహించుటకు రిజిష్టర్డు/అనుభవంగల కంట్రాక్టర్ల నుండి పి.డబ్ల్యు.డి. "8" ఫారములో సీల్డు ఐటం రేటు టెండర్లు కోరబడుచున్నవి.

	పని పేరు	కాల పరిమితి (నెలలో)	టెండరు జారీచేయు తేది	టెండరు స్వీకరించు ఆఖరు తేది	టెండరు తెరచు తేది
ఎ.	అంచనా విలువ		సా.4 గం.ల వరకు	సా.3 గం.కు	సా.3.30 గం.కు
బి.	ధరావతు సొమ్ము				
సి.	సెక్యూరిటీ డిపాజిట్				
డి.	టెండరు ఫీజు				
1	2	3	4	5	6
1.	మరసానియానంవద్ద ఇ.ఐ.ఎల్. పర్సనల్‌కు ఆఫీసు నిర్మాణము	4 మాసములు	17.7.90 నుండి 23.7.90 వరకు	25.7.90	25.7.90

ఎ) రు. 691691/-
బి) రు. 17292/-
సి) రు. 42085/-
డి) రు. 100/-

టెండరు డాక్యుమెంట్లు, కంట్రాక్టు నిబంధనలను చీఫ్ ఇంజనీరు (సివిల్) ఓ.ఎన్.జి.సి., రాజమండ్రి-533103 వారి ఆఫీసు నుండి పై తెలిపిన టెండరు ఫీజును పైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్, ఓ.ఎన్.జి.సి., రాజమండ్రి వారి పేర్న క్రాస్ చేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డరు లేదా జాతీయ బ్యాంక్‌పై క్రాస్ చేసిన డిమాండ్ డ్రాఫ్టు ద్వారా జమచేసి పొందవచ్చును. ఏ కారణం చూపకుండా ఏ టెండరునైనా లేదా అన్ని టెండర్లను నిరాకరించే హక్కు రిజర్వు చేసుకోబడినది. అనర్హిగల కంట్రాక్టర్లు తమ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, ఇన్‌కంటాక్స్ క్లియరెన్స్ సర్టిఫికేట్, జాతీయ బ్యాంకు నుండి సాల్వెన్సీ సర్టిఫికేట్‌ను మరియు అనుభవం సర్టిఫికేట్‌ను టెండరు పేపర్లకోసం పంపే దరఖాస్తుతో జతపర్చాలి. పోస్టులో టెండరు పేపర్లు పంపబడవు.

రు. 116లకు మార్కుల జాబితా!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, జూలై 16 : గుంటూరు ఎ.సి. కళాశాలవారు యూనివర్సిటీకి చెల్లించాల్సిన ఫీజులు వగైరా చెల్లించకపోయినప్పటికీ ఆ విద్యార్థుల ఫలితాలు ప్రకటించాలని నాగార్జున యూనివర్శిటీ నిర్ణయించింది.

అయితే విద్యార్థులు మరోతడవ యూనివర్సిటీకి పరీక్ష ఫీజు, పెనాల్టీ సొమ్ము కట్టాల్సివుంటుంది. రు. 66లు పరీక్ష ఫీజు కాగా, పెనాల్టీ రు. 50లు, మొత్తం రు. 116లు చెల్లిస్తే బి.కామ్ మార్కుల జాబితాలను ఇస్తామని, ఎ.సి.కళాశాలవారు ఉత్తరోత్తరా బకాయిలు చెల్లించినప్పుడు, విద్యార్థుల వద్ద రెండవసారి వసూలు చేసిన సొమ్మును వాపసు చేస్తామని ఆ కళాశాల విద్యార్థుల ప్రతినిధి వర్గానికి రిజిస్ట్రార్ ప్రొ.సి. సుబ్బారాయుడు సోమవారం హామీ ఇచ్చారు. పైన్సు విద్యార్థుల ఫీజు ఇంకా అధికంగా వుంటుంది.

సకాలంలో పరీక్ష ఫీజు యూనివర్సిటీ పేరిట చలానా కట్టి, ధరఖాస్తుతో జతపరచి పంపించిన వారు, తిరిగి చెల్లించాల్సిన అవసరం లేదని, లేటుగా ఫీజు చెల్లించినవారు జరిమానా మాత్రం కడితే సరిపోతుందని ఆయన వివరించారు.

నాగార్జున యూనివర్శిటీ బి.కామ్ ఫైనల్ ఫలితాలు మాత్రం ప్రకటించబడగా, బి.ఎస్. సి. ఫలితాలు 18న, బి.ఎ., ఫలితాలు 25న ప్రకటిస్తామని తెలియజేసివుంది.

తుఫాను తాకిడితో పరీక్ష పత్రాలు దిద్దే కార్యక్రమం ఆలస్యం అయి, ఫలితాల వెల్లడిలో విపరీతమైన జాప్యం జరిగింది. పరీక్షా కేంద్రాల ప్రత్యామ్నాయ ఏర్పాటులో యూనివర్సిటీ తాత్సారం చేసింది.

ఇతర యూనివర్సిటీలు, రాష్ట్రేతర యూనివర్సిటీల్లో పి.జి. తదితర పై తరగతుల్లో చేరదలచిన వారు ఫలితాల కోసం, మార్కుల కోసం యూనివర్సిటీ చుట్టూ ఇంకా తిరుగుతూనే వున్నారు.

ఎ.సి.కళాశాల రు. 15367లు పరీక్ష ఫీజు, రు. 94950ల జరిమానా, మొదటి సంవత్సరం విద్యార్థుల వద్ద వసూలు చేసిన మెట్రిక్యులేషన్ ఫీజు రు. 8690లు మొత్తం రు. 257311లు చెల్లించాల్సి వుండగా, రు. 114088లు చెల్లించిందని, ఇంకా రు. 143223లు యూనివర్సిటీకి చెల్లించాల్సి వున్నదని రిజిస్ట్రార్ ప్రొ. సుబ్బారాయుడు ఈ ప్రతినిధికి తెలియజేసారు.

యూనివర్సిటీ పేరిట చలానా తీసుకొనకుండా, పరీక్ష ఫీజు కాలేజీలో కట్టినవారు ఇప్పుడు మరోసారి ఫీజు కట్టాల్సిన స్థితి ఏర్పడింది.

బస్సులకోసం విద్యార్థుల పడిగాపులు!

నాగార్జున యూనివర్సిటీ బస్సుల కోసం విద్యార్థులు, విద్యార్థినులు జాతీయ రహదారిపై గంటలతర్బడి పడిగాపులు పడివుండాల్సి వస్తోంది.

ఎక్స్‌ప్రెస్ బస్‌లు ఖాళీగా వుండి, అది "రిక్వెస్ట్‌స్టాప్" అయి వున్నప్పటికీ బస్సులు నిలవడం లేదు. ప్యాసింజరు బస్సులు నిండుగా క్రిక్కిరిసి వుండి, అదీ ఆగడం లేదు. యూనివర్సిటీకి వివిధ పనులపై వచ్చేవారు, విద్యార్థులు వచ్చేస్వరూ ఎలాగోవచ్చినా, తిరిగి అటు గుంటూరు పోవాలన్నా, ఇటు విజయవాడ పోవాలన్నా గంటల తరబడి వేచి వుండాల్సి వస్తోంది.

యూనివర్సిటీ బస్సులు సిబ్బంది కోసం, కొడ్డిపాటి సీనియర్ రీసర్చి విద్యార్థుల కోసం ఉపయోగపడుతున్నాయిగాని, వాటివలన ఇతరులకు ఉపయోగం వుండటంలేదు. అటు గుంటూరు నుంచి ఇటు విజయవాడ నుండి షటిల్ సర్వీసులు నడపాలని విద్యార్థులు కోరుతున్నారు.

యాదవ్‌పట్ల యు.పి. మంత్రివర్గ విశ్వాసం

లక్నో, జూలై 16: ముఖ్యమంత్రి శ్రీ ములాయంసింగ్ యాదవ్ నాయకత్వంపట్ల ఉత్తరప్రదేశ్ మంత్రి వర్గం విశ్వాసం ప్రకటించింది.

ఇక్కడ ఒక సమావేశంలో జనతాదళ్‌లో ప్రస్తుత సంక్షోభాన్ని పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి కృషికి మద్దతునిచ్చేందుకు మంత్రివర్గం తీర్మానించింది. త్వరలోనే సంక్షోభం సమసిపోగలదనే ఆశాభావాన్ని మంత్రివర్గం వ్యక్తంచేసింది.

చెన్నా అక్రమపాలన రాజశేఖరరెడ్డి విమర్శ

ఒంగోలు, జూలై 16: 7సంవత్సరాలు ఈ రాష్ట్రంలో శ్రీ రామారావు సాగించిన దుష్టపాలన నుండి విముక్తిపొందేందుకు రాష్ట్రప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించి అధికారం అప్పచెప్పారని, ప్రస్తుత ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి సాగిస్తున్న పాలనలో అనేక ప్రజావ్యతిరేక కార్యక్రమాలు వున్నాయని, ఫలితంగా ప్రజలలో పార్టీపట్ల నిరాశ, అసమ్మతి, అవిశ్వాసానికు దారితీసే పరిస్థితులు సృష్టించబడుచున్నవని పి.సి.సి. మాజీ అధ్యక్షుడు, కడప పార్లమెంటు సభ్యుడు డాక్టర్ వై. ఎస్. రాజశేఖర రెడ్డి ఒంగోలు పి.వి.ఆర్. మున్సిపల్ గ్రౌండ్స్‌లో జరిగిన ఒక బహిరంగసభలో పేర్కొన్నారు.

చెన్నారెడ్డి మూలంగా దిగజారుచున్న పార్టీ ప్రతిష్టను పట్టుతప్పకుండా వుండేందుకుగాను ఒక కార్యక్రమం రూపకల్పన గావించుకొని ప్రజలవద్దకు వచ్చామని శ్రీ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో రూపొందించిన ప్రణాళికలో కిలో రెండురూపాయల బియ్యం పథకం యింకా సమర్థవంతంగా నిర్వహిస్తామని, శాంతిభద్రతలు పరిరక్షిస్తామని చెప్పటం జరిగింది, కాని శ్రీ చెన్నారెడ్డి ఏకపక్షంగా నిర్ణయించి, ఆరు పచ్చకార్డులు రద్దుచేయటం ప్రజావ్యతిరేక చర్యగా మారలేదా అని ప్రశ్నించారు.

అదేవిధంగా 9వెలంగాణాజిల్లాలలో కాంగ్రెస్‌పాలన లేదని, అక్కడ నక్సలైట్లపాలన నిర్విఘ్నంగా కొనసాగుతుందని, వారు చెప్పిందే న్యాయం, చేసిందే చట్టంగా తయారైందని శ్రీ రెడ్డి అన్నారు. చందాలరూపంలో రూ.4 కోట్లు వసూలుచేసి 4వేల మిషన్‌గన్స్ కొన్నారని, అడవులను అక్రమంగా నరికి, అడవిసంపదతో వ్యాపారంచేస్తూ లక్షలాది రూపాయలు నక్సలైట్లు సంపాదిస్తున్నారని ఆయన అన్నారు.

ఇలాంటి ప్రజా వ్యతిరేక చర్యలు గురించి అడిగితే ప్రజలకు న్యాయంచేయండి, రక్షణ కల్పించండి అని అడిగితే అది అసమ్మతిని రంగు పులుముచున్నారని శ్రీ రెడ్డి వివరించారు. శ్రీ చెన్నారెడ్డి సాగిస్తున్న ప్రజావ్యతిరేక పాలనకు తాము సిగ్గుపడుతున్నామని ఆయన అన్నారు. శ్రీ చెన్నారెడ్డి పాలనమంచిది, ఇలాగే ప్రజాపాలన సాగిస్తాం అని చెప్పగలిగినవాళ్ళు, దమ్ముంటే యిప్పుడు నిలబడి గెలవండని శ్రీ రెడ్డి బహిరంగంగా సవాల్ చేశారు.

మాటలలోనే నైతికవిలువలు

శ్రీ వి. పి. సింగ్ నాయకత్వంలోగల నేషనల్ ఫ్రంట్ నాయకులు నోరెత్తితే నైతికవిలువలు అని గగ్గోలు పెడ్తారు. శ్రీ చౌతాలా రాజీనామా చేసింతర్వాత మేహం ఎన్నికలలో దౌర్జన్యవర్తనలపై సుప్రీంకోర్టు న్యాయమూర్తిచే విచారణ జరిపిస్తామని పార్లమెంటులో ప్రధాని శ్రీ వి. పి. సింగ్ ప్రకటించారని శ్రీ రెడ్డి అన్నారు. ఆ విషయంలో న్యాయవిచారణమాట ఎలావున్నా, న్యాయమూర్తి నియామకంకూడా జరపకుండా శ్రీ చౌతాలాను తిరిగి గద్దెనెక్కించటం గురించి శ్రీ రెడ్డి ప్రజల హర్షధ్వానాలమధ్య ఫ్రంట్‌ప్రభుత్వాన్ని విమర్శించారు.

కేంద్రంలో తిరిగి కాంగ్రెస్‌ను అధికారంలోకి తేవటానికి శ్రీ రాజీవ్‌గాంధీని ప్రధానిని చేసేందుకు కాంగ్రెస్‌వాదులంతా కంకణదారులు కావాలని శ్రీ రెడ్డి కోరారు.

ఈ సభలో రాష్ట్ర యువజనకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సుధీర్‌కుమార్ మాట్లాడుతూ శ్రీ చెన్నారెడ్డి పాలనలో కాంగ్రెస్ కార్యకర్తలకు ఏమాత్రం విలువలేదని అన్నారు. స్వర్గీయ రంగా చేసిన త్యాగాల ఫలితంగా రాష్ట్రంలో కాంగ్రెస్ గెలిచిందని, అలాంటి స్వర్గీయ రంగా భార్య సోదరుని శ్రీ చెన్నారెడ్డి అవమానించారని విమర్శించారు.

ఈ సభలో మాజీమంత్రి నల్లమల శాసనసభ్యుడు శ్రీ అగిశం వీరన్న, ఉదయగిరి శాసనసభ్యుడు శ్రీ మాదాల జానకిరాం తదితరులు ప్రసంగించారు. డి.పి.సి. అధ్యక్షుడు కనిగిరిశాసనసభ్యుడు స్వాగతంపలకగా, కిసాన్‌కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ బి. సుబ్బారావు వందన సమర్పణ చేశారు.

గుజ్రాల్ రాజీనామా

న్యూఢిల్లీ, జూలై 16: : విదేశాంగమంత్రి శ్రీ ఐ.కె. గుజ్రాల్, ఆయన సహచరుడు శ్రీ హరికిషోర్‌సింగ్, పౌర సరఫరా స్టేట్ మంత్రి శ్రీ రామ్‌పూజాన్ పటేల్‌లు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

వాణిజ్య శాఖ స్టేట్ మంత్రి శ్రీ అరంగిల్ శ్రీధరన్ కూడా రాజీనామా చేశారు. ఇదే అంశంపై ఉత్తరప్రదేశ్ అటవీశాఖ మంత్రి శ్రీ మహ్మద్ అస్లాం ముఖ్యమంత్రి శ్రీ మూలాయంసింగ్ యాదవ్‌కు రాజీనామా సమర్పించారు.

దీనితో కేంద్ర మంత్రి మండలి నుండి రాజీనామాలు సమర్పించిన వారి సంఖ్య 13కి పెరిగింది.

ఒంగోలులో రాజశేఖరరెడ్డికి ఘనస్వాగతం

ఒంగోలు, జూలై 16 (నవవార్త): పి.సి.సి. మాజీ అధ్యక్షుడు, క

12వ తేదీ రాత్రి గుంటూరులో చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులనుద్దేశించి ప్రసంగిస్తున్న వక్త చిన్న పరిశ్రమల మంత్రి శ్రీ మహమ్మద్ జానీ, చాంబర్ అధ్యక్షులు శ్రీ నంబూరు వెంకటనారాయణ, కార్యదర్శి శ్రీ రాంబాబు, ఖాదీబోర్డు రాష్ట్ర డైరెక్టర్ శ్రీ పాదర్తి రమేష్ గాంధీ.

గుంటూరులో పెరుగుతున్న మత్తుపదార్థాల ప్రియులు

గుంటూరు, జూలై 16 (నవ వార్త) గుంటూరువట్టణంలో యిటీవలికాలంలో మాదకద్రవ్యాల వాడకం విపరీతంగా పెరిగిపోయినట్లు "ఆంధ్రపత్రిక" పరిశోధనలో తేలింది. ఉన్నత విద్య కల్గిన కొన్నివర్గాలలోను, మరియు దిక్షాకార్మికులలోకూడ వాడకం పెరిగిందంటున్నారు.

ఇటీవల కొత్తపేట లాడ్జిలో ఒక వైద్యవిద్యార్థి చనిపోయిన గదిలో పెథిడ్రిన్, మార్ఫియా ఇంజక్షన్‌లను పోలీసులు గుర్తించారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ ఇంజక్షన్‌లు అందుబాటులో ఉంటాయని, వర్సులు కొందరు వీటిని బైటకు చెరవేరుస్తుంటారని తెల్పింది. హౌస్‌సర్జన్‌లకు కూడా యిక్కడ అందుబాటులో నుంటాయని ఒక డాక్టర్ తెల్పారు. ప్రాణాపాయస్థితిలో నున్న రోగుల బాధ నివారణకు, రక్తపోటును అదుపులోకి తెచ్చేందుకు వైద్యులు వాడుతుంటారు. వీటిలోని మత్తుకల్గించే గుణం రోగుల నరాలమీద తన ప్రభావాన్ని చూపి విశ్రాంతినిస్తుంది.

పెథిడ్రిన్ లాంటి ఇంజక్షన్లు అమ్మేందుకు మెడికల్ షాపులు ప్రత్యేక లైసెన్స్‌లు పొందాలి. ఇవి అమ్మే షాపులపై పలువురు అధికారులు ఆకస్మిక దాడులుచేసి స్టాకుబుక్స్, నిల్వలు పరిశీలిస్తుంటారు ఈ రిస్క్ తట్టుకోలేక అనేక షాపులు అమ్మటం విల్పాయి. గుంటూరులో మందులను అమ్మేషాపులను వేళ్ళ మీద లెక్కించవచ్చు. కొన్ని దుకాణాలవారు ఎలాంటి లైసెన్స్‌లు లేకుండా అమ్ముతున్నారు. ఈ ఇంజక్షన్స్ పొందాలంటే ప్రయివేట్ డాక్టర్స్ సహాయం కావాల్సిందే.

కొందరు డాక్టరలు పెథిడ్రిన్, మార్ఫియా ఇంజక్షన్‌లు పెద్దసంఖ్యలో పేకరిస్తూ, తరవాత బజార్‌కి తరలిస్తున్నారని తెల్పింది. రోగులకు వ్రాసే చీటీలో మందులమధ్య ఈ మందు పేర్లుకూడా వ్రాసి తెప్పించుకుంటారు. అమాయక రోగులకు యీ విషయం తెలియదు.

పెథిడ్రిన్ ఇంజక్షన్ ఖరీదు రెండు మూడు రూపాయలోపే వుంటుందని, అయితే కొన్నివేళలలో దీని బానిసలు కొందరు 100రూ.లు గూడ వెచ్చించి కొనగోలు చేసుకొంటారని మందులషాపుల యజమానులు కొందరు తెల్పారు. ఈ మందుల అమ్మకాలవలన డబ్బు సంపాదించినా అనేక సమస్యలు ఎదుర్కొవలసివస్తుందని , ఉన్నతస్థాయిలోనివారుగూడ షాపులపైబడి మందుకోసం వేధిస్తారని, కాళ్ళవేళ్ళపడతారని, వాచీలు, హారాలుకూడ కుదువబెడుతుంటారని తెల్పారు.

ఉద్రిక్తత, కోపతాపాలు, ప్రేమవైఫల్యాలు, ఉత్కంఠవలన యువత యీ మందులవైపు విపరీతంగా ఆకర్షింపబడుతున్నారు.

మాదకద్రవ్యాల వాడకం పెరిగిపోతుండటంతో పలుశాఖల అధికారులు గుంటూరులో తరచు దాడులు నిర్వహిస్తున్నారు. ఈ మందుల స్మగిలింగ్‌కూడ భారీయెత్తునే జరుగుతున్నదంటున్నారు.

పట్టణాలకు ఉపయోగపడని మాఫీ

గుంటూరు, జూలై 16 (నవ వార్త): రూ. 10 వేల లోపు ఋణాలమాఫీ పథకంలో చోటుచోసుకొన్న కొన్నిలోపాలు నవరించి బలహీనవర్గాల ప్రజలందరికీ వుపయోగపడేలా చూడాలని పలువురు కోరుతున్నారు. తొలుత సన్నకారు, చిన్నకారు రైతులకు మాత్రమేనని, చివరకు ఎంతఅప్పువున్నా పరే భూస్వాములకైనా 10వేలు మాఫీ అవుతుందని ప్రకటించటం చూస్తే ప్రభుత్వం భూస్వాముల కొమ్ముకాస్తున్నట్లుగా కనబడుతున్నదని కొందరు విమర్శిస్తున్నారు. పట్టణంలోని చేతివృత్తులవారికి ఋణాలమాఫీ ఎందుకు వర్తించదో అర్థంకాకపటంలేదు.

చేతివృత్తులవారికేగాక రిక్షాలు, బంకుల ఉపాధికోసం చేసిన పలు అప్పులలో 10వేలు రద్దుచేస్తే సమంజసంగా వుండేది. మున్సిపాలిటీ ప్రాంతాల్లో గత రెండేళ్ళుగా ఆకువచ్చుకార్డుపై పేదలకు కిళ్ళీ బంకులు, రిక్షాలు, చిన్నవ్యాపారులకోసం యిచ్చిన ఋణాలన్నింటిని పూర్తిగా రద్దు చేయాలని సిటి బి.సి.సంఘం కార్యదర్శి శ్రీ అల్లం వెంకటేశ్వర్లు కోరారు.

ఇంకా పూర్తికాని వస్త్రాల పంపిణీ

గుంటూరు, జూలై 14 (నవ వార్త) : గుంటూరు జిల్లా తుఫాన్ బాధితులకు సహాయ కార్యక్రమాలు పూర్తికాలేదు. గిన్నెలు, వస్త్రాల పంపిణీ ఇంకా కొనసాగుతూనే ఉంది. రు. 100 విలువైన దుస్తులు రు. 100 విలువైన వంటపాత్రలు పంపిణీ చేయవలసిఉంది. వంటపాత్రల కొనుగోలులో గందరగోళం జరిగింది.

చీర, ధోవతి, దుప్పట్లుకు తొలుత 'ఆప్కో' కే మొత్తం ఆర్డర్ ఇచ్చారు. ఆప్కో సుమారు రెండు లక్షల దుప్పట్లు సరఫరా చేసి, ఇక మావల్లకాదని చేతులెత్తేశారు. హైద్రాబాదులోని 'ఆకా' సంస్థకు లక్షా 90వేల దుప్పట్లు సరఫరాకు ఆర్డర్ ఇచ్చారు.

ఉద్యోగి సస్పెన్షన్

స్థానిక అరండల్‌పేటలో సహాయ కార్యక్రమాల్లో అవసీతికి పాల్పడ్డారంటూ క్రోసూరు సర్వేయర్ శ్రీ శేషగిరిరావును సస్పెండ్ చేసారు. వాణిజ్య శాఖలో జూనియర్ అసిస్టెంట్ శ్రీ సింగ్‌పై క్రమశిక్షణా చర్య తీసుకోవలసిందిగా ఆదేశించారు. ఒక డీలరును కూడా సస్పెండ్ చేశారు.

ఎ.సి.కాలేజీపై చర్యకు వెనుకాడరాదు

గుంటూరు, జూలై 14 (నవ వార్త): మైనార్టి సంస్థల పేరుతో నిధులు దుర్వినియోగం చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్న ఏ.సి. కళాశాల యాజమాన్యంపై ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరచి చర్య తీసుకోవాలని, లేనిచో ఆందోళనకు దిగవలసివస్తుందని ఏ. బి. వి. పి. నగర శాఖ హెచ్చరించింది.

ప్రభుత్వం అసమర్థత, యూనివర్శిటీ నిర్లక్ష్య వైఖరి వలన కళాశాల వారు విద్యార్థుల ఫీజులను యూనివర్శిటీకి చెల్లించలేదని ఆరోపించింది. బ్యాంకు ద్వారా ఫీజులు చెల్లించే పద్ధతి ప్రవేశపెట్టాలన్నారు.

ఏ. సి. కళాశాలలో జరిగే అవినీతిపై గతంలో ఎన్నో విచారణ సంఘాలు నియమించినా ఫలితం లేకుండాపోయిందని ఏ. బి. వి. పి. విమర్శించింది.

ఎన్. ఎం. ఆర్‌ల ఉద్యోగాలు శాశ్వతం చేయండి

తిరుమల, జూలై 15 (నవవార్త): టి. టి. డి. క్యాంటీన్‌లో 10 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఎన్. ఎం. ఆర్.ల ఉద్యోగాలను ఇంతవరకు శాశ్వతం చేయలేదు. వీరి ఉద్యోగాలు శాశ్వతం చేయాలని ప్రభుత్వం జి. వో. 296 ద్వారా ఆదేశాలను జారీ చేసింది. అయినా అధికారులు వీరిని ఇంకా పర్మినెంటు చేయలేదని టి. టి. డి. క్యాంటీన్ ఉద్యోగుల సంఘం కార్యదర్శి శ్రీ జి. సుబ్రహ్మణ్యం చెప్పారు.

రుణాల జాప్యంపై రైతుల ఆందోళన

చిలకలూరిపేట, జూలై 16 (నవ వార్త) : సహకార సంఘాల నేతల పదవీకాలాన్ని కుదిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వలన రైతాంగం ఆందోళన వ్యక్తం చేస్తున్నది.

వ్యవసాయ పనులు ముమ్మరం అవుతున్న సమయంలో రైతులు సహకార సంఘాల ద్వారా రుణాలు పొందిపంటలపై పెట్టుబడులు పెడతారు.

అయితే ఒకవైపు ప్రభుత్వ నిర్లక్ష్యం, మరొకవైపు హైకోర్టులో సహకార సంఘాల అధ్యక్షులు దాఖలుచేసిన పిటిషన్లపై తీర్పు వాయిదా పడటంతో రుణాల మంజూరు కార్యక్రమం స్తంభించింది.

వ్యవసాయ పనుల టేజీలో మాత్రమే సహకార బ్యాంకులు రుణాలను అందజేసే పద్ధతి అమలులో ఉన్నందున రైతులు వాటిపై ఆశపెట్టుకొని తొలకరి ప్రారంభంలోనే ముమ్మరంగా పనులు ప్రారంభించారు.

అయితే సహకార అధ్యక్షులను ప్రభుత్వం తొలగించటంతో రైతులకు రుణాలను మంజూరు చేసే అధికారాన్ని వారు కోల్పోయారు.

మరొకవైపు ప్రభుత్వ పర్సన్ ఇన్‌ఛార్జిలు ఛార్జి తీసుకున్నప్పటికీ హైకోర్టులో రిట్ కారణంగా వారికి కూడా రుణాలను మంజూరుచేసే అవకాశం లేకుండా పోయింది.

ఈనెల 16 న హైకోర్టు తీర్పు వెలువడినప్పటికీ రుణాల మంజూరు తతంగం పూర్తయి సొమ్ము చేతికి వచ్చేసరికి ఆగస్టు నెల వచ్చేస్తుందని, అదునులో పంటపై తగినంత పెట్టుబడి పెట్టలేమని రైతులు వాపోతున్నారు.

ఇదిఇలా ఉండగా పర్సన్ ఇన్‌ఛార్జిలకు ఛార్జి అప్పగించనప్పటికీ వారు ఛార్జి తీసుకున్నట్లుగా పేర్కొంటూ ప్రభుత్వానికి సమాచారం అందజేస్తున్నారని, కొమరవల్లపాడు, కావూరు, లింగంగుంట్ల గ్రామాల సహకార సంఘం అధ్యక్షులు శ్రీ గడివూడి శ్రీహరి, శ్రీ పెరవలి మస్తాన్‌రావులు ఆరోపించారు.

ఛార్జి అప్పగించాలని తమకు ఈ నెల 5 న ప్రభుత్వ ఉత్తర్వులు అందాయని, అయితే ఈనెల 1 నుండి ఛార్జి తీసుకున్నట్లుగా పర్సన్ ఇన్‌ఛార్జిలు పేర్కొనటం వల్ల వారు తీవ్రంగా విమర్శించారు.

గుంటూరు జిల్లాలోని మొత్తం 285 సహకార సంఘాలలో 270 సంఘాలకు అప్పట్లో ఎన్నికలు జరిగాయి. 165 సంఘాలు తెలుగుదేశం పార్టీ వశం కాగా, 105 సంఘాలు కాంగ్రెస్ (ఐ) చేతిలో ఉన్నాయి.

ఉపాధ్యాయులకు తుఫాను అడ్వాన్స్ ఇవ్వాలి

గుంటూరు, జూలై 16: : ప్రాథమిక పాఠశాలల్లోని ఉపాధ్యాయులకు శాసనమండలి ఓటు హక్కు కల్పించాలని, ఎన్.జి.ఓ.లకువలె తుఫాన్ అడ్వాన్స్ ఇవ్వాలని, కేంద్రంతో సమానంగా రాష్ట్ర ప్రభుత్వం బకాయిపడ్డ డి.ఏ. వాయిదా ప్రకటించాలని, 82-86 మధ్యకాలంలో అదనపు అర్హతలకు అదనపు ఇంక్రిమెంట్స్ ఇవ్వాలని, పెదకాని మండల యు.టి.ఎఫ్. సమావేశం ప్రభుత్వాన్ని కోరింది.

సభకు శ్రీ జె. కోటిరెడ్డి అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ కె.ఎస్. వి. దుర్గారావు స్వాగతం పలికారు. జిల్లా కార్యదర్శి శ్రీ ఎం. రాయన్న జిల్లా పరిషత్, లోకల్ ఫండ్ ఆఫీస్‌ల్లో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు వివరించారు.

నూతన కమిటీకి అధ్యక్షులుగా శ్రీ కోటిరెడ్డి, అసోసియేట్ అధ్యక్షులుగా శ్రీ షేక్ కరీం, ఉపాధ్యక్షులుగా శ్రీ వై.బి. కోటేశ్వరరావు, శ్రీ హెచ్. జోసఫ్, ప్రధాన కార్యదర్శిగా శ్రీ కె.ఎన్.వి. దుర్గారావు, కార్యదర్శులుగా శ్రీ ఎ.డి. కృపానందం, శ్రీ మల్లికార్జునశర్మ ఎన్నికైనారు.

ముక్కపాటినియంత్రత్వాన్ని ఎదిరించాలి

నందిగామ, జూలై 16 (నవ వార్త): "రాష్ట్ర మార్కెటింగ్ శాఖ, మద్యతరహా నీటిపారుదల, డైనేజీశాఖల సహాయశాఖామంత్రి శ్రీ ముక్కపాటి వెంకటేశ్వరరావు నందిగామ నియోజకవర్గంలో జరుపుతున్న నియంతృత్వ, అప్రజాస్వామిక చర్యలను ప్రజాస్వామ్య పద్ధతిలో ఎదిరించి తీరాలని, శ్రీ ముక్కపాటి అవినీతి, నియంతృత్వ చర్యలను తోటి కాంగ్రెసువారే నిరశిస్తూ, విమర్శిస్తుంటే ప్రతిపక్షంలోనున్న తెలుగుదేశం, మిత్రపక్షాలు కిమ్మనకుండా కూర్చోవటంలో అర్థంలేదని గత శనివారం సాయంత్రం స్థానిక రహదారి బంగ్లాలో జరిగిన తెలుగుదేశం, మిత్రపక్షాల కార్యకర్తల సభలో నందిగామ యం. పి. పి. అధ్యక్షుడు శ్రీ యర్రంరెడ్డి రామకృష్ణమూర్తి, వరిటాల సర్పంచ్ శ్రీ కోగంటి వెంకటేశ్వరరావు, పీరులపాడు యం. పి. పి. అధ్యక్షుడు శ్రీ టి. ప్రభాకరరావు, కంచికచర్ల సి. పి. యం. కార్యకర్త శ్రీ దొడ్డవనేని రామారావు, మాజీ సమితి అధ్యక్షుడు శ్రీ వాసిరెడ్డి సత్యనారాయణప్రసాద్, శ్రీ శ్రీనివాసరావు (సి. పి. ఐ.) తమ ప్రసంగాలలో కార్యకర్తలకు ఉద్బోధించారు.

ఈ సమావేశానికి నల్గురు తెలుగుదేశం మండలాధ్యక్షులు, ముగ్గురు తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు, కార్యదర్శులు, పలువురు సర్పంచ్‌లు, సహకార సంఘాధ్యక్షులు హాజరయ్యారు.

లయన్స్ జిల్లా చైర్మన్‌గా నాగేశ్వరరావు

తాడేపల్లి, జూలై 16: (నవవార్త) : ఆరు జిల్లాలలోని 65 లయన్స్ క్లబ్ గల డిస్ట్రిక్ట్ 324డి 3లో మంగళగిరి లయన్స్ క్లబ్ అధ్యక్షులు నన్నపనేని నాగేశ్వరరావుని డిస్ట్రిక్ట్ చైర్మన్ - పబ్లిక్ హెల్త్‌గా లయన్స్ గవర్నర్ డాక్టర్ కె.ఎస్.జి. హెచ్చార్ నియమించారు. లయన్స్ క్లబ్ లన్నిటికంటె అతి తక్కువ సభ్యులు కలిగి ఉండి ఎక్కువ సర్వీసు చేసినందున ఈ పదవి లభించిందని శ్రీ నాగేశ్వరరావు తెలిపారు.

చైర్మన్‌గా శ్రీ నాగేశ్వరరావు 1991 జూన్ వరకు కొనసాగుతారు. 1990-91కి లయన్స్ క్లబ్ అధ్యక్షుడుగా శ్రీ రామగోపాలగౌడ, కార్యదర్శిగా శ్రీ ఉడతా శ్రీరామమూర్తి, కోశాధికారిగా డాక్టరు తవ్వా బాలవెంకట్రావు ఎన్నికయ్యారు. వివిధ రంగాలలో సేవలు చేసిన వారికి మంగళగిరిలో లయన్స్ సేవా అవార్డులు ప్రధానం చేస్తారని ఆయన తెలిపారు.

ఆర్.టి.సి.డ్రైవర్‌పై దాడి

తాడికొండ, జూలై 16 (నవ వార్త) : రోడ్డుకు అడ్డంగా వచ్చిన ఆవులమందను ప్రక్కకు తోలమన్నందుకు ఆర్.టి.సి. బస్సు డ్రైవర్‌ను దారుణంగా కొట్టి, తీవ్రంగా గాయపర్చిన సంఘటన తెలిసింది.

స్థానిక పోలీసుల కథనం ప్రకారం అమరావతి నుండి గుంటూరుకు వెళుతున్న బస్సు నిడుముక్కల గ్రామం సమీపంలో రోడ్డుకు అడ్డంగా ఆవులమంద రావటంతో బస్సును ఆపి, మందను తోలుకువస్తున్న వ్యక్తిని కొంచెం పక్కకు తోలమన్నారు. అలా అన్నందుకు కావిరి బస్సు డ్రైవర్‌తో ఘర్షణకు దిగాడని పోలీసులు తెలిపారు. కొంతమంది గ్రామస్థులు కలుగజేసుకొని బస్సును పంపించేశారు.

కాని రాత్రి 9-45 ప్రాంతంలో అమరావతికి చివరి ట్రిప్పుగా వెళ్లటానికి సిద్ధంగా వున్నబస్ డ్రైవర్ వద్దకు 5 గురు వ్యక్తులు వచ్చి డ్రైవర్ శ్రీ షేక్ ఖాసిం (40) ను క్రిందకు లాగి దారుణంగా కొట్టి గాయపరిచారని ఎస్. ఐ. శ్రీ కె. జగదీశ్వరరెడ్డి తెలిపారు. డ్రైవర్‌ను చికిత్స కోసం గుంటూరు ప్రభుత్వ అనుపత్రికి తరలించారు. దౌర్జన్యానికి పాల్పడ్డ ఐదుగురిని అరెస్టుచేసి కోర్టులో హాజరుపరచినట్లు ఎస్. ఐ. శ్రీ రెడ్డి తెలిపారు.

నాయీబ్రాహ్మణులను ఎస్. సి.లుగాగుర్తించాలి

తాడికొండ, జూలై 16 (నవ వార్త): తుళ్ళూరు మండల నాయీబ్రాహ్మణ సంఘ సమావేశం ఇటీవల జరిగింది. ఈ సమావేశానికి సంఘ అధ్యక్షులు శ్రీ టి. గోవిందస్వామి అధ్యక్షతవహించారు. ముఖ్య అతిథిగా జిల్లా నాయీబ్రాహ్మణసంఘ ప్రధాన కార్యదర్శి, సంక్షేమ కమిటీ సభ్యుడు శ్రీ గుంటుపల్లి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా శ్రీ నాగేశ్వరరావు మాట్లాడుతూ తుఫాను కారణంగా దెబ్బతిన్న మంగలి షాపులకు రు. 450లు చొప్పున సబ్సిడీతో కూడిన ఋణాలు ఇవ్వాలని కోరారు.

పోస్టల్స్‌లో శాశ్వత ప్రాతిపదికపై మంగళ్ళను నియమించాలని, నాయీబ్రాహ్మణులను ఎస్. సిలుగా గుర్తించాలని, తుఫాను దెబ్బతిన్న షాపులకు ఉచితంగా పరికరాలు ఇవ్వాలని ఈ సమావేశం తీర్మానించింది.

సంఘ కార్యదర్శి శ్రీ బవవయ్య, శ్రీ జి. వెంకటేశ్వర్లు, శ్రీ హనుమంతరావులు ఈ సందర్భంగా ప్రసంగించారు.

సంఘ అధ్యక్షులుగా శ్రీ హనుమంతరావు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

పాటలపోటీ విజేతకు బహుమతి ప్రదానం

తాడికొండ, జూలై 16 (నవ వార్త): తోళ్లపర మల్లికార్జునరావు మెమోరియల్ నాటక అకాడమీ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానం ఆవరణలో జిల్లాస్థాయి పాటల పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభకు స్థానిక వివేకానంద విద్యాసీర్ అధ్యక్షులు శ్రీ సాంబశివరావు అధ్యక్షత వహించగా, శ్రీ బి. వెంకట్రావు ముఖ్య అతిథిగా విచ్చేసారు. తాడికొండ జేసీస్ కార్యదర్శి శ్రీ అళ్ళ వీరారెడ్డి బహుమతిగా రు. 116 గెలుపొందిన శ్రీ బి. దయారత్నబాబు (పెదకాకాని)కు అందజేసారు. ఈ పోటీలకు శ్రీ రంగం, శ్రీ సాంబశివరావు, శ్రీ కోటేశ్వరరావు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. శ్రీ కోటేశ్వరరావు స్వాగతం పలుకగా, శ్రీ సుధాకర్ వందన సమర్పణ చేసారు. కార్యదర్శి శ్రీ శర్మ నివేదిక సమర్పించారు.

దుకాణ యజమానికి జరిమానా

పొన్నూరు, జూలై 16: (నవవార్త) : ఆంధ్రప్రదేశ్ దుకాణాలు, సంస్థల చట్టం క్రింద పట్టణంలో ఒక ప్యాన్సీ-కిరాణా దుకాణం వారు నిబంధనలు పాటించనందులకు మున్సిఫ్ మేజిస్ట్రేట్ శ్రీ పి. రమేష్‌బాబు రు. 400 జరిమానా విధించినట్లు అసిస్టెంటు లేబర్ ఆఫీసర్ శ్రీ టి. కోటేశ్వరరావు తెలిపారు.

గుంటూరుజిల్లా భారత్ సేవక్‌సమాజ్ మహిళా విభాగపు అధ్యక్షురాలు శ్రీమతి చంద్ర ద్రాక్షాయణి

వెంకటరెడ్డికి ఘనంగా వీడ్కోలు

పెదకూరపాడు, జూలై 16 (నవ వార్త): పెదకూరపాడు మండలం తాళ్ళూరు గ్రామంలో పశుగణాభివృద్ధి అధికారిగా పని చేస్తున్న శ్రీ వై. వెంకటరెడ్డి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా పెదకూరపాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వీడ్కోలు సభ జరిగింది. ఈ సభకు ఎం.పి.పి. శ్రీ బెల్లంకొండ రామగోపాలరావు అధ్యక్షత వహించారు.

తొలుత ఎం.డి.ఒ. శ్రీ జె.యస్.ఎం. అహమ్మద్ అలీ, శ్రీ వెంకటరెడ్డిని సభకు ఆహ్వానించారు.

ఈ సందర్భంగా శ్రీ రామగోపాలరావు మాట్లాడుతూ శ్రీ వెంకటరెడ్డి సేవలను కొనియాడారు. సభలో యం.డి.ఒ. శ్రీ జె.ఎస్.యమ్. మహమ్మద్ అలీ, కర్షకపరిషత్ ఇ. ఒ. శ్రీ వై. ఆదిశేషయ్య, ఇ.సి. శ్రీ జె. పీటర్‌పాల్, యం.సి. ఆర్.డి.ఒ. శ్రీ ఆర్. వెంకటేశ్వరరావు, గుంటూరు జిల్లా గ్రామాభివృద్ధి అధికారుల సంయుక్త కార్యదర్శి శ్రీ అర్తిమళ్ళ రత్తయ్యలు పసంగించారు.

గణిత ప్రపంచం పుస్తకం విడుదల

నత్తెనపల్లి, జూలై 16 : నత్తెనపల్లి రోటరీక్లబ్ సర్వసభ్య సమావేశం స్థానిక వేణుగోపాలస్వామి దేవస్థానంలో జరిగింది. 1990-91కి డా. పి. రామకృష్ణారావును అధ్యక్షులుగా సభ్యులు ఎన్నుకున్నారు. సెక్రటరీగా శ్రీ వి. రామోహనరావు మరియు కోశాధికారిగా శ్రీ ఎం. వి. సింహాచలం ఎన్నికయ్యారు.

ముఖ్య అతిథులుగా గుంటూరు హిందూకళాశాల ప్రిన్సిపాల్ శ్రీ పి. వి. నరసింహారావు, శ్రీ టి. వెంకటేశ్వరరావు, కె. పి. రంగారావు, శ్రీ ఎం. పి. ఆంజనేయులు, నరసరావుపేట, ఎస్. ఎస్. అండ్ ఎన్. కళాశాల లెక్చరర్ శ్రీ డి. హరగోపాలరావు, శ్రీ ఇ. ఆర్. కె. రావు, నత్తెనపల్లి మునిసిపల్ చైర్మన్ శ్రీ విజయవెంకట లక్ష్మీనారాయణ మున్నగువారు పాల్గొన్నారు.

శ్రీ టి. వెంకటేశ్వరరావు సభ్యులను పరిచయం చేయగా, శ్రీ కె. పి. రంగారావు క్లబ్ ప్రణాళికలను వివరించారు. ఎస్. ఎస్. సి. మెరిట్ విద్యార్థులకు శ్రీ ఎం. వి. ఆంజనేయులు బహుమతులు అందజేయగా శ్రీ హరగోపాల్ పీద విద్యార్థులకు స్కూలు యూనిఫామ్స్ అందజేశారు. శ్రీ శ్రీధర చంద్రశేఖరశాస్త్రి రచించిన 'గణిత ప్రపంచం'ను మునిసిపల్ చైర్మన్ శ్రీ వి. వి. లక్ష్మీనారాయణ విడుదల చేశారు.

వెలుగు చూడని కొత్తపాలెం గ్రామం

నగరం, జూలై 16 (నవవార్త): తుఫాన్ తీరాన్ని ముంచెత్తి వెళ్ళి రెండు మాసాలైనా ఇంతవరకు గుంటూరు జిల్లా, నిజాంపట్నం మండలం కొత్తపాలెం గ్రామం వెలుగుచూడడానికి నోచుకోలేదు. దీనికి తోడు నక్షత్రనగర్ వద్ద వంతెన కూలిపోవడంతో కొత్తపాలెం గ్రామానికి నేటికి ఆర్.టి.సి. బస్సులు రావడంలేదు. సహాయ పునరావాస కార్యక్రమాలకోసం ఎదురుచూస్తున్న గ్రామ ప్రజలునిరాశకు లోనవుతున్నారు. ఇకనైనా ప్రభుత్వం, సంబంధిత అధికారులు జోక్యం చేసుకొని కొత్తపాలెం గ్రామ పునర్నిర్మాణానికి, కృషి చేయవలసిందిగా గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రభుత్వ నిర్ణయాన్ని తిరస్కరిస్తున్న విద్యాసంస్థలు

గుంటూరు, జూలై 16: (నవ వార్త): తుఫాన్ దెబ్బతిన్న జిల్లాల్లో విద్యార్థులకు ట్యూషన్ ఫీజులు వసూలు చేస్తున్నారని ఎస్. ఎస్. యు. ఐ. జిల్లా అధ్యక్షులు శ్రీ ఎల్ అప్పిరెడ్డి విన్నయం వ్యక్తం చేశారు.

తమ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మహేష్‌కుమార్‌తో మాట్లాడి జి. ఓ. జారీ చేయిస్తామన్నారు. ఈలోగా ఫీజుల వసూలు చేయరాదన్నారు.

తె. దే. ప్రభుత్వం అనాలోచితంగా రద్దు చేసిన పి.జి. లోని ఇంటర్నల్ మార్కుల పద్ధతిని పునః ప్రవేశపెట్టాలని శ్రీ అప్పిరెడ్డి కోరారు. కళాశాలల్లో అదనపు సెక్షన్స్ మంజూరు చేయాలన్నారు.



తెనాలిలో స్థానిక సామ్రాట్ కాన్వరెన్స్ హాలులో జరిగిన స్టేషనరి, ఫ్యాన్సీ అండ్ మర్చంట్స్ సమావేశంలో శ్రీ త్రిపురమల్లు నరశింహం, శ్రీ కోటేశ్వరరావు, శ్రీ సూర్యనారాయణ, శ్రీ టి. రామాచార్యులు, శ్రీ ప్రకాశరావు తదితరులు పాల్గొన్న దృశ్యం.

పొన్నూరు-నిడుబ్రోలు లయన్స్ కార్యవర్గం

పొన్నూరు, జూలై 16: (నవవార్త) : పొన్నూరు-నిడుబ్రోలు లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు లయన్స్ మాజీ అధ్యక్షులు శ్రీ మండవ వీరయ్యచౌదరి తెలిపారు.

అధ్యక్షులు డా. షేక్ షబ్బీర్ అహ్మద్, ఉపాధ్యక్షులు శ్రీ టి. వి. ప్రసాద్, శ్రీ టి. వరదరాజులు, శ్రీ బి. సుబ్బారావు, కార్యదర్శి-శ్రీ ఆకుల మధుసూధనరావు, సంయుక్తకార్యదర్శి-శ్రీ పి. బాలస్వామి, శ్రీ కె. సుబ్బారావు, కోశాధికారి-శ్రీ బి. సంపత్‌కుమార్, ట్వయిల్ ట్వస్టర్- లయన్ పోజీషేక్‌బాబూ సాహేబ్, లయన్‌టేమర్-శ్రీ కె. చంద్రమౌళి.

మొదటి సంవత్సర డైరెక్టర్లు లయన్ శ్రీ బి. శివరామిరెడ్డి, శ్రీ ఎన్. శ్రీనివాసరావు, శ్రీ కె. చెంచు రామయ్య.

రెండవ సంవత్సరం డైరెక్టర్లు-లయన్ శ్రీ ఎం. బి. కోటేశ్వరరావు, శ్రీ కె. కృష్ణారెడ్డి, శ్రీ ఎ. ఆంజనేయులు.

మెంబర్‌షిప్ కమిటీ చైర్మన్ శ్రీ తాళ్లూరి కృష్ణమూర్తి, వైస్‌చైర్మన్ శ్రీ మండవ వీరయ్యచౌదరి, శ్రీ ఎన్. ఉమామహేశ్వరరావు.

జంపనిలో జిల్లా గ్రంథాలయం పెట్టాలి

పేమూరు, జూలై 16: (నవ వార్త): 25 వేల మంది జనాభా కలిగి, మేజర్ పంచాయితీ, ఫ్యాక్టరీలు, విద్యా, వైద్య, బ్యాంకు, తదితర ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలున్న పేమూరు మండలం జంపని గ్రామంలోని మేజర్ పంచాయితీ గ్రామంలో పదివేల మంది వరకు విద్యాధికులున్నారు. అలాంటి గ్రామంలో పంచాయితీ గ్రంథాలయం ఉంది. అదికూడా, ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరకే తెరచియుండుట వల్ల, అన్ని రకాల పత్రికలు, లేకుండుట వల్ల అనేకమంది విద్యాధికులు ముఖ్యంగా-మహిళలు ఎంతో బాధను వ్యక్తపరుస్తున్నారు గతంలో ఒకమారు గ్రామస్తులు జిల్లా అధికారులను కోరగా- తగిన విధంగా సహకరించలేదని, త్వరలో జిల్లా అధికారులు జంపని గ్రామంలో జిల్లా గ్రంథాలయాన్ని ప్రత్యేక భవన నిర్మాణంలో నెలకొల్పి- మహిళలకు, విద్యాధికులకు సహకరించాలని పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాధ్యక్షులు, పంచాయితీ సభ్యులు శ్రీ వేవినేని సత్యనారాయణ కోరారు.

పొన్నూరు వైఖానస సమితి కార్యవర్గం

పొన్నూరు, జూలై 16: (నవ వార్త): పొన్నూరు ప్రాంతీయ శ్రీ వైఖానస సమితి సమావేశం స్థానిక భారద్వాజ నిలయంలో శ్రీ నారాయణం వెంకటరామాచార్యులు అధ్యక్షతన జరిగింది. ఆగస్టులో శ్రీ విఖనస జయంతి, పండిత సన్మానాలు జరుపుటకు తీర్మానించింది. నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సహాయ కార్యదర్శి శ్రీ ఎన్. వి. వి. ప్రసాద్ తెలిపారు.

గౌరవాధ్యక్షులు శ్రీమాన్ ఎన్. వి. రామాచార్యులు, అధ్యక్షులు శ్రీ దీవి రఘునాథచక్రవర్తి, ఉపాధ్యక్షులు డా. గంజాం విజయసారథి, కార్యదర్శి డా. డి. వి. ఆచార్య, సహాయకార్యదర్శి శ్రీ ఎన్. వి. వి. ప్రసాద్, కోశాధికారి శ్రీ దీవి కోదండరామాచార్యులు, ముఖ్య సలహాదారులు శ్రీమాన్ ఎన్. భావనారాయణమూర్తి, కార్యవర్గ సభ్యులు శ్రీయుతులు డా. వేదాంతం కోదండరామాచార్యులు, ఎన్. ఎస్. డి. అయ్యంగార్, బి. రంగబాబు, శ్రీ పి. మాధవాచార్యులు, ఎన్. ఆర్. రామాచార్యులు, బి. వేణుబాబు, డి. ఎస్. దీక్షిత్, వి. దేశిబాబు, ఎం. ఎల్ ఎన్. ఆచార్యులు. డి. సాయిబాబు.

'నవోదయ'లో 5వ ర్యాంకు పొందిన శైలజ

గుంటూరు, జూలై 16: (నవ వార్త): స్థానిక ఆర్.పి.ఎం

విశ్వదర్శనం

గ్వాటెమాలాలో హంతకుల రాజ్యం!

సెంట్రల్ అమెరికా దేశమయిన గ్వాటెమాలాలో హంతకులే రాజ్యాన్ని ఏలుతున్నారు. ఈ హంతకులు మాదకద్రవ్యాల అక్రమ రవాణాదారులు కావచ్చు! వారి మోచేతినీళ్లు త్రాగుతున్న పోలీసు, సైనికదళాలు కావచ్చు! ఏమయినా వారి తుపాకీ గుళ్లకు బలిఅయిపోయిన వారిఫొటోలు, చిత్రహింసలకు గురి అయి ప్రాణాలు కోల్పోయినవారి ఫొటోలే ఎక్కువగా కన్పిస్తున్నాయి. రాజధాని నగరమయిన గ్వాటెమాలా సిటీలో రాత్రిపూట అడపాదడపా తుపాకీ కాల్పుల మోత కూడా వినవడుతూనే వుంటుంది. హంతకులు పట్టుబడిన సందర్భాలను వేళ్లమీద లెక్కపెట్టవచ్చు.

గ్వాటెమాలాలో చట్టబద్ధంగా ఎన్నికయిన ప్రభుత్వం వుంది. 1985 నుంచి వినిసియో సెరెజో దేశాధ్యక్షునిగా పాలన సాగిస్తున్నారు. పాశ్చాత్య దేశాలవారు సెరెజో విధానాలను బాహాటంగా సమర్థిస్తున్నారు. అణచివేత ఆయన విధానం కాదని, భద్రతాదళాలు ఈ విధానాన్ని అవలంబిస్తున్నాయని వాధు అంటున్నారు. భద్రతాదళాలమీద అధ్యక్షుడికి అదుపులేదట!

కడచిన 30 సంవత్సరాలలో గ్వాటెమాలాలో లక్షమంది దారుణంగా చంపబడ్డారు. 40వేలమంది "అదృశ్యమయ్యారు". చట్టబద్ధమయిన ప్రభుత్వం వచ్చిన తరువాత కూడా ఈ "అదృశ్యాలు", మానవ హక్కుల ఉల్లంఘన సంఘటనలు కొనసాగుతూనే వున్నాయని మానవ హక్కుల సంఘాలవారు ఆరోపిస్తున్నారు.

మాదక ద్రవ్యాలకు సంబంధించిన నేరాలు, అవినీతి దేశంలో పెచ్చరిల్లిపోతోంది. దీని ఫలితంగానే ఎన్నో హత్యలు జరుగుతున్నాయి. క్రిస్టియన్ డెమొక్రాట్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి డానిలో బారిల్లెస్‌ను కడచిన ఆగస్టులో ఎవరో దుండగులు కాల్చి చంపారు.

మాదక ద్రవ్యాల అక్రమ రవాణాతో సంబంధం వున్న ప్రభుత్వాధికారులు, పార్టీ ప్రముఖుల పేర్లను బయటపెట్టగలనని ప్రకటించిన కొద్దిరోజులకే బారిల్లెస్ దుండగుల తుపాకీ గుళ్ళకు నేలకు ఒరిగాడు. గ్వాటెమాలా భవిష్యత్తుకు పెద్ద ప్రమాదం మాదక ద్రవ్యాల అక్రమ వ్యాపారమేనని ఒక పాశ్చాత్య దౌత్యవేత్త పేర్కొన్నారు. మాదక ద్రవ్యాల దొంగ వ్యాపారులకు గ్వాటెమాలా చక్కని స్థావరంగా తయారయింది. పసిఫిక్ తీరంలో ఈ వ్యాపారులకు దాదాపు చేయి చిన్నతరహా విమానాశ్రయాలు వున్నాయి. కాగా కడచిన రెండు సంవత్సరాలుగా కొలంబియా నుంచి అమెరికాకు కొకెయిన్ అనే మాదక ద్రవ్యాన్ని అక్రమంగా రవాణా చేయడానికి గ్వాటెమాలా 'విడిది'గా వాడుకొంటున్నారు.

గ్వాటెమాలాలో ఈ మాదక ద్రవ్యాల అక్రమ వ్యాపారుల మద్దతుతో జరుగుతున్న హత్యలకు భద్రతాదళాలే బాధ్యులని మానవ హక్కుల సంఘాల వారు చెబుతున్నారు. పోలీసు బలగంలోను, సాయుధ బలగాలలోను అవినీతి పెచ్చరిల్లినప్పుడు జరిగే పరిణామాలే యివి!

ప్రపంచంలో 271మంది కోటీశ్వరులు!

జపాన్‌కు చెందిన యోషియాకి సుత్సుమీ ప్రపంచంలో ధనవంతుడని "ఫోర్బెస్" మేగజైన్ వెల్లడించింది.

ప్రపంచంలో ఈ ఏడాది 271 మంది కోటీశ్వరులు వున్నట్లు ఈ పత్రిక తెలియజేసింది. గత ఏడాది 226 మంది కోటీశ్వరుల పేర్లను ఈ పత్రిక ప్రచురించింది. అంటే ఈ ఏడాది మరో 45 మంది కోటీశ్వరులు ఈ పత్రిక జాబితాలో చేరారన్న మాట! ఈ ఏడాది జాబితాలో అమెరికన్ కోటీశ్వరుడు డోనాల్స్-జె-ట్రంప్ పేరు లేకపోవడం విశేషం! అయినా కూడా ప్రపంచంలోని కోటీశ్వరులలో ఎక్కువమంది అమెరికాలోనే వున్నారు. అమెరికాలో వ్యక్తిగత కోటీశ్వరులు 62 మంది వుండగా, 100 కోట్ల డాలర్ల పైబడి ఆస్తులు వున్న కుటుంబాలు 37 వరకూ వున్నాయి.

పశ్చిమ జర్మనీలో 38 కుటుంబాలు కోట్లకు పడగలెత్తాయని వీరి తలసరి ఆదాయం జపాన్, లేదా అమెరికన్ కోటీశ్వరుల ఆదాయం కన్నాఎక్కువగా వుందని ఫోర్బెస్ వ్రాసింది.

జపాన్ కోటీశ్వరుడు యోషియాకీ సుత్సుమీ వరుసగా వాల్జనసారిగా ఈ ఏడాది కూడా ప్రపంచ కోటీశ్వరుల జాబితాలో మొదటిస్థానంలోనే వున్నారు. ఆయనకు సొంత రైలుమార్గాలు, విహారయాత్రా స్థలాలు, హోటళ్లు వంటివి అనేకం వున్నాయి. ఆయన ఆస్తి 1600 కోట్ల డాలర్లు వుంటుందని 'ఫోర్బెస్' అంచనా వేసింది. కడచిన 12 మాసాల కాలంలో ఆయన ఆస్తి 100 కోట్ల డాలర్లు పెరిగింది.

సుత్సుమీ తరువాత స్థానం జపాన్‌కు చెందిన మాజీ ఆర్థికశాస్త్ర ఆచార్యుడు తయుకి షిరో మోరీకి లభించింది. మోరీ ఆస్తి విలువ 1460 కోట్ల డాలర్లు.

మూడవ స్థానం అమెరికాకు చెందిన చిల్లర దుకాణాల సముదాయాల అధిపతి శామ్ వాల్టన్‌కు దక్కింది. వాల్టన్ కుటుంబానికి 1989లో 870 కోట్ల డాలర్ల ఆస్తి వుండగా, 1990లో అది 1330 కోట్ల డాలర్లకు పెరిగింది. అమెరికాకు చెందిన డ్యూపోంట్ కుటుంబం 1000 కోట్ల డాలర్ల ఆస్తితో వాల్టన్ స్థానంలో వుంది.

డయల్ చేస్తే చాలు! బూతు చిత్రాలు!!

"మీ యింట్లో "హోమ్ కంప్యూటర్, మోడెమ్"లు వున్నాయా? వుంటే ఫోనులో ఫలానా నంబరు డయల్ చేయండి! మీరు మరుక్షణంలో బూతు కథలు, బూతు బొమ్మలు, మీ కంప్యూటర్‌లోను, మోడెమ్‌లోను ప్రత్యక్షమవుతాయి" - న్యూజిలాండ్‌లోని వెల్లింగ్‌టన్ ప్రాంతంలో కొన్ని సంస్థలు చేస్తున్న ప్రకటనయిది.

తల్లి, దండ్రులు యిళ్లల్లోలేని సమయంలో పిల్లలు ఈ నంబర్లకు ఫోనుచేసి తమ కంప్యూటర్ తెరమీద బూతు బొమ్మలను తెప్పించుకుని చూసి ఆనందిస్తున్నారట! ఈ బెడదను ఎలా నివారించడమా అని తల్లిదండ్రులు యిప్పుడు కలవరపడిపోతున్నారు. చందా కడితే సేవ చేయడానికి కొన్ని సంస్థలు ముందుకు వస్తున్నాయి. కాని శిక్షకుల వయస్సును గురించి యిది పట్టించుకోవడం లేదు. ఓలిఫోన్‌ద్వారా ప్రపంచంలో ఎక్కడి నుంచయినా బూతు చిత్రాలను (బ్లూ ఫిల్మ్స్) నేరుగా హోమ్ కంప్యూటర్‌లలోకి ప్రసారం చేయాలనుకోవచ్చునట! దీనితో వీటిని అదుపు చేయడం కస్టమ్స్‌వారికి కూడా కష్టమవుతోంది.

సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన కొద్దీ కొత్త కొత్త సమస్యలు ఉత్పన్నం అవుతూనే వున్నాయి. వాటిలో యిది ఒకటి!

గర్భస్రావం చేస్తే పదేళ్ళ శిక్ష !

గర్భస్రావాన్ని చట్టసమ్మతం చేస్తూ పలు దేశాలు చర్యలు తీసుకొంటూ వుంటే అమెరికాలోని కొన్ని రాష్ట్రాలు, ముఖ్యంగా పెన్సిల్వేనియా, లూజియానా వంటి రాష్ట్రాలు చాలా కఠినమయిన చట్టాలను అమలులో పెడుతున్నాయి.

లూజియానా రాష్ట్ర శాసనసభ మొన్న ఆమోదించిన ఒక కొత్త చట్టాన్ని ఆమోదించింది.

మానభంగం, తల్లి ప్రమాద స్థితిలో వుండటం వంటి సందర్భాలలో మినహా గర్భస్రావాన్ని ఈ చట్టం నిషేధిస్తోంది. గర్భస్రావాలను చేసే వైద్యులకు పది సంవత్సరాల కఠిన కారాగారవాసాన్ని లక్ష డాలర్ల జరిమానాను విధిస్తారు. అయితే గర్భస్రావం చేయించుకున్న మహిళలపై మాత్రం ఎలాంటి చర్యనూ తీసుకోరు. యిలాంటి కఠినమయిన నిషేధం యింతవరకు ఒక్క పెన్సిల్వేనియా రాష్ట్రంలోనే వుంది.

-వి.ఆర్.

అన్నవరం స్వామి పాటల కేసెట్లు

అన్నవరం, జులై 16: (నవవార్త): శ్రీ వీరవెంకట సత్యనారాయణస్వామి దేవస్థానములో శ్రీ సత్యనారాయణస్వామివారి పాటల కేసెట్లు ఈ నెల 24 విడుదల చేస్తామని శ్రీ డి.వి. కృష్ణమూర్తి (డిప్యూటీ కమీషనర్) వంశపారంపర్య ధర్మకర్త శ్రీ ఐ.వి. రామకుమార్ 'ఆంధ్రపత్రికకు' ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. శ్రీ స్వామివారి మీద 8 పాటలు రికార్డింగ్ జరిగిందని, 4 పాటలు ప్రముఖ ప్రఖ్యాత సినీగాయకుడు బాలమురళీకృష్ణ, జానకి 4 పాటలు పాడగా రికార్డు చేసామన్నారు. రచన మాడుగుల నాగఫణిశర్మ సంగీతం పుహేందిల ఆధ్వర్యంలో రికార్డింగ్ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ స్వామి శతజయంతి ఉత్సవాలు ఈ నెల 18వ తారీఖునుండి 24వ తారీఖువరకు అత్యంత వైభవంగా జరుగునని ఈ ఉత్సవాలకు ఉప రాష్ట్రపతి శంకర్ దయాళ్‌శర్మ హాజరు అగునని, రాష్ట్ర మంత్రులు దేవాదాయ ధర్మాదాయ శాఖామంత్రి శ్రీ మాగంటి రవీంద్రనాథ్‌చౌదరి, కమీషనర్ శ్రీ పార్థసారథి హాజరు అగునని ఆయన తెలియచేసారు. ఈ కార్యక్రమములకు విద్యుత్ దీపాలంకరణతోను, మంగళవాయిద్యములతోను, బ్రాహ్మణుల వేదపఠనములతో ఈ ఉత్సవములు బాగా కనీవినీ ఎరగని రీతిలో జరుగుతాయని, కాటేజీలు కట్టటకు మొదలగు అభివృద్ధి కార్యక్రమములకు భక్తులకు అనుకూలమైన వసతులు కల్పించటానికి రు. 30 లక్షలు ఖర్చు అవుతోందని ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డి.వి. కృష్ణమూర్తి ఆలయధర్మకర్త శ్రీ ఐ.వి. రామకుమార్ తెలియజేసారు.

ముంగండ-అవిడిరోడ్డు మరమ్మత్తులకు వినతి

అంబాజీపేట, జులై 16: (నవవార్త): ముంగండ నుంచి అవిడిరేవుకి గల రోడ్డు 15కి. మీ. రోడ్డు భవనముల శాఖ తమ అధీనములోకి తీసుకొని 10 సం.పైగా అయింది.

ముంగండ నుంచి 8కి.మీ.వరకు రోడ్డు చాలా అస్తవ్యస్తముగా తయారై నడుచుటకు కూడా యోగ్యముగా లేదు. రాజోలు డిపో వారు, ఈ ప్రాంతపు ప్రయాణీకుల యిక్కట్లు దృష్టిలో పెట్టుకొని, రాజమండ్రికి బస్సు సౌకర్యము కలుగచేశారు.

ఇటీవల కురుస్తున్న వర్షముల వల్ల రోడ్డుపాడై, వాహన చోదకులకు యిబ్బంది ఏర్పడి ఆ బస్సును మార్చివేశారు.

రోడ్డు భవనముల శాఖ, తుపాన్ సహాయనిధి నుంచి ఎక్కువ మొత్తములలో ముంగండ- అవిడిరోడ్డుకి గ్రాంట్లు యిచ్చి ప్రయాణీకుల యిక్కట్లు తొలగించాలని, పి. గన్నవరం మండలి అధ్యక్షులు శ్రీ తల్లా బిందుమాధవరావు కోరుచున్నారు.

సమస్యలు అధికారులకు తెలుపుతున్నా:బత్తిన

ముమ్మిడివరం, జులై 16: (నవవార్త): తూర్పుగోదావరిజిల్లా ఐ.పోలవరం మండలంలోని సమస్యలను తెలుసుకుంటూ తాను సంబంధిత అధికారుల దృష్టికి ఎప్పటికప్పుడు తెలియజేస్తున్నట్లు ముమ్మిడివరం శాసనసభ్యుడు శ్రీ బత్తిన సుబ్బారావు గురువారం నాడు జరిగిన మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశంలో సర్పంచ్‌లకు తెలియజేసారు. అవసరమైతే ముఖ్యమైన రహదారులను ప్రపంచ బ్యాంకునిధులతోనైనా మెరుగుపర్చాలని సంబంధిత అధికారులను కోరినట్లు బత్తిన తెలియజేసారు. మండలంలోని జి. మూలపాలం, కొమరగిరి, కేశనకుర్రు, ఎదుర్లంక గ్రామాలకు మంచినీటి పథకములకై కృషిచేస్తున్నట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండ పారిజనవాడలోని విద్యుత్ సౌకర్యమునకు సంబంధిత అధికారులతో చర్చించడం జరిగిందని త్వరలో పరిశీలించి సమకూర్చగలమని హామీ ఇచ్చారు.

మండలాధ్యక్షుడు శ్రీ భూపతి రాజు సుబ్బరాజు అధ్యక్షతన జరిగిన మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశంనకు శ్రీ బత్తిన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

సైన్స్-సైన్స్

మనకు తెలియని మన విషయాలు!

ఆశ్చర్యపోవచ్చుకాని మనగురించి మనకే తెలియని అద్భుతాలు ఎన్నో ఉన్నాయి. కొన్నింటిని తెలుసుకున్నా చాలు మనదేహం ఎంత గొప్ప యంత్రమో తెలుస్తుంది.

* ఆరోగ్యవంతంగా ఉండే సగటు మనిషి శరీరంలో 10 గాలన్ల నీరు ఉంటుంది. ఒక గాలన్ అంటే 3.79 లీటర్లు.
* మనిషి మెదడులో 10 బిలియన్‌ల నాడీకణాలు ఉంటాయి. వీనిని మించిన ఎలక్ట్రానిక్ కంప్యూటర్ ఇంతవరకూ ఏదీలేదనే చెప్పాలి.
* 70 ఏళ్ల వయస్సు వచ్చేనాటికి ఒక వ్యక్తి 105 పవుండ్ల బరువుగల చర్మాన్ని కోల్పోతాడని అంచనా. 1.5 మిలియన్‌ల వెంట్రుకలు రాలిపోతాయి!
* మనదేహంలోని క్రొవ్వుతో 65 కిలోల బరువుతూగే 7 సబ్బులి



ళ్లను రూపొందించవచ్చు. అలాగే మన శరీరంలో దొరికే భాస్వరంతో 2200 అగ్గిపుల్లలకు మందు రాయవచ్చు.

* ప్రపంచ జనాభా మొత్తం ఒకేసారి గొంతువిప్పితే ఆ శక్తితో ఒక చిన్నసైజు పవర్ హౌస్ తయారవుతుంది. మనదేహంలోని విద్యుచ్ఛక్తితో 25 వాట్ల బల్బును అతి తేలికగా వెలిగించవచ్చు.
* మన రక్తంలో 25 కోట్ల ఎర్రరక్తకణాలు ఉన్నాయి. వీటిని గనుక వరుసగా పరిస్తే 3065 చదరపు మైళ్ల స్థలం కావలసి ఉంటుంది.
* మన కన్ను చాల సున్నితమైనది. అయినా అత్యంత శక్తివంతమైనది. రాత్రిపూట ఒక కొండను ఎక్కి 50 మైళ్ల దూరంలోంచి వెలిగించిన అగ్గిపుల్లనుసైతం మన కన్ను చాల సులభంగా గుర్తించగలుగుతుంది. ఒక నిమిషంపాటు చిమ్మచీకటిలో ఉంటే మన కన్ను సున్నితమై మామూలుగా చూచేదానికన్నా 10 రెట్లు ఎక్కువ శక్తితో చూస్తుంది. 40 నిమిషాల తరువాత అయితే 25,000 రెట్లు సున్నితంగా తయారవుతుంది. అదీ మనకంటికి ఉన్న శక్తి.
* మనిషి గుండె పిడికెడంత ఉంటుంది. కాని అది 70 ఏళ్లకు 27 కోట్ల లీటర్ల రక్తాన్ని పంపు చేయగలుగుతుంది. ఈ 70 ఏళ్ళలో మనిషి రక్తం $8X10^7$ కిలో మాటర్ల దూరం ప్రయాణం చేస్తుంది. ఇది సూర్యుని వ్యాసార్థంకన్నా $7X10^7$ రెట్లు ఎక్కువ. ఈ మొత్తంకాలంలో గుండె హీనపక్షం 270 కోట్లసార్లు కొట్టుకుంటుంది.
* మనిషి గొంతులో రద్దీ ఎక్కువ. ఇంత రద్దీని భరించే ట్రాఫిక్ సెంటర్ ప్రపంచంలో మరెక్కడా ఉండదు.
* మనం తుమ్మినప్పుడు వెలువడే గాలి వేగం గంటకు 103.6 మైళ్లు. అంటే తుఫాన్ వేగమన్నమాట.

ఇవి కొన్ని విషయాలు మాత్రమే. ఇవి ఎంతోమంది ఇంతకుముందే చర్చించి ఉండవచ్చు. అయినా మళ్లీ గుర్తుచేసుకోవడం అవసరం. మనిషిలో ఇంతశక్తి ఉందా అని తెలుసుకుని ఆశ్చర్యపోయి, ఈ విషయాన్ని మరచిపోవడం తమాషాగా ఉంటుంది. మొత్తానికి మనిషి అంతులబట్టని ఒక రహస్యం.

- డాక్టర్ బాబు

రు. 10 లక్షలతో ప్రింటింగ్ ప్రెస్

తిరుపతి, జులై (నవవార్త): శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయంకు చెందిన కరెస్పాండెంట్ కోర్సుల ప్రచురణల ముద్రింపు యంత్రంకై రు. 10 లక్షల వ్యయంతో అత్యాధునిక టెక్నాల జీచే ప్రింటింగ్ ప్రెస్‌ను నెలకొల్పామని డైరెక్టర్ శ్రీ జగదీశ్వరరెడ్డి తెలిపారు.

మురికివాడఅభివృద్ధికై రు.1.5 లక్షలు

తిరుపతి, జులై (నవవార్త): పట్టణంలో మురికివాడ అభివృద్ధికై రు. 1.5 లక్షలతో కుమ్మరతోపు, యశోదనగర్, మురికినేనిగుంట, కొత్తపల్లి ప్రాంతాలలో లైట్లు వేసే కార్యక్రమం, మురికి కాలువల నిర్మాణం చేపట్టామని పుర పాలక సంఘ కమీషనర్ శ్రీ వీరయ్య తెలిపారు. కెనడీనగర్, శాంతినగర్, ఎన్.జి.ఓ. కాలనీ, ఎక్స్ మిలిటరీ వాండ్ల కాలనీ, టి.పి. ఏరియాలో 8 పాఠశాలల భవన నిర్మాణం పనులు చురుకుగా సాగుతున్నాయని ఆయన తెలిపారు.

ఆదాయపుపన్ను శాఖ ప్రజాచైతన్య కార్యక్రమం

తిరుపతి, జులై 16: (నవవార్త) : ఆదాయపుపన్ను చట్టాల నియమ నిబంధనల గురించి ప్రభుత్వ ఉద్యోగులు, వ్యాపారస్తులు, ప్రజలకు తెలియచెప్పటానికి స్థానిక ఆదాయపుపన్ను శాఖ ఇటీవల ఇక్కడ మయూరా హోటల్‌లో ఒక సమావేశం ఏర్పాటు చేసింది.

పన్నులు సకాలంలో సక్రమంగా చెల్లించడంవల్ల ప్రయోజనాల గురించి తెలియచెప్పడానికి ఆదాయపుపన్ను శాఖ పెద్దయెత్తున కార్యక్రమం ప్రారంభించిందని ఆదాయపుపన్ను శాఖా కమీషనర్ శ్రీ మిశ్రా చెప్పారు. సమావేశంలో డిప్యూటీ కమీషనర్ శ్రీ అరవీంద్రనాథ్, తిరుపతి ఐ.టి.ఒ. శ్రీ సి. వెంకటేశ్వరరావు, డిప్యూటీ కమీషనర్ శ్రీ ఓంకారేశ్వర ప్రసంగించారు.

టి.టి.డి. ఆధ్వర్యంలో రోడ్ల నిర్మాణం

తిరుపతి, జూలై (నవవార్త): టి.టి.డి. అధికార భవనంలోని ఇంజనీరింగ్ శాఖలో ఎస్.ఇ. పోస్టు ఖాళీగా వుంది. ఇ.ఇ.గా పనిచేస్తున్న శ్రీ ఆంజనేయులు నాయుడును ప్రమోషన్‌పై ఈ పదవిలో నియమించారు. ఈ విషయాన్ని శ్రీ ఆంజనేయులు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి పట్టణాభివృద్ధికై తిరుపతి మున్సిపాలిటీ, తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ ఎంపిక చేసిన 9 రోడ్లలో ఏడింటిని టి.టి.డి. ఆధ్వర్యంలో నిర్మించటం జరిగిందని ఆయన అన్నారు.

నూతన కార్యవర్గం

తిరుపతి, జూలై 16: [నవవార్త] : ఎ.పి.ఎస్. ఆర్.టి.సి. మినిస్టీరియల్ స్టాఫ్ అసోసియేషన్ తిరుపతి శాఖ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం జరిగింది.

ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శ్రీ నరసింహమూర్తి, ఉపాధ్యక్షులుగా శ్రీ టి.సి. రాము, ప్రధాన సలహాదారుగా శ్రీ సూర్యనారాయణ, కార్యదర్శిగా శ్రీ కొండలరావు, కోశాధికారిగా శ్రీ జె. బాలగురునాథ్, ప్రచారకార్యదర్శిగా శ్రీ నరహరినాయుడు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా శ్రీ ఎస్.ప్రభాకర్, ప్రాంతీయ కమిటీ అధ్యక్షులుగా శ్రీ ఎం.వి. రెడ్డి, శ్రీ ఎస్. మధుసూదన్‌లు ఎన్నికైనారు.

విశాల భారతం

రసకందాయంలో పవార్, అంతులే యుద్ధం

బెంగుళూరులో కర్నాటక మాజీ ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణహెగ్డే భూమి కుంభకోణ వ్యవహారం ఒక కొలిక్కివచ్చి, ఆయన ప్రణాళికా సంఘం ఉపాధ్యక్ష పదవికి రాజీనామా చేయడం జరిగిందో లేదో అప్పుడే మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ శరద్‌పవార్ బొంబాయిలో భూమి కుంభకోణం సాగించారనీ, ఆయనను ప్రాసిక్యూట్ చేసేందుకు తనను అనుమతించాలనీ, మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఏ. ఆర్. అంతులే గవర్నరు శ్రీ సి. సుబ్రహ్మణ్యానికి విజ్ఞప్తి చేసినట్లు తాజా వార్తలు తెల్పుతున్నవి. తీరా అంతులేకి, పవార్‌పై అట్లా అంతులేని కోపం అమాంతం ఎందుకు వచ్చింది చెప్మా అని ఆలోచిస్తే ఇందిరాగాంధీ ప్రతిభా ప్రతిష్ఠాన్‌కు సంబంధించి, అంతులే సాగించిన నేరాలను విచారించేందుకు ఒక స్పెషల్ జడ్జిని నియమించాలని మహారాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించటమే అందుకు ప్రోద్బలం చేసిందని ఇట్టే గ్రహించవచ్చు. "ఇందిరాగాంధీ ప్రతిభ ప్రతిష్ఠాన్" వ్యవహారం వలననే, 1982 జనవరిలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా శ్రీ అంతులే వైదొలగవలసివచ్చింది.

ముఖ్యమంత్రి పవార్‌పై ఇట్లా అంతులే, వ్యతిరేకోద్యమం ప్రారంభించడంలో పవార్ అనుచరవర్గం పూరుకొంటుందా? అంతులేను పార్టీ నుంచే సస్పెండ్ చేయాలని కోరుతూ కాంగ్రెస్ (ఐ) లెజిస్లేచర్ పార్టీవారు సంతకాల ఉద్యమం ఒకటి ఉవ్వెత్తున ప్రారంభం చేశారు.

ప్రయివేటు పర్యటనకు లోక్‌సభ మాజీ సభాపతి కాంగ్రెస్ (ఐ) ప్రధాన కార్యదర్శి, శ్రీ బలరామ్ ఝాఖర్ బొంబాయి వచ్చినప్పుడు కాంగ్రెస్‌వాదులు ఆయన మలబార్ హిల్ ప్రాంతంలో బస చేసిన భవనం వద్ద మూగారు. ముఖ్యమంత్రికి వ్యతిరేక ప్రచారం నిష్ప్రయోజనం అనీ, పార్టీ లెజిస్లేచర్ పవార్‌కే గట్టి మద్దతుగా నిలిచారని, అధిష్టాన వర్గానికి సృష్టీకరించడమే వారు చేపట్టిన సంతకాల ఉద్యమం లక్ష్యం అని గ్రహించవచ్చును. శరద్‌పవార్ వ్యతిరేకమైన అర్థంపర్థం లేని కూతలు ప్రయోజనశూన్యమైన చౌకబారు ప్రలాపాలని గ్రహించాలని మహారాష్ట్ర కాంగ్రెస్ (ఐ) శాసన సభ్యులు ఘంటాపథంగా ప్రకటిస్తున్నారని యీ సంతకాల ఉద్యమం ప్రత్యక్షంగా సూచిస్తున్నది.

50 మంది పైగా ఎం.ఎల్.ఎలు విజ్ఞప్తి పత్రాలపై సంతకాలు చేశారని, అభిజ్ఞవర్గాలు తెల్పాయి. సహాయ మంత్రులు శ్రీ రంజిత్ దేశ్‌ముఖ్, శ్రీ ఛేడీలాల్ గుప్తా, మాజీ మంత్రి శ్రీ దత్తా మేఘే, శ్రీ ప్రభాకర్, ధార్కర్ ఎం.ఎల్.సి., యీ సంతకాల ఉద్యమం సాగిస్తున్నారు. శ్రీ జాకర్ సహ్యాద్రిలో (మలబార్ హిల్‌లోని రాష్ట్ర ప్రభుత్వం అతిథి గృహం) కాంగ్రెస్ వాదులతో మంతనాలు జరిపారు.

బొంబాయిలోని 285 "ప్లాట్"ల "డీ రిజర్వేషన్" వ్యవహారంలో శ్రీ శరద్‌పవార్ అవినీతి చర్యలకు పాల్పడ్డారని ఆరోపణలపై ఆయనను ప్రాసిక్యూట్ చేయటానికి అనుమతించాలనీ, శ్రీ అంతులే కంటేముందే జనతాదళ్ నాయకులు నాసిక్‌రావు తిర్పుడే విశ్వాసరావు పాటిల్ గవర్నర్‌ను అభ్యర్థించి వున్నారు ఇప్పుడు వారి వాదనతో అంతులే గొంతు కలిపారు!

నిర్మాణానికి 4 కోట్లయితే మరమ్మతులకు 7 కోట్లయింది

ప్రభుత్వనిధులు దుర్వినియోగం విషయంలో పెద్దగా ఎవరూ ప్రతిస్పందించరు. అయితే నైతిక విలువలు మాత్రం ఎప్పుడూ 'ప్రభుత్వానికి ఎదురు సవాలుగానే నిలుస్తాయి.

అయితే ఒక బ్రిడ్జి నిర్మాణంకంటే దానికి జరిగిన మరమ్మతులకు రెట్టింపు వ్యయం అయిందని తెలిస్తే ఎవరయినా 'ఔరా' అనుకోక మానరు. అటువంటి కుంభకోణమే 'తానే' వంతెన విషయంలో జరిగింది. ఈ వంతెన నిర్మాణానికి 4 కోట్ల 48 లక్షలు వ్యయంకాగా, మరమ్మతులకు 7 కోట్ల రూపాయలు వ్యయం అయ్యాయి. ఇది ప్రభుత్వం వివరణ.

బొంబాయి సమీపంలో ఉన్న తానేవద్ద నిర్మించిన ఈ వంతెనకు ఇన్ని కోట్ల రూపాయలు వ్యయంచేసినప్పటికీ నిర్మాణంలోనయినా కూలిపోయే ప్రమాదం ఉందని నిపుణులు అంటున్నారు. అయినా అర్థికభారం మంత్రుల కుటుంబభారంతోపాటు నెత్తికెత్తుకున్న ప్రజలు మాత్రం ప్రమాదం సంగతి తెలియక హుషారుగా అలానడిచిపోతూనే ఉన్నారు.

ఘనత వహించిన ఈ ఉదంతాన్ని మహారాష్ట్ర ప్రజాపనులశాఖ మంత్రి శ్రీ ఎల్. పాండంకర్ సాక్షాత్తూ శాసనసభలో అంగీకరించారు. అవకతవకలు జరిగాయని చెప్పారు. అయితే ఈ వ్యవహారంలో భారీఎత్తున అవినీతి జరిగిందని కాంగ్రెస్ (ఐ) శాసనసభ్యుడు శ్రీ సుశీల్‌సింధే చేసిన ఆరోపణలను మాత్రం మంత్రి ఖండించారు.

వంతెనకు ఏర్పాటుచేసిన గిర్డర్లు బలహీనంకావడంతో మరమ్మత్తులు చేపట్టడం తప్పనిసరి అయిందని, వంతెన నిర్మాణంలో జర్మనీ, అమెరికాలో వినియోగించే కాంక్రీట్‌ని వినియోగించడం జరిగిందని మంత్రి వివరించారు.

హెగ్డే, దేవీ లావాదేవి!

హర్యానా ముఖ్యమంత్రిగా దేవీలాల్ ఔతాలా తిరిగి గద్దె నెక్కడంలో ప్రణాళికా సంఘం మాజీ ఉపాధ్యక్షుడు రామకృష్ణహెగ్డే పాత్ర ఉందా? ఉంటే టెలిఫోన్ టాపింగ్ ఉదంతంలో హెగ్డేపై దర్యాప్తుపెట్టడంలో ప్రధాన పాత్ర వహించిన ఉప ప్రధాని దేవీలాల్ పుత్రరత్నానికి మద్దతు ఇవ్వడంలో ఆంతర్యమేమిటి? కుల్‌దీప్ కమీషన్ నివేదిక అంశమే దీనికి కారణంగా కనిపిస్తోంది. హెగ్డేను విమర్శల వర్షంలో ముంచెత్తిన దేవీలాల్, చంద్రశేఖర్‌లు కమీషన్ నివేదిక ప్రకారం హెగ్డే దోషి అని తేలినా కిమ్మనకుండా ఉండడం విశేషం. అంతేకాక కుల్‌దీప్‌పై దర్యాప్తు మూసివేత చేయడానికి కూడా దేవీలాల్ ముందుకు వచ్చినట్లు తెలుస్తోంది. అందుకు ప్రతిఫలంగా హెగ్డే 'దేవ పుత్ర'కు మద్దతు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇలా పరస్పర సహాయ సహకారాల్లో మరో మెట్టుగా, హెగ్డే మద్దతుదారులకు రెండు కీలకమైన పదవులు కూడా దక్కాయి.

కర్నాటక యూనిట్ జనతా అధ్యక్షుడుగా జె.హెచ్. పటేల్‌ను, డి.ఆర్. జీవరాజ్ అల్వాను వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నుకున్నారు.

ఇక లొమ్మయ్ విషయానికొస్తే దేవీలాల్, ఆయన పుత్రుడు ఔతాలా చేతిలో మనిషి. ప్రధాని వి.పి.సింగ్ అధ్యక్షుడైపోతే కాదని లొమ్మయ్‌కు అధ్యక్షత పదవి దక్కడం దేవీ చలువే. పరస్పర ప్రయోజనాలకోసం దేవీలాల్, హెగ్డేలు చేస్తున్న రాజకీయాలను వి.పి. సింగ్ ప్రేక్షకుడిలా నిస్సహాయంగా చూస్తుండవలసి వచ్చింది. పార్టీలోని సభ్యులు ఒకరిపై ఒకరు బురద జల్లుకుంటూ పార్టీపట్ల ప్రభుత్వం పట్ల వ్యతిరేకతను పెంచేలా చేస్తుండగా ఈ పర్యవసానాన్ని చెప్పి, పరిస్థితిని చక్కదిద్దగలిగిన సామర్థ్యత ప్రధానిపై ఉంది. ఒక పక్క కొన్ని అంశాలపై జనతా పరివారంలో గందరగోళం నెలకొంటే మరోవైపు నాయకులు సంధిస్తోంది. ప్రభుత్వానికి ముప్పు ఎచ్చేటి, దాని ప్రధాన వ్యవస్థాపకుడు జనతాదళ్ నుండే అని ఘంటాపథంగా చెప్పుతోంది. వి.పి.సి. చెప్పినట్లుగానే ముప్పు హౌతాలా రూపంలో వచ్చిపడింది.

శ్రీలంక నుంచి మళ్ళీ తమిళుల వలస ప్రారంభమయింది. జూలై 13వ తేదీ నాటికి 20 వేలమంది భారత్‌కు చేరుకున్నారు. కడచిన శుక్రవారంనాడు రామేశ్వరంవద్ద పడవలో తీరాన్ని చేరుకుంటున్న శ్రీలంక తమిళులను ఈ ఫోటోలో చూడవచ్చు.

సినిమా సినిమా సినిమా

షూటింగ్ పూర్తి; ఆగస్టు 10 విడుదల 'పుట్టింటి పట్టుచీర'

హిందీలో విజయవంతమైన చిత్రాలను అందించిన ప్రముఖ నిర్మాత ఎ. కృష్ణమూర్తి తొలిసారి తెలుగులో నిర్మిస్తోన్న 'పుట్టింటి పట్టుచీర' షూటింగ్ పూర్తయి డబ్బింగ్ దశలో వుంది. చాలాకాలం త

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములెల్లన్

ఆంధ్రపత్రిక

శివశంక శంభుప్రసాద్
సంపాదకులు : 1938-1972

విజయ పథంలో విలువలు!

ప్రధాని విశ్వనాథప్రతాప్‌సింగ్ రాజీనామా సంకల్ప విరమణకు దారితీసిన పరిణామాలు మన జాతీయ రాజకీయాల నైతిక పునాదులు గట్టిపడుతున్నాయనుకోవడానికి ఆస్కారం కలిగించాయి. ప్రధాని ఎక్కు... 'న రాజీనామా అస్త్రం సత్ఫలితాలనిస్తున్న సూచనలు గోచరిస్తున్నాయి.

నేషనల్‌ఫ్రంట్ భాగస్వామ్యపక్షాలు, ఫ్రంట్ ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్న బి.జె.పి., వామపక్షాలు వి.పి. సింగ్ కొనసాగాలని ఒక్క కంఠంతో కోరడం నైతిక రాజకీయాలకు లభించిన ఘన విజయంగా పరిగణించవలసి ఉంటుంది. ఫ్రంట్ భాగస్వామ్యపక్షాల అధ్యక్షవర్గ సమావేశం ప్రధానికి సంపూర్ణమైన మద్దతు ప్రకటించడంతోబాటు నైతిక, ప్రజాస్వామికమూల్యాల విషయంలో ఎంతమాత్రం రాజీపడవద్దని ఆయనకు సూచించడం గమనించవలసిన అంశం. అంతేకాదు, ఎంతగానో నచ్చజెప్పిన మీదట రాజీనామా సంకల్పాన్ని విరమించుకున్న వి.పి. సింగ్, చౌతాలా సంగతి తక్షణమే తేల్చవలసిందని జనతాదళ్ తాత్కాలిక అధ్యక్షుడు ఎస్.ఆర్. బొమ్మయ్‌ని కోరడంకూడా మెచ్చదగిన అంశమే. ప్రధాని రాజీనామా యోచనను మానుకోవడంతో సమస్య సమసిపోయిందని సంబరపడిన ఉపప్రధాని దేవీలాల్, ఆయన ముద్దుల తనయుడు చౌతాలా విలువల రాజకీయాల అమృతభాండాన్ని నేలకుకొట్టి తునాతునకలు చేసి వికృత వికటాట్టహాసం చేయడానికి ఆస్కారం కలగబోదని వి.పి.సింగ్ వైఖరినిబట్టి వెల్లడి అవుతున్నది.

ఈ సంపాదకీయం వ్రాస్తున్న సమయానికి సంక్షోభ సాగర మథనం పరిసమాప్తికాలేదు. ఉప ప్రధాని దేవీలాల్‌ను ఒప్పించి చౌతాలాను మళ్లీ గద్దెదింపించేందుకు జనతాదళ్ వెద్దలందరూ ఓపికగా ప్రయత్నిస్తూ ఉన్నారు. అభినవధృతరాష్ట్రుడు తనయుడి రాజ్యత్యాగానికి ససేమిరా అంగీకరించడంలేదు. అయితే చౌతాలా మళ్లీ రాజీనామా చేయడమో లేక గవర్నర్‌చేత రాష్ట్రపతిపాలనకు సిఫారసు చేయించే ఏర్పాటేదైనా జరిగితే గాని జనతాదళ్ దేవదానవ సమరంలో విలువల రాజకీయాల వేల్పులకు సంపూర్ణ విజయం లభించినట్టు కాదు.

ఇదిలా ఉండగా, హర్యానా ముఖ్యమంత్రిగా ఓంప్రకాశ్‌చౌతాలా పునఃపట్టాభిషేక నాటకంలో ప్రధాని వి.పి. సింగ్‌కు ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గాని ఎటువంటి సంబంధం లేదనీ, ఆయనకు తెలియకుండానే ఉపప్రధాని ఈ నాటకాన్ని నడిపించారని రుజువు అవుతున్నది. ముఖ్యమంత్రి పదవికి రాజీనామా సమర్పించవలసిందిగా ప్రధాని విశ్వనాథప్రతాప్‌సింగ్ తనను ఆదేశించలేదని ప్రధాని ఆ విధంగా కోరుతున్నట్లు 'తావూ'యే తనతో అన్నారని హర్యానా మాజీ ముఖ్యమంత్రి బనారసీదాస్‌గుప్తా స్పష్టం చేశారు.

ఉపప్రధాని దేవీలాల్ మితిమీరిన పుత్రవ్యామోహంతో జరిపించిన చౌతాలా పునఃపట్టాభిషేక వర్యం ఒకవిధంగా మంచికే జరిగిందని భావించవచ్చు. గత ఏడు మాసాలుగా ఫ్రంట్ ప్రభుత్వానికి తలనొప్పిగా, దాని ప్రతిష్టకు భంగకరంగా, ప్రధాని విశ్వనాథప్రతాప్‌సింగ్ వరవుకు నష్టంగా పరిణమించిన ఉపప్రధాని దేవీలాల్ వ్యవహారం అటో ఇటో తేలిపోవడానికి అవకాశం కలిగింది. ఇంతకాలం జనతాదళ్ అంతరంగిక వ్యవహారంగానే పరిమితమౌతూ వచ్చిన దేవీలాల్ దుడ్డుకర్ర వ్యవహార శైలి ఇప్పుడు ఫ్రంట్ ప్రభుత్వ మనుగడకు, జాతీయ స్థాయిలో ఇప్పుడిప్పుడే గూడుకట్టుకొంటున్న విలువల ప్రాతిపదిక రాజకీయాలకు వెనుసవాలుగా పరిణమించింది. అందుచేత అటు ఫ్రంట్ భాగస్వామ్య పక్షాలు, ఇటు బి.జె. పి., వామపక్షాలు కూడా ప్రధాని వి.పి. సింగ్ కాళ్లకు అడ్డుపడుతున్న ఈ బండరాయిని బలంగా పక్కకు తొలగించే పనికి సమకట్టడం ఎంతైనా హర్షించదగిన పరిణామం. అంతే కాదు చౌతాలా గద్దె దిగకపోతే తాము మంత్రివర్గంలో కొనసాగబోమంటూ పరంపరగా రాజీనామాలు సమర్పించిన పదిహేనుమంది కేంద్రమంత్రులు ఈ ఘట్టంలో నైతిక రాజకీయ విజయవిలాసానికి ఎంతగానో దోహదపడుతున్నారని భావించవలసి వుంది. వారు రాజీనామా అస్త్రాలను అంతవాడిగా సంధించి వదిలివెట్టి ఉండకపోతే ఈ సంక్షోభం ఇన్ని రసవత్తరమైన మలుపులు తిరిగేదికాదు.

కాంగ్రెస్ పాలనలో విలువలు అడుగంటిపోయాయని, అవినీతి, అప్రజాస్వామిక రీతులు పరాకాష్ఠకు చేరుకొన్నాయని చెప్పి విలువల ప్రాతిపదిక రాజకీయాలను ప్రతిష్ఠిస్తామని వాగ్దానం చేసి కాంగ్రెసేతర పక్షాలన్నీ కనీవినీ ఎరుగని ఐక్యమత్యంతో ఫ్రంట్ ప్రభుత్వాన్ని నెలకొల్పుకున్నాయి. ఈ ప్రభుత్వానికి సరైన సారథిగా విశ్వనాథప్రతాప్‌సింగ్‌ను ఎన్నుకొని ఆయనకు కిరీటాన్ని తగిలించాయి. అయితే దేవీలాల్, చంద్రశేఖర్ వంటివారి అవరోధ ధోరణులు శృతిమించి విలువల ప్రాతిపదిక విధానాలకు తీవ్రమైన సవాలు ఎదురయింది. దేవీలాల్ కేంద్రమంత్రిగా బదులు 'ఉపప్రధాని'గా ప్రమాణస్వీకారం చేసిన క్షణం నుంచే విలువల ప్రాతిపదిక రాజకీయాలను ఎద్దేవా చేస్తూ ఉన్నారు.

ప్రధాని విశ్వనాథప్రతాప్‌సింగ్ విలువలకు ప్రాతినిధ్యం వహిస్తూ ఉండగా దేవీలాల్ విలువల వలువలు ఊడదీసే వర్గానికి ప్రతినిధిగా రుజువుపర్చుకుంటున్నారు. ఇప్పుడు కాంగ్రెసేతర పక్షాలన్నీ కలిసి విశ్వనాథప్రతాప్‌సింగ్‌కు వెన్నుదన్నుగా నిలిచాయి కాబట్టి దేవీలాల్ వర్గీయులు బుద్ధితెచ్చుకొని ప్రధాని చెప్పినట్లు నడచుకోవడానికైనా సిద్ధపడాలి. లేదా నెత్తిన కొంగువేసుకొని ఫ్రంట్ ప్రభుత్వం నుంచి నిష్క్రమించనైనా నిష్క్రమించాలి. ఈ రెండూ కాకుండా జనతాదళ్‌లో తమకున్న బలంతో ఫ్రంట్ ప్రభుత్వాన్ని పతనమొందించే విచ్ఛిన్నకర మార్గాన్ని వెదుక్కునే దుస్సాహసానికైనా ఒడిగట్టాలి. ఈ మూడు ప్రత్యామ్నాయాలలో వారు దేనిని ఎంచుకొంటారో కొద్ది రోజులలో తేలిపోతుంది.

వనమహోత్సవాలు అడవుల విధ్వంస కార్యక్రమాలు

అకాల వర్షాలు- అతివృష్టి- అనావృష్టి- తుపానులు- వరదలు- మండే ఎండలు- వంటి ప్రకృతి వైపరీత్యాలు పర్యావరణ సంక్షోభానికి చిహ్నాలే. భూమి మీద నివసించే ప్రాణికోటికి రక్షా కవచంలా పనిచేస్తున్న ఓజోన్ పొరకే రంధ్రాలు పడి క్షీణించే ప్రమాదమేర్పడింది. పర్యావరణ పరిరక్షణకు చెట్టు పెంచడం ముఖ్యమైన చర్య తుపానులు, వరదలు వల్ల ప్రకృతికంగా వచ్చే నష్టాలను పరిమితం చేయడానికి, తగ్గించడానికి అడవుల పెంపకం ఒక శాశ్వత చర్య. ప్రపంచ బ్యాంకు నుండి వచ్చే నిధులను యిటువంటి శాశ్వత చర్యలనిమిత్తం వినియోగించడం భావిరక్షణ చర్య కాగలదు. ఓజోన్ పొరను విధ్వంసం చేసే చిల్లుపడేసే క్లోరోఫ్లూరో కార్బనులనుండి పర్యావరణను పరిరక్షించేందుకు బాధ్యత వహించడంలో అభివృద్ధి చెందిన దేశాలకూ అభివృద్ధి చెందని దేశాలకూ మధ్య విపక్షతను పాటించుతున్న మాంట్రియల్ ప్రోటోకోల్స్‌లోని నిబంధనను యిప్పుడు సవరించినందున విపక్షతను తొలగించినందున భారతదేశం యిప్పుడు ఆ ప్రోటోకోల్ (ఒప్పందం) మీద సంతకం పెట్టవచ్చునీ పెట్టాలనీ అటవీశాఖ పర్యావరణ శాఖల కేంద్ర మంత్రి శ్రీమతి మేనకాగాంధి కోరారు. మాంట్రియల్ ఒప్పందం ఓజోన్‌పొర పరిరక్షణకు ఉద్దేశించినట్టిదే. మాంట్రియల్ ప్రోటోకోల్ మీద సంతకం పెట్టాలని కోరుతూ కేంద్ర మంత్రి వర్గంముందు తానొక ప్రతిపాదన చేయదలచినట్లు ఆమె తెలిపారు.

ఇటువంటి ప్రతిపాదనను కేంద్రం ఆమోదించేలోగానే పర్యావరణ పరిరక్షణకు హానికరమైన చర్యలు చాలా జరిగిపోతున్నాయి. ఒక ప్రక్క వనమహోత్సవాలు- మరో ప్రక్క అడవుల విధ్వంసం జరిగిపోతోంది. అహోరాత్రి తగ్గినప్పుడు తీసుకొనే చర్యలు కాళిదాసు దాను కూర్చున్న కొమ్మను తానే నరికినట్లు కథ. ఆ కథ సంగతి ఎలా వున్నా యిప్పుడు సరిగ్గా దేశంలో జరుగుతున్న విషయాలు అత్మవిధ్వంసకమైనవే. స్వయంకృతాపరాధాలే. ప్రయివేటు భూములలోని మంచిమంచి చెట్లను నరికి, విధ్వంసంచేయకుండా ఆంక్షలు విధించే ప్రభుత్వ ఉత్తర్వును (210 నెంబరు జి.ఓ.ను) ఉపసంహరించుతూ రాష్ట్ర పర్యావరణ శాఖ చేసిన నిర్ణయం అటువంటి స్వయంకృతాపరాధమే. అటవీ విధ్వంసకు ప్రభుత్వ ఆమోదముద్ర లభించినట్లే. రాజ్యాంగంలోని అయిదవ షెడ్యూలు ప్రకారం సంక్రమించిన ప్రత్యేకాధికారాల ననుసరించి ఆంధ్రప్రదేశ్‌లోని పర్యావరణశాఖ 210 నెంబరు జి.ఓ. ఉపసంహరణకు అనుమతించినదట. ఈ జి.ఓ. ప్రకారం ప్రయివేటు భూములలోని చెట్టు నరికి వేయడం మీద కొన్ని ఆంక్షలున్నాయి. ఆ కొద్దిపాటి ఆంక్షలను కూడా తొలగించడమంటే అడవులు నరకడానికి బార్లాగా తలుపులు తెరవడమే అవుతుంది. పర్యావరణ పరిరక్షణపట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికిది నిదర్శనం. గిరిజనుల 'పోడు' వ్యవసాయంవల్ల అడవులకు జరుగుతున్న నష్టం చాల స్వల్పం. అడవులు దట్టంగా వున్న ప్రాంతాలను ప్రయివేటు వ్యక్తులకు పట్టాలిచ్చి కట్టబెట్టడంవల్ల కలప స్మగ్లింగ్ కార్యకలాపాలవల్ల, అడవులకు జరుగుతున్న నష్టం 'పోడు' వల్ల జరిగే నష్టంకంటే ఎన్నోరెట్లు ఎక్కువ.

తూర్పు గోదావరిజిల్లా వై. రామవరం మండలంలో మూరు 3500 ఎకరాల అడవి భూమిని పట్టాలిచ్చి ప్రయివేటు వ్యక్తులకు ధారాదత్తం చేయడం కంటే ఆత్మహత్యాసదృశమైన కార్యక్రమమేముంటుంది? ఆ ప్రాంతంలో అడవులేమీ లేనట్లు కొంతమంది పట్టాదార్లు అటవీ, రెవెన్యూ శాఖలనుండి క్లియరెన్స్ సర్టిఫికెట్లు పొందారట! జిల్లా ఫారెస్ట్ ఆఫీసరు ప్రయివేటు వ్యక్తులకు పట్టాలిచ్చిన భూముల్లో చెట్లు చేమలు అధికంగా వుండం గమనించి సర్వే సెటిల్మెంటు కమీషనర్ ఆ భూములను తనిఖీచేసి, అడవులు దట్టంగా వున్న భూములిచ్చిన పట్టా రద్దు చేయాలని సూచించితే రాష్ట్ర ప్రభుత్వ పర్యావరణ పరిరక్షణకు పాని కలిగించే విధంగా అడవుల విధ్వంసానికి తోడ్పడే విధంగా 210 జి.ఓ.ను ఉపసంహరించి చెట్లు నరకడానికి పూర్తి స్వేచ్ఛను కల్పించింది. సెటిల్మెంటు కమీషనర్ ఆ ప్రాంతాన్ని పర్యటించినప్పుడు కొన్ని చోట్ల అడవులున్నదీలేనిదీ తనిఖీ చేయకుండానే పట్టాలిచ్చినట్లు బయటపడింది. అడవులు నరికి కలప అమ్ముకోడానికి కోర్టు కెక్కిన పట్టణాల్లో కోట్ల రూపాయలు ఆర్జించారంటే ఎంత విలువైన కలపను, అడవులను రాష్ట్రం కోల్పోయిందీ అర్థం చేసుకోవచ్చు. కమీషనర్ కొన్ని పట్టాలు రద్దు చేసినప్పటికీ ప్రయివేటు పారెస్టు అన్న క్రింద నరకడానికి వీలులేని చెట్లతో సహా నరికి అమ్మి కోట్లు ఆర్జించినట్లు వెల్లడైంది. కోర్టు ఉత్తర్వులవల్ల జరిగిన మేలు అది. అందువల్ల చెట్లు నరకలుంటీద ఉన్న ఆంక్షలను కట్టుదిట్టం చేస్తూ నిబంధనలను సవరించాలని తూర్పు గోదావరి జిల్లా కలెక్టరు ప్రభుత్వానికి పంపిన రహస్య నివేదికలో సూచించినట్లు తెలుస్తున్నది. అయితే ప్రభుత్వం అడవులను రక్షించడానికి బదులు చెట్లు నరికే వారికి పూర్తి స్వేచ్ఛ కల్పించడమే గాక మిగులు భూమిక్రింద పట్టాదార్లు తాము అక్రమంగా పట్టాపొందిన అటవీ భూములను అప్పజెప్పి పోయిగా నష్టపరిహారం కూడా పొందినట్లు వెల్లడైంది. ప్రయివేటు వ్యక్తులకు పట్టాలివ్వడమే గాక వారికిన్ని నదుపాజ్ఞాలు కల్పించడం వల్ల ప్రభుత్వం అడవుల విధ్వంసానికి తలుపులు బార్లా తెరచినట్లయింది.

అడవుల విధ్వంసానికి, చెట్లు నరకడానికి మితిమీరిన స్వేచ్ఛ యివ్వడం పర్యావరణ పరిరక్షణకు పాని కలిగించడమేనని, స్వయం కృతాపరాధమేనని ప్రభుత్వం, కోర్టులు గుర్తించాలి. అడవి భూములమీద స్థానికులుగాని, గిరిజనేతరులకు పట్టాలిచ్చడంవల్ల కలప అమ్ముకుని ఎలా సొమ్ముచేసికోవాలనేదే వారి మొదటి ఆలోచనయింది. పర్యావరణ పరిరక్షణకు పాని జరిగింది. విలువైన అడవులు నాశనమయ్యాయి. పర్యావరణ పరిరక్షణకోసం కోర్టులు, ప్రభుత్వశాఖలు తమ కార్యకలాపాలను సమన్వయం చేసుకోవాలి. అడవుల విధ్వంసానికి పర్యావరణ పరిరక్షణ శాఖ అనుమతించకూడదు. అటవీ భూమిమీద ప్రయివేటు వ్యక్తులకు పట్టాలివ్వకూడదు. ఇన్ని తుపానులు, వరదలు వచ్చి అపార నష్టం జరిగినప్పటికీ అడవుల పెంపకానికి, ఉన్న అడవుల రక్షణకు కట్టుదిట్టమైన చర్యలను ప్రభుత్వం తీసుకోకపోవడం స్వయం కృతాపరాధమే అవుతుంది.

-భ ర ద్వా జ

దేశ అధ్యక్షుని కాదన్న ఆటగాడు

దేశ ఆధ్యక్షుడు ఒక క్రీడాకారుని అంతర్జాతీయ పోటీలో పాల్గొనితమ దేశాన్ని పతనము సాధించ ఎలసినదిగా కోరగా ఆ క్రీడాకారుడు నిర్లక్ష్యము చేసాడు.

ఇది మనదేశంలో జరిగినది. నమ్మలేని యదార్థము. డేవిస్ కప్ పోటీలో మనదేశం తరపున పాల్గొనవలసినదిగా రమేష్ కృష్ణన్‌ను అతని తండ్రి రామనాథన్ కృష్ణన్ ద్వారా మనదేశ అధ్యక్షుడు రామస్వామి వెంకట్రామన్ కోరారు. మనదేశం దక్షిణ కొరియాపై ఆడవలసియున్నది.

ఆల్ ఇండియా టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షుడు కె. నట్వార్‌సింగ్ మనదేశం దక్షిణ కొరియాపై డేవిస్ కప్‌లో గెలుపు సాధింపాలంటే రమేష్‌కృష్ణన్ జట్టులో యుండాలి అని, తన కోరికను రమేష్ అంగీకరించాడని తెలుసుకొని అధ్యక్షుడు ఆర్. వెంకట్రామన్ వద్దకు వెళ్లి ఆర్.కె. (సీనియర్-రామనాథన్‌కృష్ణన్) ద్వారా జూనియర్ ఆర్. కె. (రమేష్‌కృష్ణన్)కు సందేశం పంపాడు. ఆర్.కె. జూనియర్ పోటీ సమయానికి సియోల్ చేరలేదు. మనం ఓటమి పొందాము.

ఆ సమయంలో రమేష్ జపాన్‌లో డన్‌లప్ మాస్టర్స్‌లో కాలక్షేపము చేయుచున్నాడు. రమేష్‌కృష్ణన్‌కు దేశ ప్రతిష్టకన్న స్వంత ఆదాయం సంపాదనలో ఆసక్తి, అధ్యక్షుని సందేశమును మన్నించకపోవుట అతని అహంకారం తెలుపుచున్నది. ఇది మన క్రీడారంగం?

- ముకరమ్

అతిపెద్ద నాణెం

మన దేశంలో మొట్టమొదటి రు.100ల నాణెం 1980లో ముద్రించబడింది. దీని బరువు 35 గ్రాములూ, చుట్టుకొలత 44 మిల్లిమీటర్లూ వుంది. అయితే ఈ వాణిలు బజారులో ఫలామలకి విరుదల కాలేదు కోరినవారికి నరానరి పంపబడ్డాయి.

భాగవత ప్రవచనములు 27

వేదవ్యాస మహర్షి సంభావలోకనం

దివ్యమూర్తులైన సత్యవతి, పరాశరులు ఏ శుభముహూర్తంలో తాము దంపతులుగా దగ్గరై, నన్ను తమ బిడ్డగా కన్నారో, ఆ క్షణం నుండి వేదార్థాన్ని జనుల హృదయాలలో ప్రతిష్ఠించడమనే ఈ దివ్యమైన కృషికి నన్ను నేను సమర్పణ చేసుకున్నాను. గాసట బీసటగా నున్న వేద వాఙ్మయమంతటినీ ఆ తండ్రి కృపతో అవలోడనంచేసి, కావలసిన అవగాహనకు వచ్చాను. 'వేద విద్య, వేద ధర్మం ఈ భూమి నాలుగు చెరగులా చిరకాలం వర్ధిల్లాలి' అన్న సంకల్పంతో వేద వాఙ్మయాన్ని నాలుగు వేదాలుగా వ్యాసం చేశాను.

అప్పటినుండే నేను 'వ్యాసుడ'నయ్యాను. 'దైవం ఈ ప్రపంచాన్ని తన ఉచ్చారణగా ఎలా ఉచ్చరిస్తున్నదీ తెలియచెప్పేది 'ఋగ్వేదం'. సృష్టి నిర్వహణలోని విధానాన్ని ఎరుకపరచేది 'యజుర్వేదం'. నడుస్తున్న ఈ సృష్టిలో అంతర్లీనంగా సాగుతున్న దివ్యగానంలోనికి మనలను నడిపించేది 'సామవేదం'. సృష్టి రూపం నుండి వ్యక్తమవుతున్న విజ్ఞాన భాగమంతా 'అథర్వణ వేదం'. ఇలా నాలుగు విధాలుగా వినియోగపడేలాగున నాలుగువేదాలుగా నా వరకు నడిచివచ్చిన వేదాన్ని విభాగించి అందించాను.

వేదం వర్ధిల్లాలి. వేదం యొక్క వెలుగులో సకల జనులు వర్ధిల్లాలి. యజ్ఞ యాగాదులు ఆగకుండా సాగిపోవాలి. సృష్టి నిర్వహణలో వ్యక్తమవుతున్న వివిధ వ్యూహాలకు అనుగుణంగా అనుకరణగా రూపుదిద్దబడినవే యజ్ఞ యాగాది -మహాక్రతువులు. చిత్తశుద్ధితో యజ్ఞయాగాది క్రతువులు నిర్వహించినవుడు మానవుడు తాను పరిశుద్ధి చెందుతాడు. తన చుట్టూ ఉన్న వాతావరణాన్ని కూడా పరిశుద్ధి పరచుకున్న వాడవుతాడు. తాను పవిత్రుడవుతాడు తన చుట్టూ ఉన్న వాతావరణాన్ని కూడా పవిత్రం చేసుకున్న వాడవుతాడు. సృష్టి నిర్వహణలో పనిచేస్తున్న దేవతామూర్తులందరినీ ఆహ్వానించి, హవిస్సులందించడంతో తాను వారందరికీ మిత్రుడవుతాడు. సృష్టి ధర్మంతో శ్రుతి కుదుర్చుకొని, సృష్టిలోని వివిధ వ్యూహాల యెడల మేల్కొలుపు చెందుతూ క్రమంగా సృష్టిగా వ్యక్తమౌతున్న దైవంతో, అద్వైత స్థితిననుభవించడం అలవరచుకుంటాడు. అప్పుడతని జన్మకర్మలు దివ్యమైనవి అవుతాయి. అతని జీవితం యజ్ఞార్థంగా సాగిపోతుంది. సృష్టియజ్ఞంలో తన వంతు పాత్రను దైవం కూడ ముచ్చట పడేటట్లుగా తాను నిర్వహించగలుగుతాడు. కనుక ఈ అగ్నులిలా వెలుగుతూనే ఉండాలి. ఈ యజ్ఞయాగాదులిలా సాగుతూనే వుండాలి. యజ్ఞయాగాదులు నిరాఘాటంగా సాగాలి అంటే వేద విద్య విజృంభించి విస్తరిల్లాలి. అందుకు తగిన వ్యూహా మల్లాలి.

నాదగ్గర శిక్షణ పొందుతున్న శిష్యులలో ఒక నలుగురిని ఎంచుకొని, వారికి నాలుగు వేదాలనూ అప్పగించాను. మీరు మీమీ శిష్యబృందాలతో వేదాలను వర్ధిల్లచేయండి. జన జీవితాల వరకు మీరి వెలుగును కొనసాగించాలి. జనులు నిజజీవితాలలో ఈ వెలుగును నిండుగా అనుభవించాలి' అని చెప్పాను.

వారు నా ఆదేశాన్ని అందుకున్నారు. ఋగ్వేదాన్ని పైలుడూ, యజుర్వేదాన్ని వైశంపాయనుడూ, సామవేదాన్ని జైమినీ, అథర్వణవేదాన్ని సుమంతుడూ స్వీకరించి, తమతమ బృందాలతో నేను చెప్పిన మార్గంలో కృషి చేయనారంభించారు.

వేద దర్శనాన్ని సూత్రీకరణ చేసి అందించాలి అనిపించింది. నానుండి బ్రహ్మసూత్రాలు దిగివచ్చాయి.

వేదదర్శనాన్ని ఉపబృంహణం చేసి జనులకందించాలనిపించింది. నా నుండి పురాణ వాఙ్మయమంతా దిగి వచ్చింది. పితృదేవులైన పరాశరుల విష్ణుపురాణమే ఈ పురాణ వాఙ్మయాన్ని రూపు దిద్దడంలో నాకొక ప్రేరణగా, నాకొక ఆదర్శంగా, నాకొక ఆదేశంగా నాముందు నిలిచింది. పురాణ వాఙ్మయాన్ని రోమహర్షణునికి అందించి జగద్వాప్తం చేయమని చెప్పాను. అతడా పనికి అంకితమయ్యాడు. అతని కుమారుడు సూతుడు ఆ విద్యలో ఆరితేరిన వాడయ్యాడు.

తల్లి సత్యవతీదేవి ఆజ్ఞననుసరించి ధృతరాష్ట్రులకు తండ్రినయ్యాను. వారు, వారి బిడ్డలు, బంధుమిత్రాదుల రూపంలో వారి చుట్టూ చేరినవారు, సృష్టిలోని సకల ధర్మాలకు ప్రాతినిధ్యం వహిస్తూ, కథను ప్రపంచ సంగ్రామం దాకా తీసుకొని వెళ్ళారు. ఆ కథను సమగ్రంగా సందర్శించి మహాభారతమనే మహేతిహాసాన్ని నేను నిర్మాణం చేశాను.

సృష్టి ధర్మాలుగాని, వ్యక్తి ధర్మాలుగాని, సమాజ ధర్మాలుగాని, సామాన్య ధర్మాలుగాని భారతంలో లేనివి ఇంకెక్కడా లేవు. ధర్మాలు, ధర్మ సూక్ష్మాలు, ధర్మ సమన్వయాలు- అన్నింటినీ సాకల్యంగా అందులో అందించాను. అన్నింటినీ మించి ధర్మాద్వైత మనే దివ్యస్థితిని మానవుడు ఎలా అందుకోగలడో భారత కథనే ఉదాహరణగా తీసుకొని, మానవ జాతికి ఉపదేశించాను. మానవుడు సాధించవలసిన చతుర్విధ పురుషార్థాలైన ధర్మార్థ కామమోక్షాల విషయంలో మహాభారతాన్ని ఒక కల్పవృక్షంగా రూపొందించాను. మనిషికి ఏ క్షణంలో పురుషార్థాల విషయమై, ఏవిధ రణ కావలసివచ్చినా అందులో దొరికేలాగున చేశాను. మహాభారతం ఒక ధర్మ మహాసముద్రం. అది ఒక మహా ప్రపంచం.

ఇంత రచన జరిగింది. ఇంత కృషి జరిగింది. జనులందరికీ ఇది చెందాలి. జనులందరూ ఈ జరిగిన కృషి ఫలితాలను నిండుగా అనుభవించాలి. కాని, నాకేమిటో సందేహం కలుగుతోంది. ఇంత కృషిని సద్వినియోగం చేసుకోవలసిన దీక్షా, ఓర్పూ ఈ కలియుగపు మానవులకు ఎంతవరకు ఉంటాయో అని? ఈ కృషిదాకా వస్తే, వారికీ కృషి నచ్చుతుంది. వారీ వాఙ్మయాన్ని మెచ్చుతారు. ఈ వాఙ్మయానికి తగ్గట్లుగా తమను మలచుకుంటారు. ఆ విశ్వాసం నాకుంది. కానీ, ఈ కృషిదాకా మానవుణ్ణి తీసుకువచ్చే మార్గమేమిటి? అదే ఆలోచన. అనుక్షణం నాలో అదే ఆలోచన. అదే ఆవేదన, దైవానికి ఇదే నా నివేదన.

కలిలో మానవులను ఆవహించే లక్షణాలను చూశాం కదా! ప్రజలలో ఎక్కువమంది మేధాశక్తి లేనివారు, బుద్ధి మందగించినవారూ అయిపోతారు. వేదాలను వల్లించేవారు వల్లించడంతో సరిపెట్టుకుంటారు తప్ప దాని అర్థం దాకా పోవడానికి బద్ధకిస్తారు. అంతేకాదు. శ్రమజీవులకూ, స్త్రీలకూ వేద విద్య అందకుండా చేస్తారు. ప్రజలలో కూడ ఎక్కువమంది పొట్ట పోసుకోవటమే ధ్యేయంగా కలిగినవారవడంచేత ఇవన్నీ మనకెందుకులే అనుకుంటూ ఈ వెలుగు యెడల కన్నులు మూసుకుంటారు. పురాణేతిహాసాల విషయంలో కూడ ఇటువంటిదే జరుగుతుంది. సామాన్యులు కథాభాగాలతో సరిపెట్టుకోగా, మేధావులనబడేవారు వాటిలోని విశేషాలను గూర్చి విశ్లేషిస్తూ కూర్చుంటారు. 'విశేషాంశాలు' అంటే వారికి విశేషంగా కనిపించిన అంశాలన్నమాట. పరమార్థాన్ని మాత్రం వీరూ, వారూ కూడ అందుకోలేని స్థితిలో పడిపోతారు. మరిప్పుడెలాగ? ఈ కృషిని వారు సద్వినియోగం చేసుకునేటట్లుగా చూడటమెలాగ? పరమార్థానికి దూరమై, శిశ్నోదర పరాయణులై, ప్రజ్ఞాపరంగా కుంచించుకు పోతున్న వారిని, పరమార్థం వైపునకు మళ్ళించడమెలాగ? ఇది జీవితమని వారికి నచ్చచెప్పడమెలాగ? నచ్చేటట్లుగా చెప్పడమెలాగ?

చూడగా, చేయవలసినదీ, చేసినంతవరకూ చేయనిదీ ఒక్కటే కనబడుతున్నది. అదేమిటంటే భాగవత మార్గాన రచన చేయకపోవడం. అందువల్లనేనేమో ఇంత కృషి జరిగినా నాలోని దైవం సంతోషాన్ని చెందుతున్నట్లుగా నాకనిపించడంలేదు. భాగవత మార్గాన రచన జరిగితే అటు దైవం, ఇటు మహాత్ములు, అందరూ ఈ జరుగుతున్న కృషి పరిపూర్ణతను సంతరించుకున్నదని తమ ఆమోదాన్ని తెలియచేస్తారనిపిస్తున్నది. ఎంత మోసం జరిగిపోయింది, ఒక చిన్న విపరుపాటు కారణాన ఈ జరిగిన కృషి సార్థకం కావాలీ అంటే, సమగ్రం కావాలీ అంటే, సమాజానికి అక్కరకు రావాలీ అంటే భాగవత మార్గాన రచనను జరపడం ఒక్కటే కర్తవ్యంగా గోచరిస్తూ ఉన్నది. అప్పుడే కాయ పండినట్లవుతుంది. ఇక ఈ వలుకు వలకమారవలసివుంది. దివ్యానుభూతులెన్నింటినో ఈ భూలోకాన అవిష్కరణ చేయవలసివుంది. అలా అని నాకనిపిస్తున్నది. దైవం నన్నునుగ్రహించ వలసివున్నది. ఈ నా ప్రయత్నాన్ని ఆమోదించవలసివుంది'

-అంటూ, అనుకుంటూ, సమాధానపడే యత్నం చేస్తూ, సమాధిస్థితిలో నిలచి ఉన్నాడు వ్యాసమహర్షి.

శుక యోగి పలుకులు వ్యాసుని గాథను కన్నుల కట్టిస్తూ ఉండగా, అదోవిధమైన దివ్యానుభూతిలో సొక్కుతున్నాడు పరీక్షిత్తు.

డాక్టర్ మోపిదేవి కృష్ణస్వామి

(క్లుప్తీకరణ: కందర్ప)



ఆరోగ్యాన్నిచ్చే ఆక్సిజన్ ఛాంబర్

మనిషి శరీరంలో అణువణువూ, ప్రతి కణమూ, జలం, జీవం తొణికిసలాడుతూ వుండాలంటే అందుకు కావలసింది ప్రాథమికంగా విమాత్రం కాలుష్యం దరిచేరని ఆక్సిజన్! మరి, జలానికు, వాయువు చివరికి అగ్నిసైతం కాలుష్యమయం అయిపోతున్న వర్తమానంలో అలాంటిది ఎవరికయినా అందుబాటులో వున్నదని చెప్పగలమా? ఆక్సిజన్ పుష్కలంగా అందుతున్న శరీరం యవ్వనంతో విరాజిల్లుతుందంటారు.

అందుకనే వృద్ధాప్యం దరిచేరకుండా ఎల్లకాలం యవ్వనంతో ఉల్లాసంగా ఉరకలు వేస్తు జీవితాన్ని పొడిగించుకోవాలన్న కోర్కెకొద్దీ మైకేల్ జాన్సన్ అనే ఓ మధ్యవర్తి నాయకుడు సైన్ ఎవర్ ఆక్సిజన్ ఛాంబర్ ఒకటి రూపొందించాడు. అందులో రోజూ రెండు గంటలపాటు పడుకుంటే చాలట మనిషి. మునిలితనాన్ని తరిమికొట్టవచ్చునట. జాన్సన్ ప్రయోగాన్ని 'పట్టెత్త' అని మొదట నిరాకరించిన డాక్టర్లే ఇప్పుడు అదెంతో ప్రయోజనకరమయినదని వప్పుకుని ప్రీజన్‌లోని ప్రతి అమచత్రిలోను ఇలాటి పెట్టెలు అమర్చాలని ఆ ప్రభుత్వాన్ని కోరారు! రోగిని ఈ ఛాంబర్‌లో పడుకోబెట్టి ఎన్నోరకాల వ్యాధులు కూడా నివారించవచ్చునట.

ఇంట్లోకూడా అమర్చుకునేందుకు వీలుగా దీనిని రూపొందించే ప్రయోగాలు జరుగుతున్నాయి. దీని వ్రస్తుత ధర రు. 20 ఇక్షలు మాత్రం! - ఎన్నార్

శ్రీ హెగ్డే రాజీనామా

ప్రత్యర్థుల టెలిఫోను టాపింగు విషయములో శ్రీ హెగ్డేపై మోపబడిన నేర విచారణకు నియమింపబడిన పార్లమెంటరీ సంఘము శ్రీ హెగ్డే నేరము చేసినాడని చెప్పినది.

బెంగుళూరులో ప్రవాస భారతీయులకు గృహ నిర్మాణమునకై భూమిని కేటాయించుటలో ముఖ్యమంత్రియైన శ్రీ హెగ్డేకు ఆయన అల్లునకు కోట్ల రూపాయల ముడుపులు అందినవని మరియొక తీవ్రారోపణ చేయబడినది.

ఈ ఆరోపణలోని సత్యాసత్య నిర్ణయము చేయుటకు భారతదేశములోని అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీము కోర్టులో న్యాయాధిపతియైన శ్రీ కులదీప్‌సింగ్ కమీషన్ నియమింపబడినది. ఆ కమీషన్ తన నివేదికలో శ్రీ హెగ్డేను అవరాధిగా చెప్పినట్లు భావ

ఖమ్మంలో బి.జె.పి రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు

వేమూరు, జూలై 16: (నవవార్త) భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు ఈ నెల 26, 27 తేదీలలో, ఖమ్మంలో, పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షులు శ్రీ ఎం. వెంకయ్య నాయుడు అధ్యక్షతన జరుగుతాయని బి.జె.పి. రాష్ట్ర కార్యదర్శి శ్రీ టి. రామాచార్యులు ఒక ప్రకటనలో తెలిపారు.

అఖిల భారత బి.జె.పి. ఉపాధ్యక్షులు శ్రీ సుందరసింగ్ భండారీ, శ్రీ జానా కృష్ణమూర్తి కార్యదర్శి శ్రీ బంగారు లక్ష్మణ్ ప్రభృతులు కూడా ఈ సమావేశాలకు విచ్చేయనున్నారని శ్రీ రామాచార్యులు తెలిపారు. ఈ సమావేశములకు రాష్ట్ర కార్యవర్గసభ్యులతోపాటుగా, అన్ని జిల్లాల బి.జె.పి. అధ్యక్షత ప్రధాన కార్యదర్శులు కూడా హాజరవుతారని ఆయన తెలిపారు.

రుణాల రద్దుకు షరతులు వద్దు

మేడికొండూరు, జూలై 16 (నవవార్త): రైతుల రుణాల మాఫీలో ఎలాంటి షరతులు విధించరాదని జనతా దళ్ మండల సమావేశం కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. సమావేశానికి జిల్లా జనతాదళ్ కిసాన్ విభాగము నభ్యుడు శ్రీ యర్రాబత్తుని వెంకటప్పయ్య అధ్యక్షత వహించారు. రుణాల మాఫీలో విధించిన షరతులవల్ల అధిక రైతులకు లాభం చేకూరదని సమావేశం అభిప్రాయ పడింది. తుపానువల్ల నష్టపోయిన పట్టువురుగుల పెంపకముదారులకు, గీత కార్మికులకు అధిక సహాయం చేయాలని విజ్ఞప్తి చేసింది.

బదిలీతో సమస్య తీరిపోయింది

వెంకటగిరి, జూలై 16 (నవవార్త): బాలాయపల్లి మండలాధ్యక్షుడు శ్రీ మగ్గం పెంచలయ్య, మండలాభివృద్ధి అధికారి శ్రీ సి. సీతారామిరెడ్డి మధ్యనున్నవి ఏర్పడిన విషయం పాఠకులకు విదితమే. వారిమధ్య నున్నవి వుండి, నయోధ్య లేకపోవడంవల్ల పాలనావరమైనట్టి అభివృద్ధి కార్యక్రమాలు ముందుకు సాగవనే ఉద్దేశంతో మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు అభివృద్ధి అధికారిని బదిలీ చేయమని ఉన్నతాధికారులను కోరటం జరిగింది.

మండలాభివృద్ధి అధికారిని బదిలీ చేయడం మంచిదని భావించిన ఉన్నతాధికారులు మండలాభివృద్ధి అధికారి శ్రీ సీతారామిరెడ్డిని ఉదయగిరికి బదిలీ చేస్తూ ఉత్తర్వులను జారీ చేసారు. ఈ బదిలీతో ఇరువురిమధ్య వున్న నున్నవి తీరిపోతాయని కొందరు భావిస్తున్నారు.

ఆపరేషన్ల వైఫల్యంలో ఆంతర్యం ఏమిటి?

కావలి, జూలై 16 (నవవార్త): స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఇటీవల 5, 6 ఆపరేషన్లు విఫలమవడంతో రోగులు చనిపోతున్నారు. ఇలా ఎందుకు జరుగుతుందో డాక్టర్లకు అర్థంకాక అందోళన చెందుతున్నారు. మందులలో లేదా ఉందా లేదా మాలో లోపం వుందా అని డాక్టర్లు శస్త్ర చికిత్స గదిని మూసి వేసారు.

ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వి.వి. కృష్ణారెడ్డి అధ్యక్షతన కావలి డివిజన్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్లుకు, ఆరోగ్య కార్యకర్తలకు సమీక్షా సమావేశం జరిగింది. సమావేశంలో ఆయన మాట్లాడుతూ డాక్టర్లు నిర్వహించవలసి విధులను సక్రమంగా నిర్వహించాలని, ఇప్పటివరకు వారి పనితీరు సంతృప్తికరంగా లేదని, భవిష్యత్‌లో ఇలాగే కొనసాగితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. అలాగే కుటుంబ సంక్షేమ కార్యక్రమాన్ని సమీక్షిస్తూ మంచి ఫలితాలను సాధించాలని డాక్టర్లను ఆయన కోరారు.

ఈ సమావేశంలో జిల్లా వ్యాధినిరోధిక శాఖాధికారి డాక్టర్ రంగారావు, ఆరోగ్య పర్యవేక్షకులు, డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

జాలర్లకు జీవనోపాధి కల్పించడంలో ప్రభుత్వ వైఫల్యం!

నెల్లూరు, జూలై 16 (నవవార్త): నెల్లూరు జిల్లాలోని నరిహిద్దు ప్రాంతాల్లో ఆంధ్ర జాలర్ల, తమిళ జాలర్ల మధ్య చెలరేగిన వివాదం తీవ్రస్థాయికి చేరి, వారి జీవనోపాధికి నష్టం చేకూర్చుతున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా వుండటం ఎంతో దురదృష్టకర పరిణామంగా జిల్లా మత్స్యకారుల సంఘం గౌరవాధ్యక్షుడు ఆచార్య పి.సి. రెడ్డి ప్రభుత్వ చర్యల్ని విమర్శించారు. ఇందుకూరుపేట మండల పరిధిలోగల పాత పట్టపుపాళెంలో జరిగిన ఒక సభలో శుక్రవారం ఆయన ప్రసంగించారు. సముద్రంలో తీరానికి 20 కిలో మీటర్ల దూరంలో మరపడవలతో చేపలు పేట చేసుకోవాల్సిన తమిళ జాలర్లు నిబంధనల్ని ఉల్లంఘించి ముందుకు వచ్చి చేపల పేట సాగిస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేసారు.

సముద్రంలో రొయ్యలు, చేపలు గుడ్లు పెట్టే మాసంలో పూర్తిగా మరపడవలు సముద్రంలో తిరగడాన్ని నిషేధించాలని ఆయన కోరారు.

ఈ సభలో "సీవార్డ్" సంస్థ డైరెక్టర్ శ్రీ జవహర్ కూడా ప్రసంగించారు.

ప్రహరీగోడ నిర్మించి ప్రమాదాలుఅరికట్టండి

గూడూరు, జూలై 16 (నవవార్త): చిల్లకూరు మండలంలోని చీడిమాల గ్రామంలో వున్న ఎలిమెంటరీ పాఠశాల పబ్లిక్ రోడ్డు ప్రక్కన వుంది. నిత్యం ఈరోడ్డుపై అనేక వాహనాలు తిరగడంవల్ల పాఠశాల పిల్లలు ప్రమాదానికి గురయ్యే అవకాశాలు ఎక్కువగా వున్నాయి.

ప్రమాదాలు అరికట్టేందుకు పాఠశాలకు ప్రహరీగోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేయని జిల్లా కలెక్టర్‌కి, జిల్లా విద్యాశాఖాధికారికి విజ్ఞాపన పత్రాలు పంపినప్పటికీ ఇంతవరకు నిధులు మంజూరు చేయలేదని నెల్లూరు ఎం.పి. శ్రీ వున్నలపల్లి పెంచలయ్య తెలిపారు. సంబంధిత అధికారులు కలుగజేసుకొని ప్రహరీగోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేసి ప్రమాదాలను అరికట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

వేరుశనగపంట అధిక దిగుబడికి అనుకూలపద్ధతులు

ఒంగోలు, జూలై 16 [నవవార్త] : ప్రకాశం జిల్లాలో ఇటీవల కురిసిన స్వల్ప వర్షాలకు వర్షాకాలపు వేరుశనగ పంట వేయుట కొన్ని ప్రాంతాల్లో ప్రారంభిస్తున్నారు. జూలై నెల తరువాత విత్తితే పంట దిగుబడులు తగ్గగలవని వ్యవసాయ శాఖాధికారులు తెలిపారు.

వేరు శెనగ విత్తే ముందు విత్తనం ఎన్నిక చాలా ముఖ్యం. జె.ఎల్. 24 రకం విత్తనం, దీని కాలపరిమితి 100 రోజులు. ఇది గుత్తి రకం పంట. కదిరి 3వ రకం విత్తనం, జె 11, టి.యం.వి. 2, తిరుపతి 1 (టి.సి.జి. 1704) తిరుపతి 2, మొదలగు విత్తనాలను వ్యవసాయశాఖాధికారులు సిఫారుసు చేసినవి.

విత్తే ముందు భూమి గుల్లబారు నట్లుగా దున్ని ఎకరానికి 5 టన్నుల పశువుల ఎరువు లేదా చీకుడు ఎరువు, చివరిసారి దుక్కిలో వేసి, నేల కలియు నట్లు చేయాలి.

హెక్టారుకు 20 కిలోల నత్రజని, 40 కిలోల భాస్వరం, 50 కిలోల పొటాష్ లాంటి ఎరువులను విత్తుటకు ముందుగా భూమిలో ఎరువుగా వేయాలి.

వేరుశనగ నాశించి ముఖ్యమైన పురుగులుగా వేరు పురుగు, ఆకు ముడత, వేరుపురుగు భూమిలో వుండి, వేళ్ళను కత్తిరించటం వలన మొక్కలు ఎండిపోవును. సెప్టెంబర్ నెలాఖరు వరకు ఈ పురుగులు కనబడును.

దీని నివారణకు విత్తే సమయంలో హెక్టారుకు 15 కిలోల పోరేట్ గుళికలు, లేదా 50 కిలోల కార్బా ఫ్యూరాన్ గుళికలు వేయాలి. ఆకు ముడత, ఆకు పచ్చగా ఉండే చిన్న క్రిములు, ఆకుపై పొరలలోనికి తొలుచుకొని హరిత పదార్థాన్ని తిని వేయటం జరుగును. దీని నివారణకు క్వినాల్ పాడి 15 శాతం గాని, మలా థియాన్ 5 శాతంగాని, కార్బరిల్ 5 శాతంగాని హెక్టారుకు 2.5 కె.జి.లు చల్లవలెను. ఈ నివారణ చర్యల వలన, వేనుబడ్డ, దీనపు పురుగును కూడా నివారించవచ్చు.

పారిశ్రామికవేత్తల ఎంపికకుఇంటర్వ్యూలు

ఒంగోలు, జూలై 16 (నవవార్త): జాతీయ లఘుపరిశ్రమల సంస్థ, లఘు పరిశ్రమల సేవాసంస్థ, హైదరాబాద్ పరిశ్రమలశాఖ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అర్థి కశాఖ, ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్‌కులాల సేవాసంస్థ, ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సేవా సహకారసంస్థ, జాతీయబ్యాంకుల సహకారంతో ఉత్సాహవంతులైన పారిశ్రామిక వేత్తలను ఎంపిక చేయనున్నట్లు జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఒక ప్రకటనలో తెలియజేసారు. అభ్యర్థులకు ఇంటర్వ్యూలు 23వ తేది జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కార్యాలయం ఒంగోలులో, 24వ తేది మండల రెవిన్యూ కార్యాలయం చీరాలలో, 25వ తేది మండల రెవిన్యూ అధికారి కార్యాలయం అద్దంకిలో, 26వ తేది సబ్- కలెక్టర్ కార్యాలయం కందుకూరులో, 27వ తేది రెవిన్యూ డివిజన్ కార్యాలయం మార్కాపురంలోనూ ఇంటర్వ్యూలు జరుగగలవని ఆయన తెలిపారు.

వివరాలకు జిల్లా పరిశ్రమలశాఖ జనరల్ మేనేజరు వద్ద లభించగలదని ఆ ప్రకటనలో వివరించారు.

23వ తేది ఒంగోలు పట్టణమందు జరిగే ఈ కార్యక్రమాన్ని, రాష్ట్ర పరిశ్రమలమంత్రి శ్రీ మహమ్మద్ జాని ప్రారంభించగలరని ఆయన తెలిపారు.

సమస్యలపరిష్కారానికి కలిసిరండి

పాల్వంచ, జూలై 16 (నవవార్త) : సింగరేణి బొగ్గుగనుల సంస్థలో కార్మికుల సంఖ్య పెరుగుతోందని, అదే విధంగా యాజమాన్య నిర్లక్ష్య ధోరణి వల్ల వారి సమస్యలు కూడా పెచ్చుపెరిగిపోతున్నాయని రాష్ట్ర ఎ. ఐ. టి. యు.సి ఉపాధ్యక్షులు, సింగరేణి కాలరీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ కొమరయ్య అన్నారు.

సింగరేణి కార్మికులు నివసించే కంపెనీ గృహాలకు నీటి వసతి, విద్యుత్ సౌకర్యం, వైద్య సదుపాయాలు కల్గించాలని తమ యూనియన్ అనేక మార్లు డిమాండ్ చేసిందని ఆయన అన్నారు.

సింగరేణి కాలరీస్‌లోని మిగిలిన ఉద్యోగుల సంఘాలు సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించటంలో పూర్తి సహాయ సహకారాలు అందించాలని శ్రీకొమరయ్య ఆయా నాయకులకు విజ్ఞప్తి చేశారు.

పాల్వంచ పరిసరాల్లో పులి సంచారం

పాల్వంచ, జూలై 16 (నవవార్త): పాల్వంచ పరిసరాల్లో పులి సంచరిస్తోందని ఆ ప్రాంతపు ప్రజలు భయపడుతున్నారు. పులి పాదముద్రలు కనిపించాయని, పులి అరుపులు వినిపించాయని ఆ ప్రాంతపు ప్రజలు తెలిపారు. పులి సంచారం గురించి అటవీ అధికారులకు తెలిపినా వారు పట్టించుకోలేదని ఆ ప్రాంతపు ప్రజలు తెలిపారు.

సిట్లు పెంపుకై విద్యార్థులు ప్రదర్శన

గూడూరు, జూలై 16 [నవవార్త] : స్థానిక ఎస్.కె.ఆర్. ప్రభుత్వ కళాశాలలో ఇంటర్, డిగ్రీ సీట్లు పెంచాలని కోరుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులతో ప్రదర్శన జరిపి మెమోరాండం సమర్పించినారు. గత సంవత్సరం సెక్షనుకు 110 సీట్లు వుండగా ఈ సంవత్సరం సెక్షనుకు 88 సీట్లు మాత్రమే వున్నాయని విద్యార్థులు తెలిపారు.

ఇంటర్మీడియేట్ బోర్డు అధికారులు, యస్.వి. యూనివర్శిటీ ఉన్నత అధికారులు, మంత్రులు తోర్యాంచేసుకొని కళాశాలలో సీట్ల పెంపు, అదనపు గ్రూపుల పెంపుకు కృషి చేయాలని యస్.ఎస్.ఐ. అధ్యక్షుడు పి. సునీల్ కుమార్, కార్యదర్శి మస్తానయ్య విజ్ఞప్తి చేశారు.

కోట కోర్టును నాయుడుపేటకు తరలించండి

నాయుడుపేట, జూలై 16 [నవవార్త] : కోటలో ఏర్పాటు చేసిన కోర్టును నాయుడుపేటకు తరలించాలని సూళ్ళూరుపేట శాసనసభ్యుడు శ్రీ పనల పెంచలయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నాయుడుపేటలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నాయుడుపేటకు కోర్టు మంజూరుకాగా, కుంటిసాకులతో కోటకు తరలించారని విమర్శించారు.

తాలూకా కేంద్రం అయిన నాయుడుపేటలో కోర్టు ఏర్పాటు చేయాల్సి ఉన్నప్పటికీ చట్టవిరుద్ధంగా తాలూకా కేంద్రంగాని కోటలో కోర్టు ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. కోటలోనే కోర్టు ఉండేటట్లు, ప్రతి సంవత్సరం రెన్యూవల్ చేయిస్తున్నారని, అయితే ఈ సంవత్సరం మార్చి నెలలో రెన్యూవల్ చేయాల్సి వుండగా ఇంతవరకు చేయలేదని, ఫలితంగా కోర్టు కార్యక్రమాలు ఆగిపోయాయని వివరించారు. అయితే మరల కోటలోనే కోర్టు కార్యక్రమాలు కొనసాగించేందుకు వీలుగా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి చేత కోర్టును పునః ప్రారంభించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ విషయాన్ని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, ముఖ్యమంత్రి పరిశీలించి నాయుడుపేటలోనే కోర్టు ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

నాయుడుపేటమండలంలోనివూలేరు హరిజనవాడ నుంచి రామారెడ్డి కండ్రిగ హరిజనవాడ వరకు, విన్నమాల నుంచి కుమ్మరిపాళెం వరకు రోడ్డు వేసేందుకు ప్రతిపాదనలు పంపామని, వెంటనే పనులు ప్రారంభిస్తారని శ్రీ పెంచలయ్య చెప్పారు.

గూడూరులో ఎస్.కె.ఆర్. ప్రభుత్వ కళాశాలలో సీట్లు పెంచమని కోరుతూ ఎస్. ఎస్.ఐ. ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రదర్శన జరుపుతున్న దృశ్యం.

నెల్లూరు జిల్లాలో నాబార్డ్ శాఖ

వెంకటగిరి, జూలై 16 (నవవార్త): రాష్ట్రంలో ఆగస్టు 15న 7 జిల్లాల్లో జాతీయ వ్యవసాయ గ్రామీణాభివృద్ధి బ్యాంక్ (నాబార్డ్) శాఖలు ప్రారంభింపబడతాయని 7 జిల్లాల్లో నెల్లూరు జిల్లా ఒకటని నాబార్డ్ ప్రతినిధి శ్రీ వై.సి. రంగస్వామి తెలిపారు. జిల్లా నాబార్డ్ కార్యాలయంలో జిల్లా అభివృద్ధి మేనేజర్ వుంటారని ఆయన తెలిపారు.

కాల్పులు, ఒకరికి గాయాలు

తాళ్లో జరిగిన దోపిడీలు జిల్లా పోలీసు యంత్రాంగాన్ని ఛాలెంజ్ చేస్తున్నాయి. బస్సులు రాత్రి సమయాల్లో దోపిడీలకు గురికావటం సర్వసాధారణమై పోయింది. జిల్లా పోలీసు అధికారుల పైపర్యాన్ని ఈ దోపిడీలు ప్రశ్నిస్తున్నాయి.

ఇలా జిల్లాలో జరిగే సర్వసాధారణమైన దోపిడీల్లో భాగంగా శనివారం రాత్రి జిల్లాలోని వింజమూరు - ఆత్మకూరుల మధ్య జరిగిన బస్సు దోపిడీ మున్నెన్నడూ లేనివిధంగా కొత్త పంథాలో జరగడంతో ప్రయాణీకులు భయభ్రాంతులౌతున్నారు. గతంలో బస్సు దోపిడీలకు పాల్పడే దోపిడీదారులు కత్తులు, మారణాయుధాల్ని చేతబూని డ్రైవర్‌ను బెదిరించి, నిలువుదోపిడీలకు పాల్పడుతుండగా, శనివారం దోపిడీలో దుండగులు తుపాకీ ఉపయోగించటంతో ప్రజలు భీతిల్లిపోతున్నారు. జిల్లాలోని వింజమూరుకు 8 కిలోమీటర్ల దూరంలో శనివారం రాత్రి ఈ దోపిడీకి దుండగులు పాల్పడ్డారు.

ఆదివారం ఈ దుస్సంఘటన జరిగిన ప్రాంతాన్ని సందర్శించి వచ్చిన ఎ.ఎస్.పి. శ్రీ మోహన్‌రావు కథనం ఇలా ఉంది. శనివారం రాత్రి వింజమూరు, ఆత్మకూరు మధ్య రహదారిపై ఐదుగురు దుండగులు ముళ్లకంప అడ్డుపెట్టి బస్సు దోపిడీకి పాల్పడ్డారని చెప్పారు. ముళ్ళకంప అడ్డు ఉండటంతో డ్రైవర్ బస్సు వేగాన్ని తగ్గించాడని, బస్సు వేగాన్ని తగ్గించడంతో అందులో ఒక దుండగుడు రివాల్వర్ డ్రైవర్‌కు చూపి బస్సు నిలవమని కోరాడు. మిగిలిన నలుగురు దుండగులు కండక్టర్ తలుపు వద్దకు వచ్చి, తలుపు తీయమని కోరి, కండక్టర్ తలుపు తీయకపోవటంతో ఒక దుండగుడు తుపాకీతో కాల్పులు జరిపారు. బస్సులో మధ్యలో ప్రయాణిస్తున్న ఒక కానిస్టేబుల్ తన రివాల్వర్‌తో ప్రతికాల్పులు జరపగా ఒక దుండగుడికి గాయం తగిలింది. కండక్టర్ వద్ద వున్న క్యాష్‌బ్యాగ్‌ను ఒక దుండగుడు లాక్కొని వెళ్లాడు. అలాగే గాయపడ్డ వ్యక్తిని కూడా దుండగులు చేతులపై వేసుకొని పలాయనం చిత్తగించారు. గాయపడ్డ ఆ వ్యక్తి పరిస్థితి ఏమిటన్నది తెలియలేదు. ఈ సంఘటన తెలియడంతో అర్ధరాత్రి పోలీసులు సంఘటన ప్రదేశానికి చేరి పెద్దమెత్తున గాలింపు చర్యలు చేపట్టారు. కండక్టర్ వద్ద క్యాష్‌బ్యాగ్‌లో 704 రూపాయలు దుండగులు దోచుకుపోయారని, ఆ సమయంలో బస్సులో ఒక్క ప్రయాణీకుడు మాత్రమే ఉన్నారని ఎ.ఎస్.పి. శ్రీ మోహన్‌రావు తెలిపారు.

ఈ దోపిడీ సంఘటనలో దుండగులు తుపాకుల్ని ఉపయోగించటం జిల్లాలో సంచలనాన్ని కలిగించింది. తుపాకులు చేతబూనిన దుండగులు బస్సు దోపిడీకి పాల్పడటం ఇటీవల జరిగిన పలు బస్సు దోపిడీల్లో ఇదే ప్రథమం కావటం గమనార్హం.

తాపీపనివారికి తర్ఫీదు

ఒంగోలు, జూలై 16 (నవవార్త): తక్కువ ఖర్చుతో, నివాసగృహాలను నిర్మించుటకు, సాంకేతిక పరమైన విధానాలు తెల్సుకొనుటకు తాపీపని వారికి తగు శిక్షణ ఇచ్చేందుకుగాను ప్రకాశంజిల్లా శింగరాయకొండ గ్రామంలో 2 లక్షల రూపాయల వ్యయంతో ఒక నిర్మిత కేంద్రం త్వరలో స్థాపించనున్నట్లు ప్రకాశంజిల్లా హౌసింగ్ కార్పోరేషన్ మేనేజరు తెలియజేశారు.

అందుబాటులోగల వస్తుసామగ్రిని ఉపయోగించి, సిమెంట్‌బ్లాకులు, తలుపులు, కిటికీలు షెల్టర్లు తయారు చేసే పద్ధతులు నేర్పనున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో "హడ్‌కో" గృహ నిర్మాణ సంస్థకూడా ఇటువంటి సాంకేతిక పద్ధతులద్వారా, గృహ నిర్మాణం ఏర్పాటు ప్రతిపాదన గావించినట్లు ఆయన తెలిపారు.

చీమకుర్తి మండలానికి 'రోజ్' నిధులు

చీమకుర్తి, జూలై 16 [నవవార్త] : స్థానిక మండలంలోని వివిధ గ్రామాలకు జవహర్ రోజ్‌గార్ యోజన పథకం క్రింద 1990-91కి నిధులు మంజూరైనట్లు ఎం.డి.ఓ. శ్రీ ఎ. శేషగిరిరావు తెలియజేశారు. సర్పంచ్‌లు వెంటనే ప్రభుత్వ నిబంధనలననుసరించి 25 శాతం ఎక్కువ ఎస్టిమేట్‌తో కార్యాచరణ పథకం అమలుచేయాలని వారు తెలియచేశారు. సర్పంచ్‌ల ఎస్టిమేట్‌లు డి.డి.ఓ.కు అందిన వెంటనే మొదటి విడత నిధులు మంజూరు అవుతాయని ఆయన పేర్కొన్నారు.

ఘర్షణకు దారితీసిన 'బందే' వ్యవహారం

వెంకటగిరి, జూలై 16 (నవవార్త): బాలాయపల్లి మండలంలోని పల్లెపాడు గ్రామానికి చెందిన శ్రీ రాయపాటి శ్రీనివాసుల అవును అదే గ్రామానికి చెందిన శ్రీ బిళ్లు ఈశ్వరయ్య బిందిలిదొడ్డికి తోలుకుపోయాడు. ఈ విషయం తెలుసుకొన్న శ్రీనివాసులు, ఈశ్వరయ్య వద్దకు పోయి ఆవును వదలమని అడగగా, అందుకు రు. 10 'బందే' చెల్లిస్తే ఆవును ఇస్తానని చెప్పటం జరిగింది. ఈ విషయంలో ఇద్దరిమధ్య తగాదా కూడా జరిగింది. కొంతసేపటి తరువాత శ్రీ ఈశ్వరయ్య 15 మంది వ్యక్తులను వెంటబెట్టుకొని శ్రీ శ్రీనివాసుల ఇంటిపై దాడిచేసి, శ్రీనివాసులని, అతని తమ్ముడిని దారుణంగా కొట్టి గాయపరచారు. ఈ విషయాన్ని శ్రీనివాసులు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆకుపచ్చకార్డులకై ధర్నా

చీమకుర్తి, జూలై 16 (నవవార్త): ప్రకాశంజిల్లా చీమకుర్తి మండలంలో అర్హతవున్నవారికి రేషన్‌కార్డులు యివ్వాలని కోరుతూ స్థానిక ఎం.ఆర్.ఓ. కార్యాలయంవద్ద యిటీవల జిల్లా డి.వై.ఎస్.ఐ. ఆధ్వర్యంలో ధర్నా జరిగింది.

ఈ ధర్నాలో మండల పరిధిలోని సుమారు 500మంది పేదవారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మండల డి.వై.ఎస్.ఐ. నాయకుడు శ్రీ పోనాటి అంజయ్య, శ్రీ పి. వెంకటరావు, శ్రీ పి. వెంకయ్య, శ్రీ నల్లూరి కృష్ణయ్య నాయకత్వం వహించారు. అనంతరం వీరు తమకు ఆకుపచ్చ రేషన్‌కార్డులు యివ్వాలని కోరుతూ ఎం.ఆర్.ఓ. శ్రీ సోమలింగంకు విజ్ఞప్తి పత్రాలు అందచేశారు.

అలాగే సంతనూతలపాడులోకూడా ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సుమారు 400మంది ప్రజలు పాల్గొన్నారు.

కోర్కె తీర్చని యువతిని బ్లేడుతో కోసాడు

వెంకటగిరి, జూలై 16 (నవవార్త): కోటమండలం సిద్దవరం గ్రామానికి చెందిన శ్రీ పి. గోపాలయ్య అనే వ్యక్తి తన కోర్కె తీర్చలేదని అదే గ్రామానికి చెందిన ఒక యువతిని బ్లేడుతో కోసి తీవ్రంగా గాయపరచాడని పోలీసులు తెలిపారు. చికిత్స కోసం వైద్యశాలకు తరలించారు. నిందితుడు పరారీలో వున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మరోబస్సు దోపిడీయత్నం

నెల్లూరు, జూలై 16 (నవవార్త) : నెల్లూరు జిల్లాలో ఇటీవలి కాలంలో బస్సు దోపిడీలు పెచ్చుమీరిపోయాయి. నిత్యం రాత్రి సమయంలో జిల్లాలోని పలు ప్రాంతాలలో ప్రయాణించే ప్రయాణీకులు తమ గమ్యం చేరేదాకా భయం గుప్పెట్లో ప్రాణాల్ని పెట్టుకొని ప్రయాణం చేయాల్సిన దుర్గతి పట్టింది. నెల్లూరు జిల్లాకు దోపిడీల జిల్లాగా నామకరణం చేయమని ఎంతోమంది అనటం అనవాయితీ అయింది. ముఖ్యంగా గత ఆరుమాసాల కాలంలో జిల్లాలోని పలుప్రాంతాల్లో జరిగిన దోపిడీలు జిల్లా పోలీసు యంత్రాంగాన్ని ఛాలెంజ్ చేస్తున్నాయి. బస్సులు రాత్రి సమయాల్లో దోపిడీలకు గురికావటం సర్వసాధారణమై పోయింది. జిల్లా పోలీసు అధికారుల పైపర్యాన్ని ఈ దోపిడీలు ప్రశ్నిస్తున్నాయి.

ఇలా జిల్లాలో జరిగే సర్వసాధారణమైన దోపిడీల్లో భాగంగా శనివారం రాత్రి జిల్లాలోని వింజమూరు - ఆత్మకూరుల మధ్య జరిగిన బస్సు దోపిడీ మున్నెన్నడూ లేనివిధంగా కొత్త పంథాలో జరగడంతో ప్రయాణీకులు భయభ్రాంతులౌతున్నారు. గతంలో బస్సు దోపిడీలకు పాల్పడే దోపిడీదారులు కత్తులు, మారణాయుధాల్ని చేతబూని డ్రైవర్‌ను బెదిరించి, నిలువుదోపిడీలకు పాల్పడుతుండగా, శనివారం దోపిడీలో దుండగులు తుపాకీ ఉపయోగించటంతో ప్రజలు భీతిల్లిపోతున్నారు. జిల్లాలోని వింజమూరుకు 8 కిలోమీటర్ల దూరంలో శనివారం రాత్రి ఈ దోపిడీకి దుండగులు పాల్పడ్డారు.

ఆదివారం ఈ దుస్సంఘటన జరిగిన ప్రాంతాన్ని సందర్శించి వచ్చిన ఎ.ఎస్.పి. శ్రీ మోహన్‌రావు కథనం ఇలా ఉంది. శనివారం రాత్రి వింజమూరు, ఆత్మకూరు మధ్య రహదారిపై ఐదుగురు దుండగులు ముళ్లకంప అడ్డుపెట్టి బస్సు దోపిడీకి పాల్పడ్డారని చెప్పారు. ముళ్ళకంప అడ్డు ఉండటంతో డ్రైవర్ బస్సు వేగాన్ని తగ్గించాడని, బస్సు వేగాన్ని తగ్గించడంతో అందులో ఒక దుండగుడు రివాల్వర్ డ్రైవర్‌కు చూపి బస్సు నిలవమని కోరాడు. మిగిలిన నలుగురు దుండగులు కండక్టర్ తలుపు వద్దకు వచ్చి, తలుపు తీయమని కోరి, కండక్టర్ తలుపు తీయకపోవటంతో ఒక దుండగుడు తుపాకీతో కాల్పులు జరిపారు. బస్సులో మధ్యలో ప్రయాణిస్తున్న ఒక కానిస్టేబుల్ తన రివాల్వర్‌తో ప్రతికాల్పులు జరపగా ఒక దుండగుడికి గాయం తగిలింది. కండక్టర్ వద్ద వున్న క్యాష్‌బ్యాగ్‌ను ఒక దుండగుడు లాక్కొని వెళ్లాడు. అలాగే గాయపడ్డ వ్యక్తిని కూడా దుండగులు చేతులపై వేసుకొని పలాయనం చిత్తగించారు. గాయపడ్డ ఆ వ్యక్తి పరిస్థితి ఏమిటన్నది తెలియలేదు. ఈ సంఘటన తెలియడంతో అర్ధరాత్రి పోలీసులు సంఘటన ప్రదేశానికి చేరి పెద్దమెత్తున గాలింపు చర్యలు చేపట్టారు. కండక్టర్ వద్ద క్యాష్‌బ్యాగ్‌లో 704 రూపాయలు దుండగులు దోచుకుపోయారని, ఆ సమయంలో బస్సులో ఒక్క ప్రయాణీకుడు మాత్రమే ఉన్నారని ఎ.ఎస్.పి. శ్రీ మోహన్‌రావు తెలిపారు.

ఈ దోపిడీ సంఘటనలో దుండగులు తుపాకుల్ని ఉపయోగించటం జిల్లాలో సంచలనాన్ని కలిగించింది. తుపాకులు చేతబూనిన దుండగులు బస్సు దోపిడీకి పాల్పడటం ఇటీవల జరిగిన పలు బస్సు దోపిడీల్లో ఇదే ప్రథమం కావటం గమనార్హం.

తాపీపనివారికి తర్ఫీదు

ఒంగోలు, జూలై 16 (నవవార్త): తక్కువ ఖర్చుతో, నివాసగృహాలను నిర్మించుటకు, సాంకేతిక పరమైన విధానాలు తెల్సుకొనుటకు తాపీపని వారికి తగు శిక్షణ ఇచ్చేందుకుగాను ప్రకాశంజిల్లా శింగరాయకొండ గ్రామంలో 2 లక్షల రూపాయల వ్యయంతో ఒక నిర్మిత కేంద్రం త్వరలో స్థాపించనున్నట్లు ప్రకాశంజిల్లా హౌసింగ్ కార్పోరేషన్ మేనేజరు తెలియజేశారు.

అందుబాటులోగల వస్తుసామగ్రిని ఉపయోగించి, సిమెంట్‌బ్లాకులు, తలుపులు, కిటికీలు షెల్టర్లు తయారు చేసే పద్ధతులు నేర్పనున్నట్లు ఆయన తెలిపారు. ఈ విషయంలో అప్రమత్తంగా వ్యవహరించి సమస్యను సామరస్యంగా పరిష్కరించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

సద్దుమణిగిన జాలర్ల సమరం

నాయుడుపేట, జూలై 16 [నవవార్త] : ఆంధ్ర, తమిళనాడు జాలర్ల మధ్య పులికాట్ చేపల విషయమై చెలరేగిన ఘర్షణలు, ఉద్రిక్త పరిస్థితి ఉభయ రాష్ట్రాల పోలీసు అధికారులు తీసుకొన్న భద్రత చర్యల మూలంగా ప్రస్తుతానికి సద్దుమణిగి ఉంది. తమిళనాడుకు చెందిన 150 మందికిపైగా పోలీసులు ఆరంబాకం, భీములవారిపాళెం తదితర కుప్పాలపై గట్టి నిఘాచేసి ఉన్నారు. అలాగే ఆంధ్రా తీరంలో డి.ఎస్.పి. శ్రీ రమణకుమార్ నేతృత్వంలో సుమారు 70 మంది పోలీసులు శాంతిభద్రతలను పర్యవేక్షిస్తున్నారు.

ఇరువర్గాల జాలర్లు సద్దుమణిగి ఉన్నప్పటికీ ఆంధ్రాప్రాంతంలో జాలర్లు మాత్రం భయంతో తమ ప్రాంతాల నుండి వలను వెళ్తున్నారు. ఏది ఏమైనా ఇరు రాష్ట్రాల ఉన్నతాధికారులు ఈ విషయంలో అప్రమత్తంగా వ్యవహరించి సమస్యను సామరస్యంగా పరిష్కరించేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

సమస్యల పరిష్కారానికి కలిసిరండి

పాల్వంచ, జూలై 16 (నవవార్త) : సింగరేణి బొగ్గుగనుల సంస్థలో కార్మికుల సంఖ్

చౌతాలాబర్తరఫ్‌కు బి.జె.పి.డిమాండ్

న్యూఢిల్లీ, జులై 16: హర్యానా ముఖ్యమంత్రిగా శ్రీ ఓంప్రకాశ్ చౌతాలాను తొలగించాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేసింది. శ్రీ చౌతాలాను హర్యానా ముఖ్యమంత్రిగా తిరిగి నియమింపబడడంవల్ల ప్రస్తుత రాజకీయ సంక్షోభం ఏర్పడడంతో ఆ పార్టీపై డిమాండ్ చేసింది.

బి.జె.పి. జాతీయ కార్యవర్గ సభ్యులు, హర్యానాకు చెందిన కొందరు నాయకులతో జరిగిన ఒక సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆదివారం సాయంత్రం 90 నిమిషాల పాటు జరిగిన ఈ సమావేశం అనంతరం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. శ్రీ ఓంప్రకాష్ చౌతాలాను హర్యానా ముఖ్యమంత్రిగా నియమించడంతో ఏర్పడ్డ ఈ సంక్షోభాన్ని ఆయనను ఆ పదవి నుండి తక్షణమే తొలగించడంతోనే పరిష్కారమవుతుందని సమావేశం భావిస్తున్నట్లు ఆ ప్రకటన తెలిపింది. పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎల్.కె. అద్వానీ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

శ్రీ చౌతాలాకు మళ్లీ పట్టంగట్టటంతో ఈ పరిణామాలన్నీ సంభవించాయని, ఇవన్ని నివారించదగ్గవని ఆ ప్రకటన తెలిపింది.

ప్రధాని శ్రీ వి.పి. సింగ్ దేశంలో రాజకీయ అస్థిరత్వాన్ని తెచ్చారని, గత కొద్దిరోజులుగా జరిగిన పరిణామాలు నిజంగా దురదృష్టకరమైనవని బి.జె.పి. భావిస్తున్నట్లు ఆ ప్రకటనలో తెలిపింది. ముఖ్యంగా దేశం వెలువల నుండి లోపల నుండి అనేక సవాళ్లు ఎదురౌతున్న ఈ తరుణంలో ఇటువంటి పరిణామాలు సంభవించడం విచారకరమని బి.జె.పి. పేర్కొన్నది.

నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం తన అంతరంగిక సమస్యలను త్వరగా పరిష్కరించుకుని ఈ అస్థిరత్వానికి తెరదించగలదన్న ఆశాభావాన్ని పార్టీ వ్యక్తం చేసింది.

ఒక ప్రశ్నకు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ కృష్ణలాల్ శర్మ సమాధానం చెప్తూ తన రాజీనామాను ఉపసంహరించుకోవడానికి శ్రీ వి.పి.సింగ్ అంగీకరించడం "గొప్ప విషయమని" అన్నారు. అయితే ఇటువంటి పరిస్థితి అసలు ఏర్పడకుండా ఉండాల్సిందని తాము భావిస్తున్నట్లు మరోసారి చెప్పదలుచుకున్నామని ఆయన అన్నారు.

మేహం ఎన్నికల్లో జరిగిన హింసాకాండపై దర్యాప్తు జరపాలని పార్లమెంటులో బి.జె.పి. చేసిన డిమాండ్ గురించి ప్రస్తావించగా తమ పార్టీ ఆ డిమాండ్‌కు కట్టుబడి ఉందని శ్రీ శర్మ చెప్పారు.

తికాయిత్‌తో సహా 5 వేలమంది అరెస్టు

లక్నో, జులై 16: : భారతీయ కిసాన్ యూనియన్ కార్యకర్తలు 5 వేలమందిని అరెస్టు చేయటం ద్వారా వారిత్రక బేగం పాజ్‌మహల్ పార్క్ వద్ద మహేంద్రసింగ్ తికాయిత్ నాయకత్వాన జరపతలపెట్టిన ధర్నాను ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం నివారించింది.

శ్రీ తికాయిత్, భారతీయ కిసాన్ యూనియన్ (బి.కె.యు) నాయకులు పది మందిని బరేలా వద్ద శనివారం రాత్రి అరెస్టు చేశారు. కాగా 8 వేల మంది కార్యకర్తలను వార్‌బాగ్ రైల్వే స్టేషన్ వద్ద అరెస్టు చేశారు. 40 వాహనాలో మద్దతుదార్లతో కలిసి వస్తుండగా రాత్రి తికాయిత్‌ని నిర్బంధంలోకి తీసుకున్నారు. శ్రీ తికాయిత్‌తో ప్రయాణం చేస్తున్న కాచునుండి 315 బోర్‌రైపిళ్ళు రెండు, కొన్ని తూటాలను స్వాధీనం చేసుకున్నారు. నిర్బంధంలోకి తీసుకున్న నాయకులను ఎత్‌మర్ జైలులో నిర్బంధించారు.

భారతీయ కిసాన్ యూనియన్ కార్యకర్తల ప్రవేశాన్ని నిరోధించేందుకు అన్ని జిల్లాల కేంద్రాలలో పాలన యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. పాజ్‌మహల్ పార్కు వద్ద సభను, కిసాన్ పంచాయత్‌ను నిర్వహించేందుకు లక్నో జిల్లా అధికారులు అనుమతి నిరాకరించారు.

ఆదివారం ఉదయం లక్నో రైల్వే స్టేషన్ వద్ద హింసాయుత చర్యలకు పాల్పడిన రైతులను చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీలను ప్రయోగించగా నలుగురు కార్యకర్తలకు స్వల్పంగా గాయాలు తగిలాయి. కొన్నిచోట్ల బి.కె.యు కార్యకర్తలు గట్టి ప్రతిఘటనను ఇచ్చినప్పటికీ మొత్తం మీద శాంతియుతంగానే ఆందోళనకారుల నిర్బంధం జరిగింది.

ఆదివారం మధ్యాహ్నం పాజ్‌మహల్ పార్కు వద్ద శాసనసభ్యుడు శ్రీ నిర్వేంద్రకుమార్ మిశ్రా మరో 100మంది బి.కె.యు కార్యకర్తలను నిర్బంధించారు.

అధికారులు ఇంత కట్టుదిట్టంగా చర్యలు తీసుకున్నప్పటికీ చాలా మంది కిసాన్ యూనియన్ కార్యకర్తలు లక్నోలోకి బొరబడినట్లు వార్తలు తెలియజేస్తున్నాయి. ఈ పరిణామాల దృష్ట్యా శాసనసభ పరిసరాలలోకి ఇతరులెవ్వరు రాకుండా పాస్‌ల పద్ధతిని ప్రవేశపెట్టారు.

పంజాబ్‌లో 11మంది మృతి

చండీఘర్, జులై 16: : పంజాబ్‌లో గత 24గంటల కాలంలో జరిగిన వివిధ ఘటనలలో నలుగురు పౌరులతో సహా 11మంది ప్రాణాలు కోల్పోగా 2.15 లక్షల రూపాయల లూటీ జరిగింది.

పౌరులను గ్రూపులమధ్య తగాదాల పర్యవసానంగా బాటాల జిల్లాలో ఇద్దరు చనిపోయారు. తూటాలతో నిండిన వారి మృతదేహాలను ఈరోజు ఉదయం పోలీసులు కనుగొన్నారు. ఈ నేరానికి తమదే బాధ్యత అని ఖలిస్తాన్ కమాండో ఫోర్స్ డిప్యూటీ చీఫ్ సుఖ్వీందర్‌సింగ్ పన్సా పేర్కొన్నారు.

విగ్రహాల దొంగల అరెస్టు

మంగళగిరి, జులై 16 (నవవార్త): శుక్రవారం రాత్రి ఇక్కడకు సమీపంలో పోల్కంపాడు దేవస్థానంలో విగ్రహాలను చోరీ చేసిన నేరస్తులను తాడేపల్లి పోలీసులు ఆదివారంనాడు పట్టుకొని విగ్రహాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలియచ్చింది.

రామాలయ నిర్మాణం ప్రమాదకరం: చంద్ర

లక్నో, జులై 16: : అయోధ్యలోని వివాదాస్పద ప్రదేశంలో రామాలయ నిర్మాణం తీవ్ర పర్యవసానాలకు దారితీయగలదని జనతాదల్ నేత శ్రీ చంద్రశేఖర్ హెచ్చరించారు.

"మత సామరస్యత, జాతీయ సమైక్యత" అన్న అంశంపై నాలుగు రామ పక్ష పార్టీలు సి.పి.ఐ., సి.పి.ఎం, ఆర్.ఎస్.పి, ఫార్వర్డ్ బ్లాక్ కలసి ఏర్పాటుచేసిన సదస్సులో శ్రీ చంద్రశేఖర్ ప్రసంగించారు. "మతాన్ని గౌరవించవలసిందే. అయితే ఇది ఛాందసవాద ధోరణికి వెళ్ళితే ప్రమాదకరంగా తయారవుతుంది" అని శ్రీ చంద్రశేఖర్ అన్నారు. స్వాతంత్ర్యానంతరం మత అల్లర్లలో అనేకమంది ప్రాణాలు కోల్పోయారని, యుద్ధాలలో ప్రాణనష్టం కన్న ఇది చాలా ఎక్కువగా వున్నదని చెప్పారు.

మత ఛాందసవాదం జాతీయ ఐక్యతకు ఎక్కువగా ప్రమాదాన్ని తెచ్చిపెడుతుంది. స్వాతంత్ర్య కాలంలో ఈ ముప్పుకు వ్యతిరేకంగా పోరాడిన నాయకులు అనేకమంది వుండేవారని, ఇప్పుడు అటువంటి అవకాశం లేదని తెలిపారు. ఒకవేళ అటువంటి నాయకులున్నప్పటికీ వారు కొంచెం తగ్గివుంటున్నారు" అని చెప్పారు. త్వరపడి తీసుకునే రాజకీయ నిర్ణయాలు, రాజకీయ అవకాశవాదం జాతీయ ఐక్యతపై తీవ్ర పర్యవసానాలను కలుగజేస్తుందని తెలిపారు. దేశం ఎదుర్కొంటున్న సమస్యలు జటిలమైనవని మతతత్వ ఉన్మాదం తలకెక్కితే అన్ని విషయాలను ప్రజలు మరిచిపోతూవుంటారని అన్నారు.

'కలహాలు చేటుతెస్తాయ్'

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 16: : రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీకి చెందిన కొందరు వ్యక్తులు శ్రీ చెన్నారెడ్డి నాయకత్వంపై అసమ్మతిని వ్యక్తం చేస్తూ బహిరంగ సభలు నిర్వహించటం, పత్రికల కెక్కటం సరైన ధోరణికాదనీ, ఇది శ్రీ రాజీవ్‌గాంధీని బలహీన పరచేందుకు చేసే ప్రయత్నమే అవుతుందని అఖిల భారత్ కాంగ్రెస్ కమిటీ సంయుక్త కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ పరిశీలకుడు శ్రీ ఎమ్. రామచంద్రన్ పేర్కొన్నారు.

తుపాను తాకిడికి గురైన కోస్తాప్రాంతాన్ని శ్రీ రాజీవ్‌గాంధీ రేపటి నుండి పర్యటించనున్నందున, ఏర్పాట్ల పర్యవేక్షణకు శ్రీ రామచంద్రన్ నేడిక్కడకు వచ్చారు.

పార్టీ కార్యకర్తలతోను, కొందరు శాసన సభ్యులతోను, పార్లమెంటు సభ్యులతోను చర్చించిన అనంతరం శ్రీ రామచంద్రన్ విశాఖపట్నం వెళ్ళారు. పార్లమెంటు సభ్యుడు శ్రీ కె. ఎన్. రావు, శాసన సభ్యులు శ్రీయుతులు హరిరామజోగయ్య, విష్ణువర్ధనరెడ్డి, కె. వి. నర్సిరెడ్డి, గోవర్ధన్, పి. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ కె. కేశవరావు, సంయుక్త కార్యదర్శి శ్రీ మర్రి శశిధర రెడ్డి ప్రభృతులు ఆయనకు స్వాగతం పలికారు. డా. వై. ఎస్. రాజశేఖరరెడ్డి బహిరంగ సభలు నిర్వహిస్తూ పార్టీ నాయకత్వంపై ధ్వజమెత్తుతున్నారనీ, ఇలాంటి అసమ్మతి ధోరణులను నిర్మూలించేందుకు పార్టీ అధిష్టానవర్గం కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి విధేయులు శ్రీ రామచంద్రన్ కోరినట్లు తెలిసింది.

శ్రీ రాజశేఖరరెడ్డి సభలకు హాజరవుతున్న జనాలసంఖ్య ఏమాత్రం వుంటుందనీ, ఏఏ ఎమ్మెల్యేలు, పార్లమెంటు సభ్యులు ఆ సభల్లో పాల్గొంటున్నది ఆయన వారిని అడిగి తెలుసుకున్నారు.

ఎ. ఐ. సి. సి.
సంయుక్త కార్యదర్శి
రామచంద్రన్

వై.ఎస్.తో, కె.ఎస్.తో మాట్లాడుతాం

ఇదిలా వుండగా రాష్ట్ర కాంగ్రెస్‌లోని అసమ్మతిని గూర్చి కొందరు పత్రికా ప్రతినిధులు శ్రీ రామచంద్రన్‌ను ప్రశ్నించగా "అసమ్మతి గురించి మాకు కూడా తెల్సింది. పార్టీ అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీకి కూడా తెలియజేస్తున్నాం. ఇప్పుడే శ్రీ కె. ఎన్. రావుతో మాట్లాడాను. ఒకసారి శ్రీ రాజశేఖరరెడ్డిని, కె. ఎన్. రావునీ ఢిల్లీ పిలిపించి మాట్లాడుతామని చెప్పారు.

ఇంకొక ప్రశ్నకు జవాబిస్తూ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి సాధ్యమైనంత త్వరలోనే అధ్యక్షుణ్ణి నియమిస్తామనీ, వెలాఖరులోగా ముఖ్యమంత్రి శ్రీ చెన్నారెడ్డి కూడా తిరిగొస్తారు కనుక పని మరింత సులువు కాగలదని ఆయన అన్నారు.

శ్రీ రాజీవ్‌గాంధీ రాక సందర్భంగా ఏర్పాట్లు పర్యవేక్షించేందుకు శ్రీ రామచంద్రన్‌తోపాటు ఎ. ఐ. సి. సి. సంయుక్త కార్యదర్శి శ్రీ షహ్రాజ్ అహ్మద్, విశాఖ లోక్‌సభ సభ్యురాలు శ్రీమతి ఉమా గజపతిరాజు కూడా వచ్చారు. శ్రీ రామచంద్రన్‌తోపాటు పి. సి. సి. సంయుక్త కార్యదర్శి శ్రీ సుధాకరరెడ్డి కూడా విశాఖ వెళ్ళారు.

దారిదోపిడి

మేడికొండూరు, జులై 16: (నవవార్త): మోటారు సైకిల్‌పై వెడుతున్న ముగ్గురు దారిదోపిడీకి గురైనారు. మేడికొండూరు మండలం పేరి పురం గ్రామ కాపురస్తులు శుక్రవారం రాత్రి మోటారు సైకిల్‌పై వెడుతుండగా ఈ దారిదోపిడీ జరిగింది. ఉప్పలూరి వెంకట్రావు, కుంబా వాగయ్య, మొక్కపాటి శేషగిరిరావులను గుర్తు తెలియని నలుగురు వ్యక్తులు అటకాయించి వాళ్ళవద్దగల రు.2150లను, వారి దోచుకున్నారు. వారంతా బనియన్లు ధరించారని ఎన్.ఐ. కోటేశ్వరావు చెప్పారు. దర్యాప్తు జరుగుతోంది.

సింధ్‌లో బాంబుప్రేలుళ్లు: 50 మంది మృతి

కరాచి, జులై 16: : సింధ్ ప్రాంతంలో అతిపెద్ద పట్టణాలలో రెండవదైన హైదరాబాద్‌లో వరుసగా బాంబు ప్రేలుళ్లు జరిగి మహిళలు, పిల్లలతో సహా కనీసం 50 మంది చనిపోయారు. వంద మందికిపైగా గాయపడ్డారు.

లాహోర్ వెళ్లే కరాచి ఎక్స్‌ప్రెస్ రైలులోని సెకండ్‌క్లాస్ బోగీ హైదరాబాద్ స్టేషన్ దాటిన కొద్దిసేపటికి ప్రేలిపోయి కనీసం 15 మంది మరణించారని అనేక మంది గాయపడ్డారని ప్రత్యక్షసాక్షులు తెలిపారు.

మరో అరగంటలోనే హైదరాబాద్ నగరంలో పలుచోట్ల బాంబులు ప్రేలాయి. స్థానిక కాలమానం ప్రకారం మధ్యాహ్నం 2, 2-30 గంటలకు మధ్య ఈ బాంబు పేలుళ్లు సంభవించాయి. 40మందిని బితల్, లతీఫ్‌బాద్ ఆసుపత్రిలో 32 మందిని సివిల్ ఆసుపత్రిలో చేర్చారు.

లతీఫ్‌బాద్‌లో చట్టాన్ని అమలు పరిచే సంస్థలకు, ఒక గుంపునకు మధ్య జరిగిన తుపాకీ కాల్పుల్లో పలువురు చనిపోగా పది మంది గాయపడ్డారని ఒక ప్రభుత్వ వార్తా సంస్థ తెలిపింది.

సింధ్ జాతీయ నాయకుడు శ్రీ ఖాదిర్ మగ్సిని అక్రమంగా నిర్బంధించి చిత్రహింసలు పెట్టడానికి నిరసనగా సింధ్ విద్యార్థి సమాఖ్య బంద్‌కు పిలుపు ఇవ్వడం, ఈ బాంబులు ప్రేలడం ఒకేసారి జరిగాయి. హైదరాబాద్ నగరంలోని పలుచోట్ల అల్లర్లు జరిగినట్లు వార్తలు అందాయి. పరిస్థితి తీవ్రంగా ఉన్న ప్రాంతాలలో గస్తీ దళాలు తిరుగుతున్నాయి.

పోలీస్ స్టేషన్‌లోనే బాంబు ప్రేలింది!

నర్సరావుపేట, జులై 16: (నవవార్త): స్థానిక పోలీస్ స్టేషన్‌లోనే బాంబుప్రేలి దద్దరిల్లింది. నర్సరావుపేట మట్టుప్రక్కల అనేక గ్రామాల్లో ఇంతవరకు బాంబులు ప్రేలడం మామూలుగానే జరుగుతూనే ఉన్నాయి. కానీ శనివారం మధ్యాహ్నం నర్సరావుపేట రూరల్ పోలీస్ స్టేషన్‌లోనే బాంబు ప్రేలడంతో పలువురు ముక్కుమీద వేలేసుకున్నారు. బాంబు ప్రేలగానే స్టేషన్‌లో ఉన్న వారంతా బయటకు పరిగెత్తుకు వచ్చారు. మట్టుప్రక్కల గ్రామాల్లో బాంబులు ప్రేలడం, అక్కడికి పోలీసులు వెళ్లి గాలించి బాంబుల్ని పట్టుకురావడం దాడుడం జరుగుతుంది. అలా తెచ్చిన బాంబు ఒకటి స్టోర్ రూమ్‌లో ప్రేలింది. ఏ విధమైన ప్రమాదం, నష్టం జరగలేదు. వార్తను పోలీసులు బాహాటంగా చెప్పడం లేదు.

హత్యాయత్నం కేసులో 15మంది మార్క్సిస్టులఅరెస్టు

జగ్గయ్యపేట, జూలై 15 (నవవార్త) : జగ్గయ్యపేట మండలంలోని షేర్ మహమ్మద్‌పేట గ్రామంలో ఈనెల 5వ తేదీన కాంగ్రెస్ వర్గీయులపై హత్యాయత్నం జరిపిన మార్క్సిస్ట్ పార్టీ కార్యకర్తలు 15 మందిని స్థానిక సి.ఐ. శ్రీ జి. మోహనరావు ఆధ్వర్యంలో పిల్లకల్లు ఎస్.ఐ. శ్రీ కె. చిట్టిబాబు అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో కాతనబోయిన అంగారావు, షేక్ మస్తాన్, మండు వెంకటి, లింగబోయిన వెంకటేశ్వర్లు, షేక్ జాన్‌సాహెబ్, జల్లా అంజయ్య, మోరే శ్రీనివాసరావు, షేక్‌మాబు, కాకనలోయిన చిన్న లింగయ్య, కొల్లి బ్రహ్మం, మారుతి వెంకులు, పొట్టం వెంకటి, ఆకం కృష్ణ షేక్ హుసేన్, పుట్టం కోటయ్య వున్నారు. వీరందరిని స్థానిక న్యాయమూర్తి శ్రీ వి. సహదేవుడు ముందు హాజరుపర్చగా సోమవారం నాడు మరలా కోర్టులో నిందితులను హాజరు పర్చవలసినదిగా ఆదేశించారు. అయితే ప్రధాన నిందితులను హాజరు పర్చలసినదిగా ఆదేశించారు. అయితే ప్రధాన నిందితుడైన షేర్ మహమ్మద్‌పేట గ్రామ సర్పంచ్ గొట్టిముక్కల సైదారెడ్డి పరారీలో వున్నాడని ఎస్.ఐ. తెలిపారు. గ్రామంలో నెలకొనివున్న పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించేందుకుగాను జిల్లా ఎస్.పి. శ్రీరాం తివారి శుక్రవారం రాత్రి సందర్శించారు. ప్రస్తుతం గ్రామంలో ప్రశాంత వాతావరణం నెలకొని వుంది.

అవినీతికి పాల్పడ్డ నెహ్రూ,ఖాన్: దేవీలాల్

న్యూఢిల్లీ, జులై 16: : వాణిజ్య మంత్రి శ్రీ అరుణ్ నెహ్రూ, ఇంధనశాఖ మంత్రి శ్రీ ఆరిఫ్ మహమ్మద్‌ఖాన్ అవినీతికి పాల్పడ్డారని ఉపప్రధాని శ్రీ దేవీలాల్ ఆరోపిస్తూ, నైతిక విలువల గురించి మాట్లాడే హక్కు వారికి లేదని అన్నారు.

ప్రధాని శ్రీ వి.పి. సింగ్‌కు శ్రీ దేవీలాల్ ఒక లేఖ రాస్తూ పాస్పరిక్ ఆసిడ్, డై- అమ్మోనియం ఫాస్ఫేట్ ఎరువులను దిగుమతి చేసుకోవడానికి సంబంధించి వాణిజ్య శాఖలో అవకతవకలు జరిగాయని ఆరోపించారు.

గ్యాస్ టర్బైన్‌లను కొనుగోలు చేయడంలో తక్కువ ధరకు సరఫరా చేస్తున్న వారి నుండి ఇంధనశాఖ వాటిని కొనుగోలు చేయలేదని ఆయన ఆరోపించారు.

శ్రీ ఓంప్రకాశ్ చౌతాలాను హర్యానా ముఖ్యమంత్రిగా తిరిగి నియమించడానికి నిరసనగా శ్రీ నెహ్రూ, శ్రీ ఖాన్‌లు రెండు రోజుల క్రితం తమ పదవులకు రాజీనామా చేసిన విషయం పాఠకులకు తెలిసిందే.

శ్రీ దేవీలాల్ ఆరోపణలను త్రోసిపుచ్చుతూ ఆయన లేఖకు సమాధానం రాయాలని శ్రీ నెహ్రూ, శ్రీ ఖాన్‌లు అనుకుంటున్నట్లు తెలిసింది. ఈఆరోపణలను రుజువుచేస్తే ప్రజాజీవితం నుండి తాము వైదొలగగలమని కూడా వారు ఆ సమావేశంలో పేర్కొన్నట్లుతెలిసింది.

కూలిపోయిన వైమానికదళం విమానం

తిరువనంతపురం, జులై 16: : ఐదుగురు ప్రయాణం చేస్తున్న భారత వైమానిక దళానికి చెందిన ఎన్-కె విమానం కేరళ-తమిళనాడు సరిహద్దులలో కూలిపోయింది.

మద్రాసులోని తాంబరం స్థావరం నుండి ఈ విమానం తిరువనంతపురం బయలుదేరింది. జంట ఇంజనుల విమానం ఎక్కడ కూలిపోయిందో ఇచ్చి తమైన జాడ లభించలేదు. దాని కొరకు గాలింపు కొనసాగుతూనే ఉన్నది.

దేవీతో 'ఢీ'కి వి.పి రెడ్డి

న్యూఢిల్లీ, జులై 16:: హర్యానా ముఖ్యమంత్రి శ్రీ ఓంప్రకాశ్ చౌతాలా వ్యవహారాన్ని 24 గంటల లోపు పరిష్కరించాలని జనతాదల్ అధ్యక్షులు శ్రీ ఎస్. ఆర్. బొమ్మయ్‌కి అల్టిమేటమ్ జారీచేయటం ద్వారా అవసరమైతే ఉప ప్రధానమంత్రి శ్రీ దేవీలాల్‌తో తలపడేందుకు ప్రధానమంత్రి శ్రీ వి.పి. సింగ్ సిద్ధపడుతున్నట్లు రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. తమ కుమారుడైన శ్రీ చౌతాలాను తొలగించాలనే డిమాండ్‌పై వెనక్కి తగ్గేందుకు శ్రీ దేవీలాల్ నిరాకరించటంతో గత్యంతరం లేని పరిస్థితిలో శ్రీ వి.పి. సింగ్ పడిపోయారు. ఇందుకు అనుగుణంగా ఉభయ పక్షాలవారు బలాలను సమీకరిస్తున్నారు. ఇందులో భాగంగానే శ్రీ చౌతాలాను తొలగించాలని కోరుతూ 13 మంది మంత్రులు రాజీనామా చేశారు. అయితే శ్రీ చౌతాలాను తొలగించే ప్రయత్నాన్ని వమ్ముచేసేందుకు హర్యానా జనతాదల్ శాసనసభ్యులందరు ఢిల్లీలోనే మకాం వేసి వున్నారు. కాగా ఈ వ్యవహారంలో శ్రీ వి.పి. సింగ్‌కు స్వేచ్ఛ నివ్వాలని నేషనల్ ఫ్రంట్ ప్రెసిడియం నిర్ణయించి ఆయనకే నైతిక మద్దతును తెలిపినట్లు రాజకీయ పరిశీలకులు పరిగణిస్తున్నారు. కాగా చౌతాలా వ్యవహారం వల్ల ఏర్పడిన సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు అవసరమైన ఎటువంటి చర్యనైనా తీసుకునే పూర్తి స్వేచ్ఛను ప్రధానమంత్రికి నేషనల్ ఫ్రంట్ ప్రెసిడియం ఇచ్చినట్లు తెలియచ్చింది.

ప్రధానమంత్రి నివాసంలో శ్రీ యన్.టి. రామారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న కేంద్ర మంత్రి ఈ విషయాన్ని తెలిపారు.

సంక్షోభాన్ని పరిష్కరించటంలో దళ్ అధ్యక్షులు శ్రీ బొమ్మయ్ విఫలమయ్యే పక్షంలో శ్రీ విశ్వనాథ్ ప్రతాప్‌సింగ్ తగు చర్య తీసుకొనవచ్చునని ఆయన అన్నారు. సంక్షోభం పరిష్కారంలో ఎటువంటి జాప్యం జరిగినా అది జనతాదల్ పార్టీకేగాక ఫ్రంట్ ప్రభుత్వానికే నష్టం కలుగుతుందని భావిస్తున్నారు. అనిశ్చిత స్థితిని కొనసాగించరాదని ఆ మంత్రి చెప్పారు. ఇంతకన్న ఎక్కువ అధికారాన్ని, తోడ్పాటును ఎలా ఫ్రంట్ అందించగలదని ఆ మంత్రి ప్రశ్నించారు.

ఎం.ఎల్.ఏల నిర్ణయానికి కట్టుబడతా: చౌతాలా

న్యూఢిల్లీ, జులై 16: తాను ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని పెల్లుబుకుతున్న డిమాండ్‌పై హర్యానా లెజిస్లేచర్ పార్టీ తీసుకున్న నిర్ణయానికి తాను కట్టుబడి వుంటానని హర్యానా ముఖ్యమంత్రి శ్రీ ఓంప్రకాష్ చౌతాలా అన్నారు.

తనతో సహా ప్రతిఒక్కరూ శాసనసభ్యుల నిర్ణయాన్ని ఆమోదించాలని ఆయన అన్నారు.

ఆదివారం రాత్రి శ్రీ చౌతాలా దూరదర్శన్‌లో మాట్లాడుతూ తనను లెజిస్లేచర్ పార్టీ నాయకునిగా ఎన్నుకున్న శాసనసభ్యులందరూ ఇప్పుడు రాజధానిలో ఉన్నారని, వారు కేంద్రనాయకులతో చర్చలు జరుపుతున్నారని తెలిపారు.

ఎన్.యు. పరిధిలో డిగ్రీ సీట్లు పెంపు?

గుంటూరు, జులై 16: (నవవార్త): నాగార్జున యూనివర్సిటీ పరిధిలోని కళాశాలల్లో బి.ఏ., బి.కాం. కోర్సులలో 60నుండి 80 సీట్లకు, బి.ఎస్.సి.లో 48నుండి 60కి సీట్లు పెంచుతూ ఉత్తర్వులు జారీ కానున్నట్లు తెల్సింది. బి.ఎ., బి.ఎస్.సి. ఫలితాలు వెలువడిన వెంటనే ఆయా కళాశాలల్లోనే మార్కుల లిస్టులు తీసుకోవచ్చునని అధికారులు తెలిపారు.

కలెక్టరు బదిలీ లేనట్లే!

గుంటూరు, జులై 16: (నవవార్త): గుంటూరు జిల్లా కలెక్టరు శ్రీ ప్రియదర్శీదాస్ బదిలీ ఆలోచనను ప్రభుత్వం విరమించుకొన్నట్లు తెల్సింది.

దీక్షకు మున్సిపల్ ఛైర్మన్‌లనిర్ణయం

తిరుపతి, జులై 16: : ప్రజలనుండి ప్రభుత్వం నేరుగా పనులు చేస్తున్న అమ్మకపుపన్ను, వృత్తిపన్ను, వినోదపుపన్నులనుండి తగు మొత్తంలో నిధులను అగమ్య చిరరీగా మునిసిపాలిటీలకు చెల్లించని పక్షంలో నిరవధిక నిరాహారదీక్ష ప్రారంభించాలని ఛాంబర్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ ఛైర్మన్ కార్యవర్గం ఆదివారంనాడు నిర్ణయించింది.

ఇక్కడ జరిగిన ఒక సమావేశం అనంతరం పై విషయాన్ని ఆ సంస్థ అధ్యక్షుడు శ్రీ ఇ.వి. సత్యనారాయణ పత్రికా విలేకరులకు వెల్లడిచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం పన్నులు పూర్తిగా వసూలు చేస్తున్నప్పటికీ మునిసిపాలిటీలకు తగు నిధులు సమకూర్చడంలేదని అన్నారు.

వివిధ రకాల పన్నులను రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు పెంచుతున్నప్పటికీ ఆ పన్నులనుండి మునిసిపాలిటీలకు రావల్సిన వాటామాత్రం పెంచలేదని, అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం నిర్ణయించిన వాటాయే ఇంకా కొనసాగుతున్నదని ఆయన అన్నారు.

తమ డిమాండ్‌లను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైన పక్షంలో రాష్ట్రంలోని 112 మంది మునిసిపల్ ఛైర్మన్‌లు "తిరగబడతార"ని శ్రీ సత్యనారాయణ హెచ్చరించారు.

మునిసిపాలిటీలకు చెల్లించాల్సిన అన్ని బకాయిలను చెల్లించామని పురపాలకశాఖ మంత్రి శ్రీ ఆర్. . చెంగారెడ్డి చెప్పిన మాటలు వాస్తవంకాదని ఆయన అన్నారు. మొత్తం వందకోట్ల రూపాయలు బకాయి ఉండగా వాటిలో కేవలం కొన్ని కోట్లను మాత్రమే విడుదల చేశారని ఆయన తెలిపారు.

మున్సిపల్ కౌన్సిల్‌ల ఎక్స్ అఫీషియో సభ్యులైన పార్లమెంటు సభ్యులు, రాష్ట్ర అసెంబ్లీ సభ్యులు పురపాలక సంఘాల బదిలీలలో, దిన చర్యలలో జోక్యం చేసుకుంటున్నారని, ఇకముందు దీనిని సహించేదిలేదని ఆయన అన్నారు.

పురపాలక సంఘాల అధికారులను నియమించడంలో, వారిని బదిలీ చేయడంలో పురపాలక సంఘాల ఛైర్మన్‌లకు అధికారం లేకపోవడంవల్లకూడా తమ సంస్థ ఆగ్రహంతో ఉందని ఆయన అన్నారు.

మునిసిపాలిటీలలోని ఉపాధ్యాయేతర సిబ్బంది వర్తీసులను రాష్ట్ర వర్తీసుల్లో చేర్చాలని సమావేశం డిమాండ్ చేసిందని శ్రీ సత్యనారాయణ తెలిపారు.

రాష్ట్ర ఉపాధ్యాయ సిబ్బంది వర్తీసులను ఇదివరకే రాష్ట్ర వర్తీసుల్లో చేర్చారు. ఉపాధ్యాయేతర సిబ్బంది వర్తీసులను రాష్ట్ర వర్తీసుల్లో చేర్చడంవల్ల కేవలం రూ. 3 కోట్లు మాత్రమే అదనపు భారం ప్రభుత్వంపై పడుతుందని వివరించారు.

గృహనిర్మాణానికి రు.51576 కోట్లు

న్యూఢిల్లీ, జులై 16:: ఎనిమిదవ ప్రణాళికాకాలంలో గృహనిర్మాణ కార్యకలాపాలకు 51576 కోట్ల రూపాయల మేరకు పెట్టుబడులు కావలసి వుంటాయని వాణిజ్య, పారిశ్రామిక మండలం సమాఖ్య (ఫిక్కి) అంచనా వేసింది.

1989 ధరల ప్రాతిపదికపై ఈ అంచనాను చేశారు. "ఎనిమిదవ ప్రణాళికాకాలంలో గృహవసతి, ఉపాధి అవకాశాలు" అన్న అంశంపై అధ్యయనం రూపంలో ఒక నివేదికను ఫిక్కి రూపొందించింది. పట్టణ ప్రాంతాలలో జనాభా విపరీతంగా పెరిగిపోయిందుచే ఇండ్ల కొరతకూడ గణనీయంగా వుండగలదని అంచనాలో తెలిపారు.

సంక్షోభం వి.పి సృష్టియే

న్యూఢిల్లీ, జులై 16: : రాజీనామాను ఉపసంహరించుకునేందుకు ప్రధానమంత్రి శ్రీ వి.పి. సింగ్ అంగీకరించినప్పటికీ జనతాదల్‌లో సంక్షోభం ఇంకా అపరిష్కృతంగానే మిగిలిపోయి వున్నదని కాంగ్రెస్ (ఐ) ప్రకటించింది.

రాజీనామా ఉపసంహరణకు ప్రధానమంత్రి అంగీకరించారని ఫ్రంట్ ఛైర్మన్ శ్రీ ఎన్.టి. రామారావు చేసిన ప్రకటనపై కాంగ్రెస్ (ఐ) ప్రతినిధి శ్రీ యం. జె. అక్బర్ వ్యాఖ్యానిస్తూ ఈ మొత్తం వ్యవహారం శ్రీ వి.పి.సింగ్ యొక్క దగాకోరుతనాన్ని తెలియజేస్తున్నది" అని అన్నారు.

ప్రధానమంత్రి కార్యాలయాన్ని నవ్వులాట వ్యవహారంగా శ్రీ వి.పి. సింగ్ మార్చి వేశారు. రాజీనామా వ్యవహారం బూటకం మాత్రమేననే మా పార్టీ ప్రకటనను తాజా నిర్ణయాలు ధృవీకరిస్తున్నాయి. వి.పి. సింగ్ సృష్టించిన రాజకీయ సంక్షోభాన్ని మరుగు పరిచేందుకుగాను ప్రజలను దగా చేసే ప్రయత్నంమాత్రమే ఇది. ఏమైనా ఒకటి మాత్రం నిజం. ప్రజల విశ్వాసాన్ని వి.పి. సింగ్ ప్రభుత్వం కోల్పోయింది" అని శ్రీ అక్బర్ అన్నారు.

హర్యానా ముఖ్యమంత్రి శ్రీ

వెండిని అక్రమంగా రవాణాచేస్తూ పట్టుబడిన దొంగలు, వీరిలో 10మంది పాకిస్తాన్‌వారే.

విశాఖలో పట్టుబడిన దుబాయ్ ఓడలో దొరికిన వెండి దిమ్మెలు

వెండి అక్రమరవాణా: నేరస్తుల నిర్బంధం

విశాఖపట్టణం, జూలై 16 (నవవార్త): ఈ నెల 12వ తేదీన నర్సాపురంవద్ద సముద్రతీరంలో 5కోట్ల రూపాయల విలువైన 7500 కేజీల వెండి దొంగరవాణా జరుగుతుండగా కోస్టుగార్డు సిబ్బంది ఓడను అటకాయించి పట్టుకున్నవిషయం పాఠకులకు తెలిసిందే.

ఈ ఓడలో 11మంది వున్నారు. 10మంది పాకిస్తానీయులు, ఒక తమిళుడు వున్నారు. దుబాయ్‌నుండి ఈ ఓడ 29వ తేదీన బయలుదేరింది. ఈ ఓడపేరు 'అల్‌బదార్'. మద్రాస్ డైరక్టర్ ఆఫ్ రెవిన్యూ ఇంటెలిజన్సునుండి విశాఖ కోస్టుగార్డు సిబ్బందికి వచ్చిన సమాచారాన్నిబట్టి ఈ నెల 11వ తేదీ ఉదయం నుండి నిఘావేశారు. బందరు, అంతర్వేదుల మధ్య ఈ దొంగరవాణా ఓడ ఒడ్డుకు రావచ్చని వచ్చిన సమాచారంతో ఈ కోస్టుగార్డు సిబ్బంది నర్సాపురం సమీపంలో నిఘావేశారు. 12వ తేదీ పగలు 11గంటలకు ఈ ఓడను రాడార్ గుర్తించగా వెంటబడి కాల్పులు కూడా జరిపి పట్టుకున్నారు.

పంపు కనక్షన్ ఇవ్వలేదు

ఉప్పుగుండూరు, జూలై 16 (నవవార్త): గ్రామంలో మంచినీటి ఓవర్ టాంక్ నిర్మాణం చేపట్టి ఏళ్ళు గడచినా ఇంతవరకు ట్యాప్ కనక్షన్ ఇవ్వలేదని టి.డి.పి. కార్యదర్శి శ్రీ కాట్రాగడ్డ శింగయ్య తెలిపారు. తన వద్ద నుండి పైప్ కనక్షన్ కోసం రు. 525 కట్టించుకున్నారని తాను టి.డి.పి. కార్యదర్శి అవడంవల్ల ఇంతవరకు పైపు కనక్షన్ ఇవ్వలేదని ఆయన ఆరోపించారు.

కార్యకర్తలుప్రజా సేవకు సిద్ధం కావాలి

నగరం, జూలై 16 (నవవార్త): నిజాంపట్నం మండలంలోని దర్యేసుపాలెంలో నిర్వహించిన ఖాజీపాలెం డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం శిబిరం ఇటీవల ముగిసింది.

ఈ ముగింపు సమావేశానికి ఖాజీపాలెం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ కె. రామరాజు అధ్యక్షత వహించారు. స్థానిక శాసనసభ్యురాలు శ్రీమతి ఈపూరి సీతారావమ్మ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. నిజాంపట్నం మండలాధ్యక్షులు శ్రీ మోపిదేవి వెంకటరమణారావు, ఎ.ఇ. శ్రీ ఎన్.వి.ఎస్. వరప్రసాదాచార్యులు ఇంకా పలువురు గ్రామప్రముఖులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

శ్రీమతి సీతారావమ్మ మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు, జాతీయ సేవా సంస్థలు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు చూసి అయినా పార్టీ కార్యకర్తలు ప్రజా సేవకు సిద్ధపడాలని అన్నారు. జాతీయ సేవాసంస్థ విద్యార్థులకు గ్రామస్తుల తరఫున శ్రీ హస్సన్ ఖాన్ కృతజ్ఞతలు తెలియజేశారు.

ఫ్రంట్ వ్యవహారం వారి ఆంతరంగికం

(1వ పేజీ తరువాయి)

కాంగ్రెస్ (ఐ) కార్యకర్తలను కోరటం జరిగిందని శ్రీ రాజీవ్ చెప్పారు.

అసమ్మతి వ్యవహారం భగత్ చూస్తారు

ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డికి వ్యతిరేకంగా బహిరంగంగా కొందరు కాంగ్రెస్ నాయకులు చేస్తున్న కార్యకలాపాలను పత్రికా ముఖంగా చేస్తున్న ప్రకటనలను డాక్టర్ చెన్నారెడ్డి వర్గానికి చెందిన ఎం.ఎల్.ఎ. లు కాంగ్రెస్ (ఐ) నాయకులు ఎలువురు పార్టీ అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీ దృష్టికి తీసుకువచ్చారు.

ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి విధానాలకు వ్యతిరేకంగా బహిరంగంగా ప్రకటనలు చేస్తూ విమర్శలు గుప్పిస్తున్న వారిపై చర్యలు తీసుకోవలసిందిగా ఎలువురు నాయకులు, ఎం.ఎల్.ఎ.లు వినతి పత్రాలను శ్రీ రాజీవ్‌గాంధీకి సమర్పించారు.

విమానా శ్రయంలో లాంజ్‌లో కూర్చున్న శ్రీ రాజీవ్‌గాంధీతో ముఖ్యమంత్రికి అనుకూలురైన కాంగ్రెస్ నాయకులు, ఎం.ఎల్.ఎ.లు చర్చలు జరిపారు.

అసమ్మతివాదుల కార్యకలాపాల విషయాన్ని పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ భగత్ చూస్తారని శ్రీ రాజీవ్‌గాంధీ వారితో అన్నారు.

పి.సి.సి. ఉపాధ్యక్షుడు శ్రీ మజ్జి తులసీదాస్ శ్రీ రాజీవ్‌గాంధి వద్దకు వచ్చి రహస్యంగా చెవిలో ఏదో మాట్లాడగా ఆ విషయాలు భగత్ చూసుకుంటారని శ్రీ రాజీవ్‌గాంధీ అన్నారు.

ఆ తర్వాత వారు లాంజ్‌లోకి వచ్చారు. ఈ నలుగురు పార్లమెంటు సభ్యులు వేరుగా ముందు సోఫాలో కూర్చుండగా శ్రీ రాజీవ్ లోపలకు వెళ్లి పార్టీ నాయకులతో చర్చలు జరిపారు. అందరు చెప్పిన విషయాలను శ్రీ రాజీవ్‌గాంధి విన్నారు.

శ్రీ రాజీవ్‌తో మీరు ఏమి చర్చించారని పార్లమెంటు సభ్యులు శ్రీ రాజశేఖరరెడ్డిని విలేకరులు అడగ్గా, మర్యాద పూర్వకంగా మాట్లాడాం. కొత్త విషయాలు ఏమీ లేవు అని మాత్రం ఆయన సమాధానంగా చెప్పారు.

నగర యువజన కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శి శ్రీ గౌరీశంకర్ షామియానాలోకి శ్రీ రాజీవ్ వస్తుండగా ఆయన చెవిలో ఏవో రహస్యంగా చెప్పారు. శ్రీ గౌరీశంకర్‌ను మీరు శ్రీ రాజీవ్‌కు ఏమి చెప్పారు అని విలేకరులు అడగ్గా, నక్సలైట్ సమస్యను, పార్టీ నాయకత్వం వ్యవహారాలను చెప్పామని అన్నారు.

శ్రీలంక సమస్య

శ్రీలంకలో సమస్యల పరిష్కారానికి ఏమి చర్యలు తీసుకోదలిచారో చెప్పాలని ప్రధానమంత్రి శ్రీ వి. పి. సింగ్‌ను శ్రీ రాజీవ్‌గాంధీ కోరారు.

పాకిస్తాన్ యుద్ధ నౌకలు శ్రీలంక వెళ్లినట్లు వచ్చిన వార్తల దరిమిలా భారత్ భద్రతకు ముప్పు ఏర్పడిందని శ్రీ రాజీవ్ అన్నారు.

శ్రీలంక భద్రతా దళాలు, ఎల్. టి. టి. ఇ. మధ్య పోరాటం విస్తృతం కావటం వల్ల తమిళ శరణార్థులు పేల సంఖ్యలో తమిళనాడుకు వస్తున్నారని, పెద్దయెత్తున ఆయుధాలు కూడా చేరవేయబడుతున్నాయని ఆయన అన్నారు. చాలామంది అమాయకులు హత్యలకు గురిఅవుతున్నారని, పరిస్థితి నానాటికీ విషమిస్తోందని ఆయన చెప్పారు.

న్యూఢిల్లీ, జూలై 16: నేడు జరగవలసిన ప్రణాళికాసంఘం పూర్తిస్థాయి సమావేశం వాయిదావేసినట్టు ప్రణాళికా సంఘం వర్గాలవారు చెప్పారు.

బస్టాండ్‌లో అనారోగ్య పరిస్థితులు

పార్వతీపురం, జూలై 16 (నవవార్త): స్థానిక ఆర్.టి.సి. బస్టాండులో అనారోగ్య పరిస్థితి ఏర్పడింది. క్యాంటీన్‌కి నల్లయి కాలడుతున్న బావి వీటిలో అంగుళం పొడవు పురుగులు వుంటున్నాయి. రెండు రోజులుగా కురిసిన వర్షాల కారణంగా అడుగు లోతు బురద ఏర్పడింది. దీనివల్ల ప్రయాణీకులకు యిబ్బంది కలుగుతున్నది. పార్వతీపురం డిపో మేనేజరు బదిలీ కావడంతో ఏ బస్సు, ఎప్పుడు వస్తుంది, ఎప్పుడు బయలుదేరుతుంది ప్రయాణీకులకు వివరించే వారు లేనందువల్ల అయోమయ పరిస్థితి ఏర్పడింది.

మున్సిపల్ ఏరియాలో అతిసార వ్యాధి గిరిజన ప్రాంతాల మెనెంజిటిస్ వ్యాధులతో బాటు, బస్టాండులో మురుగునీరు, వర్షం బురదకలసి దుర్గంధం పెరిగింది. అనారోగ్య పరిస్థితులు మట్టూ పెరిగిన కారణంగా, కాంప్లెక్సు వద్దకు ప్రయాణీకుల రాకపోకలు నిలిచిపోయాయి. విద్యార్థినులకు ప్రతి నెలా బస్ పాసులు యిచ్చే కౌంటరు స్థిరత్వం లేకపోవడంతో విద్యార్థినిలకు యిబ్బంది ఏర్పడింది. వర్షం పడుతున్నపుడు బస్టాండులో తల దాచుకునే నీడ కరువయింది. రాత్రి వేళలో తగినలైట్లు లేనందువల్ల స్టాండు పడమటి భాగం ప్రవోరిగోడ లేనందువల్ల ప్రయాణీకులు రాత్రి సమయంలో బస్టాండుకు రావడానికి భయపడుతున్నారు.

ఆర్టీసీ ఉన్నతాధికారులు కలుగజేసుకొని, ఆరోగ్య పరిస్థితులు మెరుగుపరచాలని ప్రయాణీకులు కోరుతున్నారు.

అగ్నిప్రమాదంలో స్త్రీకి గాయాలు

గిద్దలూరు, జూలై 16 (నవవార్త): రాచర్ల మండలం గుడిమెట్ట గ్రామంలో జరిగిన అగ్ని ప్రమాదంలో ఒక వివాహిత శ్రీ గాయపడింది.

గ్రామస్థుల కథనం ప్రకారం శ్రీమతి ఎన్. సుందరమ్మ అనే వివాహిత స్త్రీ తన ఇంట్లో వంట చేసుకుంటుండగా ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో ఆమె శరీరంలో కొంత భాగం కాలిపోయింది. చికిత్సకోసం ఈమెను కంభం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

మతఛాందసం రాజకీయవాదులసృష్టే

బారెల్లీ, జూలై 16 : మత సంకుచితత్వం, బూజుపట్ట పనికిరాని పాత సూత్రాలను పట్టుకొని ప్రాలాకుడే ధోరణి అంటె ఛాందస ధోరణి అనేది రాజకీయవాదుల సృష్టేగాని, పౌరులు కల్పించినట్టివి మాత్రం కాదని మాజీ రాష్ట్రపతి శ్రీ జైల్‌సింగ్ పేర్కొన్నారు.

జాతీయ సంఘటితా సమావేశంలో, మాజీ రాష్ట్రపతి ప్రసంగిస్తూ, హిందూ అనే పేరుతో మతం ఏమీలేదనీ, అందుకనే పవిత్రమైన భగవద్గీతలో "హిందూ" అనే పదమే కనపడదనీ, మన సంస్కృతి వారసత్వ సంపదకు, శ్రీరాముడు, శ్రీకృష్ణుడు అవతారాలు ప్రతీకలుగా నిల్చివున్నవారనీ మన సంస్కృతి ప్రపంచ మన్నవలు చూరగొంటున్న అత్యంత ప్రాచీన ఉజ్వల సంస్కృతి అనీ, శ్రీ జైల్‌సింగ్ అభిభాషించారు.

యువజనులు జాతీయ వ్యతిరేకశక్తులపై ప్రతిఘటనకు తమ శక్తియుక్తులను సమీకరించాలనీ, జాతసమైక్యాన్నీ సంఘటితత్వాన్నీ సాధించే నిమిత్తం వాగ్దానాలిని ప్రదర్శించి ప్రచారం గావించాలనీ, మాజీ రాష్ట్రపతి ఉద్బోధించారు.

సీనియర్ జనతాదళ్ వాయకుడు శ్రీ హరిశ్చంద్ర గంగవార్, ఎం.ఎల్.ఎ., ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

స్వీడిష్ ఓపెన్‌లో రిచర్డ్ ష్రంబెర్గ్ విజేత

బస్టాడ్ (స్వీడెన్), జూలై 16 : స్వీడిష్ ఓపెన్ టెన్నిస్ పోటీలో ఆస్ట్రేలియా ఆటగాడు రిచర్డ్ ష్రంబెర్గ్ విజయం సాధించాడు.

స్వీడెన్ ఆటగాడు మాగ్నస్ లార్సన్‌ను 6-2, 7-6 స్కోరుతో ఓడించి టైటిల్‌ను గెలుచుకున్నాడు.

20 సంవత్సరాలలో ఒక ఆస్ట్రేలియన్ ఈ పోటీలో విజయం సాధించటం ఇదే ప్రథమం.

మహిళల ఫైనల్ పోటీలో శాండ్రా సెచిని (ఇటలీ) 6-1, 6-2 స్కోరుతో సిసిల్లా బార్టోన్ (స్పెన్)ను ఓడించి టైటిల్‌ను గెలుచుకుంది.

ఫ్రంబర్గ్ మొదటిసెట్‌లో సునాయాసంగా విజయం సాధించాడు. అయితే రెండవ సెట్‌లో పోటీ తీవ్రంగా సాగింది. డ్రైబ్రేకర్ ద్వారా 7-6 స్కోరుతో లార్సన్‌ను ఓడించాడు.

దేవీలాల్‌కు కరుణానిధి విజ్ఞప్తి

మద్రాసు, జూలై 16 : జాతీయ ఫ్రంట్ ప్రభుత్వంలో ప్రస్తుతం ఏర్పడిన సంక్షోభానికి ఒక పరిష్కారం కనుగొనవలసిందిగా తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి ఉపప్రధాని శ్రీ దేవీలాల్‌కు విజ్ఞప్తి చేశారు. అయితే పరిస్థితిని చక్కదిద్దటానికి హర్యానా ముఖ్యమంత్రి పదవి నుండి శ్రీ చౌతాలా దిగిపోవాలని శ్రీ కరుణానిధి సూచన చేయలేదు. శ్రీ కరుణానిధి ఢిల్లీ నుండి తిరిగి రాగానే ఆయన తరఫున ఒక పత్రికా ప్రకటన వెలువడింది. శ్రీ కరుణానిధి ఢిల్లీలో జరిగిన జాతీయ ఫ్రంట్ ప్రీసీడియం సమావేశంలో పాల్గొని తిరిగి వచ్చారు.

శ్రీ కరుణానిధి ఢిల్లీలో వుండగా విదేశాంగ మంత్రి శ్రీ ఐ. కె. గుజ్రాల్‌ను కలుసుకొని శ్రీలంకలో తాజా పరిస్థితిని, భారత్‌కు వస్తున్న శ్రీలంక శరణార్థుల స్థితిని వివరించారు.

కేన్సర్ శస్త్రచికిత్సలో సరికొత్త ప్రయోగం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 16: పెద్ద ప్రేగుకు కడుపునకు సంబంధించిన కాన్సర్ రోగులకు మల, మూత్ర విసర్జనకు కొలాడర్ ఉపయోగించవలసిన అవసరంలేదనీ, మలవిసర్జన మామూలుగానే జరిగే అవకాశం వుందని హైదరాబాద్, యశోదా హాస్పిటల్‌లో గురువారం సాయంత్రం వరంగల్ జిల్లాకు చెందిన వర్సంపేట గ్రామవాసి ఒకరికి చేసిన శస్త్ర చికిత్స ద్వారా డా.సి. ఎల్.వెంకటరావు నిరూపించారు.

ఇప్పటివరకు ఇలాంటి శస్త్రచికిత్స చేసిన వ్యక్తులకు పొడ్డు ప్రక్కభాగంలో ఒక రంధ్రంచేసి అక్కడ మలమూత్ర విసర్జనకు ఒక పౌలిథిన్ సంచి అమర్చడం జరుగుతోంది. అయితే ఈ సంచి అమర్చినందువల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తున్నందున, ఈ విధమైన కొత్త పద్ధతిద్వారా ఆ ఇబ్బందులేమీ లేకుండా చాలా వరకు రోగి హాయిగా వుండవచ్చునని డా.వెంకటరావు తెలిపారు.

ఈ ఆపరేషన్‌కు ఆయన అమెరికాలో తయారైన స్టాప్‌లర్‌గన్ అనే ప్రత్యేక పాదవాన్ని వాడుతున్నట్లు తెలిపారు. ఈ ఆపరేషన్‌కు దాదాపుగా ఆరుగంటలు పడుతుందని ఆపరేషన్ అనంతరం కుట్లు వేయడానికి కూడా మామూలు విధానం కాకుండా స్కిన్ స్టాప్లింగ్ మెషిన్ అనే పాదవాన్ని వాడామనీ, దీనివల్ల కుట్లు పెట్టిక్ అయే అవకాశంలేదని ఆయన వివరించారు.



గురువారం నగరంలో జరిగిన ప్రత్యేక కేన్సర్ శస్త్రచికిత్సలో ఉపయోగించిన 'స్టాప్‌లర్‌గన్'.

బొంబాయి, మద్రాసులలో ఈ పాదవాడు వాడినట్లు తెలిసిందనీ, అయినా ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం ఈవిధమైన ఆపరేషన్ జరగడం ఇదే మొదటిసారి అని ఆయన తెలిపారు.

మూడువేల రూపాయిల ఖరీదు చేసే ఈ స్టాప్‌లర్‌గన్ 350 రూపాయల స్కిన్‌స్టాప్లింగ్ మెషిన్‌ల గురించి అందరికీ తెలియజేయవలసిన అవసరం వుందని ఆయన అభిప్రాయపడ్డారు.

గురువారం జరిగిన ఆపరేషన్ సమయంలో చేసిన వీడియోఫిల్మ్‌ను ఆయన ఈ సందర్భంగా విలేకరులకు చూపించి వరికరాలు ఎలా పనిచేస్తాయో వివరించారు. కాన్సర్ రోగులకు ఇది మంచి శుభవార్త కాగలదు.

ఉపాధ్యాయులసమస్యలపై దశలవారీ ఆందోళన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 16 : రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యల సాధనకోసం దశలవారీగా ఆందోళనా కార్యక్రమాలు రూపొందించినట్లు రాష్ట్ర ఉపాధ్యాయుల సంఘాల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ యు.ఎ. నరసింహన్, ప్రధాన కార్యదర్శి శ్రీ బాలచంద్రపాండే ఇక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు.

రాష్ట్రంలోని ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న 26 తక్షణ సమస్యలకోసం ఏడాదినుండి ప్రభుత్వం దృష్టికి తెచ్చినా ఫలితం కన్పించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేసారు. బోనస్, పే స్కేలు, భవిష్యనిధి ప్రయాణ వైద్యభత్యాలు సర్వీసుకు సంబంధించిన మొత్తం 26 డిమాండ్ల సాధనకోసం ఆగస్టు 5న అన్ని జిల్లా కేంద్రాలతో వివిధ సంఘాలు తీర్మానాలు చేసి ముఖ్యమంత్రికి పంపిస్తారని వారు తెలిపారు. అప్పటికి ప్రభుత్వం స్పందించక పోతే 20న రాష్ట్ర సచివాలయంముందు సామూహిక ధర్నా చేయాలని నిర్ణయించినట్లు వారు తెలిపారు. అప్పటికి మార్పు కనిపించకపోతే టీచర్స్ డే సెప్టెంబర్ 5న నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు కావాలని ఆ తరువాత ఉపాధ్యాయుల సమాఖ్య సెప్టెంబర్ 8న సమావేశమై భవిష్యత్ కార్యక్రమాన్ని రూపొందిస్తుందని వారు తెలిపారు.

నిజాంపట్నం రోడ్డుపై సీతకన్నెందుకు

నగరం, జూలై 16 (నవవార్త): నిజాంపట్నం-చందోలు రోడ్డు సుమారు 18 కిలోమీటర్ల పొడవునా గతుకులమయమై వాహనాల రాక పోకలకు తీవ్ర అంతరాయంగా వుంది. తుపానుకు పూర్వమే సరిగా లేని రోడ్డు అనంతరం మరింత అధ్వాన్నంగా తయారైంది. ఎంతో రవాణా ప్రాముఖ్యత కల్గిన ఈ రోడ్డు గురించి అధికార్లు ఎవరూ పట్టించుకోకపోవటం పట్ల సర్వత్రా విమర్శలు వినవస్తున్నాయి.

నిజాంపట్నం చేపల హార్బర్ నుండి చేపల రవాణా నిరంతరం ఈ రోడ్డు ద్వారానే జరుగుతుంది. హార్బర్ నిర్మాణానికి అవసరమైన పరికరాలు యీవత్తు ఈ మార్గం ద్వారా వస్తుంటాయి. తెనాలి, గుంటూరు, చీరాల, రేపల్లె, విజయవాడ బస్సులతో ఈ రోడ్డు ఎల్లప్పుడు రద్దీగానే వుంటుంది.

కాప్రియాటీకి టైటిల్

కాన్‌వే(న్యూహాంప్‌షైర్), జూలై 16 : ఇక్కడ జరిగిన మౌంట్ క్రాస్‌మోర్ ఇంటర్నేషనల్ టెన్నిస్ ఫైనల్ పోటీలో సంచలన యువక్రీడాకారిణి జెన్నిఫెర్ కాప్రియాటి6-3, 3-6, 6-3 స్కోరుతో రోస్ ఫెయిర్ బ్యాంక్‌ను ఓడించి టైటిల్‌ను గెలుచుకుంది.

'తొలి టోర్నమెంట్‌లో విజయం సాధించటం మహదానందంగా వుంది' అని 14 సంవత్సరాల కాప్రియాటి తన అభిమాన ప్రేక్షకులతో అన్నది. 'అభిమానులకు నా ధన్యవాదాలు. వారు నన్నెంతగానో బలపరిచారు' అని ఆమె కృతజ్ఞతలు తెలిపింది.

కాప్రియాటి ఆట ఒడిదుడుకులతో ప్రారంభమైంది. డబుల్ ఫాల్ట్‌లు, పొరబాట్లతో మొదటి రెండు గేములలో ఓడిపోయింది. 5వ గేములో ఫెయిర్ బ్యాంక్ సర్వీసును బ్రేక్ చేసిన కాప్రియాటి మరింత విజృంభించి మొదటి సెట్ గెలుచుకుంది.

రెండవ సెట్‌లో ఫెయిర్ బ్యాంక్ 6-3 స్కోరుతో కాప్రియాటిని ఎదురుదెబ్బ తీసింది. మూడవ సెట్‌లో కాప్రియాటి దాటికి ఎదురులేదు. రెండు సార్లు ప్రత్యర్థి సర్వీసులను బ్రేక్ చేసి సునాయాసంగా విజయం సాధించింది.

అగ్నిప్రమాదంలో గాయపడినబాలికమృతి

గిద్దలూరు, జూలై 15 (నవవార్త): అగ్నిప్రమాదంలో గాయపడిన కుమారి శారద స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించింది.

రాచర్ల మండలం అనుములపల్లె గ్రామానికి చెందిన కుమారి శారద గిద్దలూరు వెనుకబడిన తరగతుల బాలికల వసతి గృహంలో వుంటూ, 10వ తరగతి చదువుతున్నది. శారద తన తల్లితండ్రులను చూడటానికి అనుములపల్లె వచ్చి మూడు రోజులు వుంది. తిరిగి గిద్దలూరు బయలుదేరే సమయంలో ఆకస్మికంగా జరిగిన అగ్నిప్రమాదంలో శారద తీవ్రంగా గాయపడింది. చికిత్సకోసం శారదను గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించిన మూడు రోజులకు శారద మృతి చెందింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోణంకి రచనలు వెలుగులోకి తేవాలి

ఒక్కలి, జూలై 16 (నవవార్త) : బహుభాషావేత్త, కవితాప్రియుడూ ఆచార్య రోణంకి అప్పలస్వామి అపూర్వ గ్రంథాలయం అధ్యయనాభిలాషులకు అందుబాటులోనికి రావాలని, అందుకు ప్రభుత్వము, యూనివర్శిటీలూ ముందుకు రావాలని ప్రొఫెసర్ కేతవరపు రామకోటిశాస్త్రి ఇటీవల ఒక్కలి వచ్చినప్పుడు రోణంకి వారి స్వగృహంలోని అపూర్వ గ్రంథసంచయాన్ని చూసినప్పుడు అన్నారు. శ్రీ శాస్త్రి కాకతీయ విశ్వవిద్యాలయం తెలుగు శాఖలో పనిచేస్తున్నారు.

రోణంకి వారి శిష్యులు శ్రీ మానేపల్లి సువరితమైన ఆ గ్రంథాలయాన్ని రోణంకి వారి కుటుంబ సభ్యుల సహకారంతో శ్రీ శాస్త్రికి వివరణతో సహా చూపించారు. ఇంగ్లీషు, లాటిన్, గ్రీకు, ఫ్రెంచి, జర్మన్, స్పానిష్, ఇటాలియన్ మొదలైన పలుభాషల్లో ఉన్న గ్రంథ సముదాయాన్ని సందర్శించి ముగ్ధులైన శాస్త్రి రోణంకి వారికి నివాళులర్పించారు.

రోణంకి వారి రచనలు ఏ మినహాయింపులు లేకుండా సమగ్ర సంపుటాలుగా రావాలనీ, అనంతరం అవసరాన్ని బట్టి ఎన్నికచేసిన రచనల సంపుటి తీసుకురావచ్చుననీ ఆయన అన్నారు. ఈ రచనలు వెలుగు చూసేందుకు తెలుగు అకాడమీ, తెలుగు విశ్వవిద్యాలయం వంటి సంస్థలు కూడా ముందుకు రావాలన్నారు.

త్రివిధదళాలకు ఒకే చీఫ్ అవసరం

న్యూఢిల్లీ, జూలై 16: : త్రివిధ దళాలు, రక్షణ మంత్రిత్వ శాఖ మధ్య సన్నిహిత సహకారం అవసరమని భారత సైనిక మాజీ జనరల్స్ ఇద్దరు స్పష్టం చేశారు. జాతీయ భద్రతకు సంబంధించి మౌలిక సమస్యలపై విధానపరమైన మార్గదర్శకం కోసం ఉన్నత స్థాయిలో ఒక సంస్థను ఏర్పాటుచేయాలని వారు సూచించారు.

రక్షణ కర్తవ్య నిర్వహణపై సాగుతున్న చర్చలో లెఫ్టినెంట్ జనరల్ (రిటైర్డ్) ఎ. ఎం. ఓబ్రో యునైటెడ్ సర్వీస్ సంస్థ పత్రికలో తమ అభిప్రాయాలను వ్రాశారు. రక్షణ బాధ్యతను పూర్తిగా సైనిక ప్రధాన కార్యాలయానికి విడిచిపెట్టాలనీ, జాతీయ భద్రతా విషయాలను రక్షణ మంత్రిత్వ శాఖ చూసుకోవాలని లెఫ్టినెంట్ జనరల్ ఓబ్రో సూచించారు.

సైనిక దళాలకు ఆయుధాల సేకరించి పెట్టడం రక్షణ శాఖ బాధ్యత అనీ, అయితే ఉన్నత సైనిక ప్రధాన కార్యాలయంగా రక్షణ శాఖ వుండరాదని ఆయన సూచించారు.

త్రివిధ దళాలు సమర్థవంతంగా తమ వ్యూహాలను అమలు చేయడానికి త్రివిధ దళాలకు విడిగా ప్రధానాధికారులను నియమించడానికి బదులు త్రివిధ దళాలకు ఒకే ప్రధానాధికారిని నియమించాలని లెఫ్టినెంట్ జనరల్ ఓబ్రో సూచించారు. అయితే ఇలా చేయడం వల్ల పదాతిదళం ప్రాముఖ్యంలోకి వస్తుందనే భయాలు అనవసరమని ఆయన అన్నారు. ఇలాంటి భయాలుంటే త్రివిధ దళాలలోని సీనియర్ అధికారులకు వంతులవారీగా సైనిక ప్రధానాధికారి పదవి యివ్వవచ్చునని ఆయన సూచించారు.

ఇలాంటి పద్ధతి వల్ల సైనిక తిరుగుబాటుకు ఆస్కారం వుండవచ్చునే రాజకీయవాదుల భయాలను కూడా లెఫ్టినెంట్ జనరల్ ఓబ్రో కొట్టి పారవేశారు. రక్షణదళాల ప్రధానాధికారి ఏ దళాలనూ కమాండ్ చేయలేదనీ, అంతేగాక భారత్‌లో ప్రజాస్వామ్య వ్యవస్థ సైనిక తిరుగుబాటుకు అవకాశం యివ్వదనీ, పాకిస్తాన్, బంగ్లాదేశ్ ఉదాహరణలు ఇటువంటి దురాశలకు గండికొట్టాయని లెఫ్టినెంట్ జనరల్ ఓబ్రో పేర్కొన్నారు.

1947 నుండి భారతదేశం నాలుగు యుద్ధాలు జరిపినప్పటికీ రక్షణ దళాల మధ్య, రక్షణ పౌర సర్వీసుల మధ్య సహకారాన్ని సాధించే సవిన వ్యవస్థ రూపు దిద్దుకోలేదని లెఫ్టినెంట్ జనరల్ (రిటైర్డు) శ్రీ పి. ఎన్. కత్పాలియా పేర్కొన్నారు.

పలు కారణాలవల్ల రక్షణ సర్వీసులను ఐక్యం కాకుండా వుంచారని, 1962 లో పరాజయం తరువాత కూడా సైనిక తత్వం ముదిరిపోతుందనే భయం మినహా జాతీయ భద్రతా వ్యవహారాలను ఏకం చేయడానికి ప్రయత్నించనే లేదని ఆయన అన్నారు.

భారత్ భవిష్యత్ భద్రత కేవలం సైనిక బలగాలపై ఆధారపడి లేదని, విదేశీ సంబంధాలను నిర్వహించడంలో ప్రభుత్వ ప్రతినిధులు ప్రదర్శించే నేర్పు, వివేకం ముఖ్య పాత్ర వహిస్తాయని ఆయన అన్నారు. త్రివిధ సాయుధ దళాలకు ప్రధానాధికారికాని, లేదా ప్రత్యేక శాశ్వత చైర్మెన్ గానీ వుండాలని లెఫ్టినెంట్ జనరల్ కత్పాలియా అన్నారు.



సరియైన 1:1 రీతిలో ఎక్కువ పోషక పదార్థాలు

పంటలు ఆరోగ్యంగానూ, దృఢంగానూ పెరగడానికి భాస్వరం మరియు నత్రజని కావాలి — (రెండూ కావలసినంత). గ్రోమోర్ మీ పంటకు కావలసినంత నత్రజని మరియు భాస్వరం అందిస్తుంది. — పోల్చదగిన మరియే ఇతర ఎరువుకన్నా ఎక్కువ.

ప్రతి బస్తా కాంప్లెక్స్ ఎరువులోనూ గ్రోమోర్ మీకు ఎక్కువ నత్రజని అందిస్తుంది. అది దుక్కిలో వేయడానికి మరియు పైరు మీద చేయడానికి తగినది. ఆవిధంగా ఎంతో ఎక్కువ ప్రయోజనం లభిస్తుంది.

చేనుకు చేవ, రైతుకు రొక్కం - గ్రోమోర్

1412 TG

Printed and Published for Nageswararao Estates Ltd., by Vamaraju Chakrapani, at the Andhra Patrika Press, Gandhinagar, VIJAYAWADA-520 003, Editor: G. Sreerama Murthy (Vijayawada), Business: 61247, 61248, Editorial: 75667.